సంపుటి-11, సంచిక-1
15వ శాసనసభ
సమావేశము-IX

వెల : రూ. 17-00
16 సెప్టెంబర్, 2022
శుక్రవారం
(శక సంవత్సరము-1944
భాద్రపద-21)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	1
2.	గౌరవ సభాపతిచే ప్రకటనలు (1.ఉపసభాపతి ఎన్నిక 2.రైల్వే జోన్లకు సభ్యుల ఎన్నిక)	1 - 2
3.	ప్రభుత్వ తీర్మానం (Elect one representive each from the Andhra Pradesh Legislative Assembly to serve on the Divisional Railway Users' Consultative Committee (7 Divisions) for Railways)	2
4.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రము	3
5.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానములు	4 - 55
6.	వాయిదా తీర్మానం - తిరస్కరణ (రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల)	55
7.	ప్రభుత్వ బిల్లు ప్రవేశపెట్టుట (The Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2022)	56
8.	ప్రభుత్వ బిల్లు ఉపసంహరణ (The Andhra Pradesh Land Titling Bill, 2020)	57
9.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట 1. The Andhra Pradesh Universities Acts (Amendment Bill, 2022 2. The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2022	57 - 58

J.NO. 42-166

10. ప్రభుత్వ బిల్లుల ఆమోదం 59 - 64

1. The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022
2. The Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022
3. The Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) (Repeal) Bill, 2022
4. The Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022

11. గౌరవ సభాపతిచే ప్రకటన 64

(పెగాసస్‌పై వేసిన సభా సంఘం కాలపరిమితి పొడిగింపు)

12. సభా కార్యక్రమం, (ప్రతిపక్షసభ్యుల సస్పెన్షన్) 64 - 67

13. స్వల్ప వ్యవధి చర్చ 67 - 126

(రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు మరియు ఆర్థిక అభివృద్ధి)

14. సభ వాయిదా (మ.గం.3.08ని.లకు) 127

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ :

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి

శాసనమండలి అధికారులు :

కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
ఉప కార్యదర్శులు		శ్రీ కె. రాజకుమార్
		శ్రీ మతి ఆర్.వనితారాణి
		శ్రీ కె. వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాథం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్.ఇందిరా కుమారి
		శ్రీ డి.వి.రమణయ్య
		శ్రీ వి.బిక్షం
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శుక్రవారం, సెప్టెంబర్ 16, 2022

* * *

(సభ ఉదయం గం. 9.00 గంటలకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

***

(సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె.అచ్చెన్నాయుడు వాయిదా తీర్మానం ఇచ్చాం సార్ అన్నారు).

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : చూశాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) (మైకు లేకుండా): వాయిదా తీర్మానం చదవి అలౌ చేయండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చదివి నిర్ణయం చెప్తాను, Now, I would like to make some announcements.

<u>ANNOUNCEMENT – 1</u>

"I am to announce to the House that under Rule 8 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the election of the Deputy Speaker will be held at 12.00 Noon, on Monday, the 19th September, 2022.

The nomination papers for the election of Deputy Speaker shall be delivered to the Secretary at any time between 10.30 A.M. to 5.00 P.M. on 16th September, 2022 either by the Proposer or the Candidate nominated. The nomination papers are available with Secretary, Legislature."

<u>ANNOUNCEMENT – 2</u>

"I am to announce to the House that in accordance with the regulations made for conducting Election to elect One Member from amongst Members each to the following DRUCCs of South Western Railway, South Central Railway, East Coast Railway and Southern Railways:

1. DRUCC, Hubli Division, South Western Railway, Hubli — One
2. DRUCC, Bangalore Division, South Western Railway, Bangalore — One
3. DURCC, Hyderabad Division, South Central Railway, Secunderabad — One
4. DURCC, Guntakal Division, South Central Railway, Guntakal — One
5. DRUCC, Vijayawada Division, South Central Railway — One

6. DRUCC, East Coast Railway, Khurda Road — One
7. DRUCC, Southern Railway, Chennai — One

According to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme:

1.	Last Date for filing of Nominations	1.00P.M to 5.00 P.M on: 16.09.2022
2.	Date of Scrutiny of Nominations	4.00P.M. on: 14.09.2022
3.	Last Date for withdrawal of Nomination(s)	5.00P.M. on: 20.09.2022
4.	Date on which a Poll shall, if necessary, be held	From 9.00 A.M. to 4.00 P.M. on: 21.09.2022

Now, I request the Minister for Roads and Buildings to move the Motion.

GOVERNMENT MOTION

SRI DADISETTI RAMALINGESWARA RAO (MINISTER FOR ROADS AND BUILIDNGS): Sir, I beg to move.

“That the Members of this House do proceed to elect one representive each from the Andhra Pradesh Legislative Assembly to serve on the Divisional Railway Users’ Consultative Committee (7 Divisions) for Railways for a period of two years w.e.f 01.01.2022 to 31.12.2023”.

MR.SPEAKER: Motion moved. Now, the question is.

“That the Members of this House do proceed to elect one representive each from the Andhra Pradesh Legislative Assembly to serve on the Divisional Railway Users’ Consultative Committee (7 Divisions) for Railways for a period of two years w.e.f 01.01.2022 to 31.12.2023”.

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The Motion is adopted.

Paper included in the agenda is deemed to have been laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE

"A copy of Biennial Annual Report of Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission for the years 2019-2020 & 2020-2021, as required under Section 17 of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019."

MR.SPEAKER: Now, Question Hour. Question No.1690 Minister for Industries........

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైకు లేకుండా): సార్, వాయిదా తీర్మానం ఇచ్చాం, అలౌ చేయండి.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) (మైకు లేకుండా): వాయిదా తీర్మానం గురించి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి శ్రీమతి ఆదిరెడ్డి భవాని మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానంపై డెసిషన్ తీసుకుంటాను. ఓపిక పట్టండి. మీరే నాకు స్యూలింగ్ ఇస్తే ఎట్లా?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైకు లేకుండా): సరిగ్గా రూలింగ్ ఇవ్వడం లేదు సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అవును. చాలా రూలింగ్స్ రెఫర్ చేసిన తరవాత మీరు ఆ మాట మాట్లాడాలి. నేను కరెక్టుగా రూలింగ్ ఇచ్చానో, గతంలో ఎవరు కరెక్టుగా రూలింగ్ ఇచ్చారో మీకే అర్థమౌతుంది.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (మైకు లేకుండా): వద్దులేండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వద్దనుకున్నప్పుడు, మనం కూడా డిగ్నిఫైడ్‌గా యాక్ట్ చేసుకుందాం. వాయిదా తీర్మానం పైన నిర్ణయం వెలిబుచ్చే వరకు ఎదురుచూడటమే కావల్సింది.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం) (మైకు లేకుండా): సార్, వాయిదా తీర్మానం పైన నిర్ణయం చెప్పండి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): బుచ్చయ్య చౌదరి గారూ దయచేసి కూర్చోండి. You are a senior Member. You know very well.

కడప ఉక్కు కర్మాగారం పురోగతి

ప్రశ్న నెం.1690 (11) సర్వశ్రీ డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, అచ్చెన్నాయుడు కింజరపు, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారాన్ని తెలియజేస్తారా:

అ) కడప ఉక్కు కర్మాగార నిర్మాణ పురోగతి వివరాలేమిటి;

ఆ) ఈ ప్లాంట్‌ను పూర్తి చేయడానికి మరియు ఉత్పత్తిని ప్రారంభించడానికి పట్టే సమయాన్ని తెలియజేస్తారా;

ఇ) ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి?

గౌరవ పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ అమర్‌నాథ్ గుడివాడ) సమాధానం:

అ)

. **భూసేకరణ మరియు పర్యావరణ సమ్మతి:**

ప్రభుత్వం వైఎస్ఆర్‌యస్‌సిఎల్ కి 3148.68 ఎకరాల భూమిని కేటాయించడమయింది మరియు ఇప్పటికే 3 ఎంటిపిఎ కోసం పర్యావరణ సమ్మతిని ఇవ్వడం జరిగింది.

. **స్థల మౌలిక సదుపాయాల కార్యకలాపాలు:**

ఎన్‌హెచ్ 67 నుండి రోడ్డు అనుసంధానం, సరిహద్దు గోడ, నిర్మాణ విద్యుత్తు, నిర్మాణ నీటి నిర్వహణ విద్యుత్తుతో సహా అవసరమైన స్థల మౌలిక సదుపాయాలు చేపట్టడమయింది మరియు అవి పురోగతిలో ఉన్నాయి.

. **రైలు అనుసంధానం:** ప్రతిపాదనలను ఆమోదం కోసం రైల్వేలకు సమర్పించడమయింది.

ఆ) ప్రాజెక్ట్ ప్రణాళిక ప్రకారం 36 నెలల్లో పూర్తి చేయడానికి ప్రాజెక్ట్ యొక్క యావత్తు అమలును వెంటనే చేపట్టడం జరుగుతుంది.

ఇ) భూసేకరణ, నిర్మాణ విద్యుత్తు, ప్రహరిగోడ యొక్క నిర్మాణం, పర్యావరణ సమ్మతి మొదలైన వాటి కోసం ఇప్పటివరకు రూ.46.67 కోట్లను ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, ఇది గౌరవ ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా. కడప స్టీల్ ప్లాంట్ కడప జిల్లాలో స్థాపించాలని గతంలో నిర్ణయం జరిగింది. మనకు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోనే కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపడతామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఒకసారి సభకు గుర్తు చేస్తున్నాను. ఆ సందర్భంలో మేము అధికారంలో ఉన్నప్పుడు కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ వేసి కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానం చేసుకుని ముందుకు వెళ్లిన సందర్భంలో ప్రభుత్వం మారింది. ప్రభుత్వం మారిన తరవాత ఆ రోజు వేసిన ఫౌండేషన్ ప్రక్కన పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నాకు తెలిసి 23.12.2019 వ తేదీన, అంటే వచ్చే డిసెంబర్ మాసానికి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్న సంగతి కూడా ప్రభుత్వం ఒకసారి గుర్తు పెట్టుకోవాలి. నేను అబద్ధమేమి మాట్లాడటం లేదు. ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రసంగం ఒకసారి పరిశీలించండి. ముఖ్యమంత్రి గారి ప్రసంగాన్ని టీవీల్లో ప్రసారం చేసి చూపించే అలవాటు కూడా మీరు శాసనసభలో చేశారు. ఒకసారి టీవీలో వేసి చూపించినా సంతోషిస్తాను. ఆ రోజు వారే చెప్పారు. ఎట్టి పరిస్థితిలో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తిచేసి మేము ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేటికి మూడు సంవత్సరాలు పూర్తి అయింది. ల్యాండ్ అక్విజిషన్ చేసిన రైతులకు ఇంతవరకు ఒక్క పైసా ఇచ్చిన సందర్భం లేదు. కనీసం అక్కడ ఒక ఇటుక కూడా వేసిన సందర్భం లేదు. చివరకు రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేయలేని పరిస్థితిలో, కేంద్ర ప్రభుత్వం ఎలాగూ విభజన చట్టంలో పెట్టింది. చాలాసార్లు గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆర్థికశాఖ మంత్రిగారు ఢిల్లీకి వెళ్లారు. ఆర్థికశాఖ మంత్రిగారైతే ఏకంగా ఢిల్లీలో రెసిడెన్స్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్టీల్ ప్లాంట్ ఇస్తామని విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం చెప్పింది కాబట్టి ఎందుకు ఇవ్వడం లేదని ఒక్కసారైనా కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి గారు అడిగిన సందర్భం లేదని ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరవాత మనం చాలా నష్టపోయాం. నిరుద్యోగ యువత ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడుతోంది.

ఉ.9.10

కనీసం పరిశ్రమలు వస్తే మన రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు వస్తాయని మనం భావించాము. గత 3 సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం వల్ల ఈ రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడం లేదు. ఒక కొత్త పరిశ్రమ కూడా మన రాష్ట్రానికి రాకపోగా ఉన్న పరిశ్రమలు కూడా వెనుకకు వెళ్లిపోయాయి. పరిశ్రమల శాఖ మంత్రి గారు మాట్లాడితే విమర్శలు చాలా ఎక్కువగా చేస్తుంటారు. ఆయన విమర్శలు చేసే ముందు ఒకసారి ఆలోచించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను. కడపలో కొత్త స్టీలుప్లాంటు

దేవుడెరుగు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" అని నినాదం చేసి ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి గతంలో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని తీసుకొచ్చిన సంగతిని మనమంతా గుర్తు చేసుకోవాలి. కడపలో కొత్త పరిశ్రమ ఎలాగూ రాలేదు. విశాఖపట్నంలో ఉన్న పరిశ్రమని నేడు ప్రయివేటీకరణ చేస్తుంటే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): Atchennaidu garu, you must confine to Kadapa Steel Plant. Don't deviate from the question. ప్రశ్నకు సంబంధించి మాత్రమే మాట్లాడి కంక్లూడ్ చేయండి. ప్రశ్న కడప స్టీలు ప్లాంటుకు సంబంధించి అడిగారు కాబట్టి మీరు కడప స్టీలు ప్లాంటు గురించి మాత్రమే మాట్లాడండి. ఎవరైతే సిగ్నటరీస్ ఉన్నారో వారినే అనుమతిస్తాను. రెండవది, Member should confine to the relevant question. Don't deviate from the question. ఆ విధంగా deviate అయితే అనుమతించను. మెంబర్ డీవియేట్ అయిన సబ్జెక్టు రికార్డుల్లోకి పోకూడదనేది it's my ruling. కడప స్టీలుప్లాంటు గురించి మాట్లాడండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, 3 సంవత్సరాలు గడిచినా కడప స్టీలు ప్లాంటు పనులు ఎందుకు ప్రారంభించలేదు? రెండవ విషయం, లిబర్టీ స్టీల్స్ సంస్థకు ఆనాడు ఈ స్టీలు ప్లాంటు నిర్మాణ పనులను అప్పగించారు. ఆ లిబర్టీ స్టీల్స్ సంస్థ దివాలా తీసిన సంస్థ. అటువంటి సంస్థకు ఎందుకు ఆ స్టీలు ప్లాంటు నిర్మాణ పనులు అప్పగించారు? ఆనాడు అనేక సంస్థలు ముందుకు వస్తే అందరినీ తప్పించి ఆ సంస్థకు మాత్రమే ఎందుకు కడప స్టీలు ప్లాంటు పనులను అప్పగించారు? ఆ సంస్థ తప్పుకుంటే మరో సంస్థకు కడప స్టీలు ప్లాంటు పనులను అప్పగించడం జరిగిందా?

అధ్యక్షా, గతంలో ల్యాండ్ అక్విజిషన్ సందర్భంగా భూములిచ్చిన వారికి లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని ఆనాడు ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ డబ్బులు ఇంతవరకూ వారికి ఇవ్వలేదు. భూమిని ఇచ్చిన వారికి వెంటనే ప్రభుత్వం డబ్బులు చెల్లించాలి. కడప స్టీలు ప్లాంటు పనులను ఎప్పుడు ప్రారంభిస్తారో, ఎప్పటిలోగా పూర్తిచేస్తారో మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను. ఈ అంశం విభజన చట్టంలో కూడా ఉంది. ఈ ప్రభుత్వానికి చేత కావడం లేదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కడప స్టీలు ప్లాంటు తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ తరఫున మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY) (కొండేపి): అధ్యక్షా, ధన్యవాదాలు. ముఖ్యమంత్రి గారు డిసెంబరు, 2019లో కడప స్టీలు

ప్లాంటుకు శంకుస్థాపన చేస్తూ 3 సంవత్సరాల్లో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పారు. ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో కూడా 36 నెలల్లో పూర్తి చేయాలని అన్నారు. రాబోయే డిసెంబరుకు ఆ 3 సంవత్సరాల సమయం పుర్తవుతుంది. ఇప్పటి వరకూ ప్రహరీగోడ నిర్మాణం తప్పితే అక్కడ ఏ పనులు చేశారు? వారు కడప స్టీలు ప్లాంటు పనులు ఇంకా ఎందుకు చేయలేకపోయారు?

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సొంత జిల్లాకు ఒక పరిశ్రమను తీసుకువచ్చి 25వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకూ ఆ పనులు ప్రారంభించలేదు. వారి సొంత జిల్లాలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలంతా ఒకసారి గమనించాలని మీద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటివరకూ రూ.5కోట్ల పనులు కడప స్టీలు ప్లాంటు కోసం చేస్తే, సంబంధిత కాంట్రాక్టరుకు ఇంకా రూ.1.5కోట్ల బిల్లులు చెల్లించకపోతే పనులు మధ్యలోనే ఆగిపోయాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిపాలన వికేంద్రీకరణ చేస్తున్నామని వారు చెబుతున్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా కడప జిల్లా ప్రజలు కూడా ఎన్నో ఆశలతో ఉన్నారు. ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేస్తామని వారు కూడా చెప్పారు. భూసేకరణ కోసం 380 ఎకరాలకు మాత్రమే నష్టపరిహారం చెల్లించారు. ఇంకా 90 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించవలసి ఉంది. అసైన్‌మెంట్ భూముల్లో ఉన్న ఉద్యాన పంటలకు కూడా నష్టపరిహారం ఇంతవరకూ ఈ ప్రభుత్వం చెల్లించలేదు. ఆ రైతుల రోదన అరణ్య రోదన మాదిరిగా ఉంది. ముఖ్యమంత్రి గారి సొంత జిల్లాలోనే ఇటువంటి పరిస్థితి ఉంటే మిగిలిన జిల్లాల్లో కొత్త పరిశ్రమలు ఏ విధంగా వస్తాయి? ఇది వాస్తవం అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు ప్రశ్నకు సంబంధించి మాత్రమే మాట్లాడాలి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT AND TRAINING): అధ్యక్షా, వారిలో సీనియర్ సభ్యులు ఉన్నా కూడా సభలో రూల్స్ గురించి వారికి తెలిసి ఉండకపోవచ్చు. ఒకవేళ తెలిసినా కూడా వారు తెలియనట్లు నటిస్తూ ఉండవచ్చు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ ఏ పాయింటు మీదనైనా మధ్యలో intervene కావచ్చునేది దయచేసి వారికి తెలియజేయండి.

అధ్యక్షా, వారు సబ్జెక్టుకు confine కాకుండా ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తున్నారు. భూసేకరణకు నష్టపరిహారం చెల్లించలేదని గౌరవసభ్యులు అచ్చెన్నాయుడు గారు చెప్పారు. 480 ఎకరాల భూసేకరణకు గాను దాదాపు రూ.37,18,67,000లు నష్టపరిహారంగా చెల్లించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఈ అంశం ఉన్నా ఎందుకు ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని వారు అడిగారు. ఆ చట్టం నిజంగా వారు చదివి ఉంటే ఆ మాట అనరు. చట్టంలో ఏమి ఉందంటే, "shall" అని కాకుండా "may" అని ఉంది. దాని అర్థం మీరు explore చేయవచ్చు, మీరు ఆలోచన చేయవచ్చు, పెట్టడానికి ప్రయత్నం చేయండని చట్టంలో ఉంది కానీ, కచ్చితంగా పెట్టాలని ఆ చట్టంలో లేదు. ఏ షెడ్యూల్‌లో ఉందో వారిని చూడమనండి. మనం అద్దాల మేడలో కూర్చుని ఇతరులపై రాళ్ళు వేయడం భావ్యం కాదు.

అధ్యక్షా, 2015-16వ సంవత్సరంలో వారు "రాయలసీమ స్టీలు ప్లాంటు" అని నోటిఫై చేశారు. ఆ 5 సంవత్సరాలు వారు ఏమి చేశారు? 2019వ సంవత్సరం తర్వాత కచ్చితంగా ఈ ప్రాంతంలో ఆ ప్రాజెక్టు పూర్తిచేయాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి గారు ముందుకు వెళుతుండగా దురదృష్టవశాత్తూ కొవిడ్ వచ్చింది. కొవిడ్ వల్ల యావత్ ప్రపంచంలో స్టీలు వ్యాపారం డౌన్ అయిందా లేదా అనేది ఒకసారి వారిని చెప్పమనండి. వారికి స్టీలు పరిశ్రమ పట్ల ఏమైనా అవగాహన ఉందా? ఆ పరిశ్రమ పట్ల అవగాహన ఉన్న వారు ఇటువంటి కామెంట్లు చేస్తారా?

ఉ.9.20

జాయింట్ వెంచర్ పార్టనర్ కోసం వెతకడం జరిగింది. ప్రభుత్వం కడప ఉక్కు కర్మాగార నిర్మాణ విషయంలో మంచి భాగస్వామ్య సంస్థ కోసం వెతుకుతోంది. కడప ఉక్కు కర్మాగార నిర్మాణానికి రూ.250 కోట్లను బడ్జెట్‌లో కేటాయించింది. ఎవరూ దొరకని పరిస్థితుల్లో ప్రభుత్వమే స్టీల్ ప్లాంట్‌ను నిర్మించాలన్న ఉద్దేశంతో ఉంది. 2015-2016 సంవత్సరంలో "రాయలసీమ స్టీల్ కార్పోరేషన్" అంటూ ఎన్నికలు సమీపిస్తున్నాయన్న సమయంలో ఒక నోటిఫికేషన్ ఇచ్చారు. 2019వ సంవత్సరంలో ఎన్నికలు సమీపిస్తున్నాయన్న సందర్భంలో నీటిపారుదల ప్రాజెక్టులు, పింఛన్లు, సంక్షేమ పథకాలన్నీ గుర్తుకొచ్చాయి. ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY): అధ్యక్షా, మేము కడప స్టీల్ ప్లాంట్ అంటున్నాము, వారు రాజకీయాలు మాట్లాడుతున్నారు. అటొక నీతి, ఇటొక నీతి ఉండకూడదు. మీరు సమన్యాయం చేయండి సార్. ప్రభుత్వం ఇంకా 828 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. సున్నపురాళ్లపల్లిలో 259, సిరిగిరి పల్లి గ్రామంలో 177, పెద్దంపూర్ గ్రామంలో 392 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది.

(అధికార పక్ష సభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి గారిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): Madhusudan Reddy garu, don't interrupt the Member.

డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఒప్పుకున్నారు. చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారన్నారు. విత్తనం మేము వేస్తే చెట్టును పెంచలేకపోయారు. ప్రభుత్వం ఏర్పాటై మూడు సంవత్సరాలు అవుతుంది, పూర్తి చేస్తామని మంత్రిగారు సమాధానం చెప్పారు. సభలో మాట్లాడుతున్నప్పుడు క్రాస్ టాక్ చేయకూడదనే కనీస సంస్కారం లేని సభ్యులు ఈ సభలో ఉన్నందుకు సిగ్గు పడుతున్నాను. అధ్యక్షా, స్టీల్ ప్లాంట్ పనులు పూర్తి చేసి కడప ప్రజలకు ఇచ్చిన మాట ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాల్సిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏళ్ల తరబడి ఆ కుటుంబంలోని వ్యక్తులకే ఓట్లు వేస్తున్న పులివెందుల, కడప జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాల్సిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

(ప్రభుత్వ విప్ శ్రీ కాపు రామచంద్రారెడ్డి తమ స్థానం నుండి లేచారు, సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామచంద్రారెడ్డి గారు మీరు కూర్చోండి.

శ్రీ గుడివాడ అమర్నాథ్ (SRI GUDIVADA AMARNATH) (MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT AND COMMERCE, INFORMATION TECHNOLOGY): అధ్యక్షా, సిగ్నేటరీస్ ఇద్దరూ మాట్లాడారు. అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదు, ఒక ఇటుక వేయలేదని మాట్లాడారు. మరో సభ్యులు కాంపౌండ్‌వాల్ నిర్మించారని మాట్లాడారు. ఏది ఏమైనప్పటికీ డిసెంబర్ 23వ తేది, 2019 వ సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి గారు కడప స్టీల్ ప్లాంట్ నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. విభజన హామీల గురించి మాట్లాడుతున్నారు 2014–2019 కాలంలో ఏమి చేశారో చెప్పమనండి అధ్యక్షా ! గాడిదలు కాశారా?

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

2014–2019 కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. ఎన్నికలు సమీపిస్తున్నాయన్న సమయంలో రామాయపట్నం పోర్టుకు ఫౌండేషన్ స్టోన్ వేశారు. పనులు చేస్తున్నాము. మేము 2019 డిసెంబర్ 23న శంకుస్థాపన చేశాం, అనంతరం కొవిడ్ కారణంగా లాక్‌డౌన్

వల్ల పనులు ఆగిపోయాయి. అంతటా రాకపోకలు నిలిచిపోయి అందరం ఇళ్లకే పరిమితం కాలేదా అధ్యక్షా! అందులో ఈ ప్రతిపక్ష సభ్యులు కూడా లేరా? మన పొరుగింటికి వెళ్లాలన్నా కూడా ఆంక్షలు ఉండేవి. అలా రెండున్నర సంవత్సరాల కాలం గడిపాము. 2022 జనవరి నాటికి కూడా కొవిడ్ మూడవ దశను ఎదుర్కొన్నాం. గత ఐదారు నెలల నుండి పూర్తి స్థాయిలో సడలింపు వచ్చి రాకపోకలు సాగుతున్నాయి. పెట్టుబడిదారులను వెతికే కార్యక్రమం జరుగుతోంది. Liberty, JET, SR సంస్థలతో సంప్రదింపులు చేస్తున్నాం. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు కూడా "అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే కడప ఉక్కు కర్మాగార నిర్మాణం చేపట్టే కార్యక్రమం చేస్తుందని" చెప్పారు. అదీ ముఖ్యమంత్రి గారికి కడప ఉక్కు కర్మాగార నిర్మాణంపై ఉండే చిత్త శుద్ధి, ప్రేమ.

వైఎస్ఆర్ కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించాలన్న సంకల్పం దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారిది. ఆనాడు వారికి కలిగిన ఆ సంకల్పాన్ని వక్రీకరిస్తూ కడప జిల్లాలో గండికోట గుహలు, పురాతన దేవాలయాలు, సెలయేరులు, నృత్యం చేస్తున్న నెమళ్లు, అడవి పందులు, ఆవులున్నాయంటూ కథనాలు రాశారు. ఆనాడు రాజశేఖరరెడ్డి గారు ఆన్ రికార్డు అసెంబ్లీలో చెప్పారు "నేను పుట్టింది జమ్మలమడుగులో, అడవి అన్నది నాకు కనిపించ లేదు, తొండలు కూడా గుడ్లు పెట్టని ప్రాంతం గురించి ఇటువంటి రాతలు రాస్తున్నారని" చెప్పారు. రాజశేఖరరెడ్డి గారి కుటుంబం మీద ఆ ప్రాంత ప్రజలకు ఏరకమైన అభిమానం ఉందో, ఆ ప్రాంత ప్రజలపై రాజశేఖరరెడ్డి గారికి, జగన్మోహన్ రెడ్డి గారికి ఏ రకమైన అభిమానం ఉందనే విషయం గత నలభై సంవత్సరాలుగా చూస్తున్నాము, అనేక ఎన్నికల్లో చూశాం. అదే చిత్తూరు జిల్లాలో పుట్టి, పెరిగిన చంద్రబాబు నాయుడు గారు ఎన్ని సీట్లు సంపాదించగలిగారు? రాబోయే ఎన్నికల్లో ఆ ఒక్క సీటు కూడా ఉండదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ల్యాండ్‌కు సంబంధించి ఇప్పటివరకు 37.50 కోట్ల రూపాయల పరిహారం చెల్లించాం. ఇతరత్రా మౌలిక సదుపాయాల కోసం డబ్బు ఖర్చు చేశాం. ఆ వివరాలన్నీ సమాధానంలో తెలియజేశాం. దానికి సంబంధించి 3,148 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 395 అనధికారిక ఆక్రమణలకు సంబంధించి కేబినెట్ నిర్ణయం తీసుకుని వారికి కూడా 50 శాతం పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రతిపక్ష పార్టీకి ఆ ఆలోచన కలుగలేదు. అటువంటి వారు కడప ఉక్కు కర్మాగారం గురించి, పరిశ్రమల గురించి మాట్లాడుతున్నారు. పరిశ్రమల మీద షార్ట్ డిస్కషన్ ఉంది, ఆ సందర్భంలో మాట్లాడమనండి, మేము మాట్లాడుతాం. మొన్న కాకినాడకు Bulk Drug park వస్తుందంటే వారు ఏమని లేఖ రాశారు

అధ్యక్షా? మన రాష్ట్రంతోపాటు దేశంలోని 17 రాష్ట్రాలు Bulk Drug park కోసం పోటీపడితే ఆంధ్రప్రదేశ్ సాధించుకుంది. వద్దంటూ వారు కేంద్రానికి లేఖలు రాస్తారు. 15వేల మందికి ఉద్యోగాలు 40వేల కోట్ల పెట్టుబడులు, మరో 20 వేల మందికి పరోక్ష ఉపాధి కలుగుతుంది. అటువంటి ఈ పార్కు వద్దంటూ వారి నాయకులు కేంద్ర ప్రభుత్వానికి కడుపు మంటతో లేఖలు రాశారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే ఏ విధంగా అడ్డుకోవాలని వారు చూస్తున్నారు. వారి ఉద్దేశం ఆంధ్రప్రదేశ్‌కు మంచి జరగకూడదు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రోజు కడప ఉక్కు కర్మాగార నిర్మాణానికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు కట్టుబడి ఉన్నారు. వీరంతా దానిని అడ్డుకోవాలని ప్రయత్నం చేసినా, ప్రచారం చేసినా కడప ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి తీరుతాం, ఆ మాటకు కట్టుబడి ఉన్నాం. ఇది జగన్మోహన్ రెడ్డి గారి హామీ అని కూడా మరొక సారి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం. 1745 (12)

ప్రశ్న నం. 1745 (12) **దేవాలయాల కూల్చివేత**

సభ్యులు సర్వశ్రీ మల్లాది విష్ణు , వసంత వెంకట కృష్ణ ప్రసాద్, డా. మొండితోక జగన్మోహన్ రావు

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (దేవాదాయ శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) రాష్ట్రంలో 20014–2019 మధ్యలో పడగొట్టిన దేవాలయాల వివరాలు ఏమిటి ?

బి) పడగొట్టే ముందు ప్రభుత్వం ఆగమ పండితులను సంప్రదించడం జరిగిందా ?

సి) ఆయా దేవాలయాలన్నింటిని పునరుద్ధరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

గౌరవ దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ కొట్టు సత్యనారాయణ) సమాధానం:

ఎ) రాష్ట్రంలో 2014–2019 సంవత్సరాలలో ఇరవై మూడు (23) దేవాలయాలను పడగొట్టడం జరిగింది. దేవాలయాల వివరాలను అనుబంధంగా జత చేయడమయింది.

బి) లేదండీ

సి) అవునండీ. పడగొట్టిన ఇరవై మూడు దేవాలయాలకు గాను 19 దేవాలయాలను పునరుద్ధరించేందుకు చర్య తీసుకోవడం జరిగింది. ఒక (1) దేవాలయానికి స్థలాన్ని కేటాయించవలసి ఉంది. మిగిలిన మూడు (3) దేవాలయాలు పునరుద్ధరణ పనులను చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదు.

అనుబంధం

1. శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, సీతమ్మ వారి పాదాలు వద్ద విజయవాడ
2. శ్రీ సీతమ్మ వారి పాదాలు, విజయవాడ
3. శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం, సీతమ్మ పాదాలు ఘాట్, విజయవాడ
4. శ్రీ రాహు–కేతు దేవాలయం, శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం ప్రక్కన, సీతమ్మ పాదాలు వద్ద, విజయవాడ
5. శ్రీ బొడ్డు బొమ్మ, బ్రాహ్మణ వీధి, విజయవాడ
6. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, (శ్రీ దుర్గా అమ్మవారి పూజ మెట్లు దగ్గర) విజయవాడ
7. శ్రీ సీతారామ లక్ష్మణ సమేత శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయం , కృష్ణ లంక, స్వర్గపురి, రామ నగర్ కాలనీ, విజయవాడ
8. శ్రీ వీరబాబు దేవాలయం, శ్రీ తుమ్మలపల్లె కళాక్షేత్రం పక్కన, పోలీస్ కంట్రోల్ రూమ్ దగ్గర, విజయవాడ
9. శ్రీ వేణుగోపాల కృష్ణ మందిరం, గోసాల, కనకదుర్గ నగర్, విజయవాడ
10. శ్రీ గో సంరక్షణ సంగం, అర్బన్ వీధి, విజయవాడ
11. శ్రీ ఆంజనేయస్వామి వారి మందిరం, గోసాల దగ్గర, అర్బన్ వీధి, విజయవాడ
12. శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయం, ఫైర్ స్టేషన్, కృష్ణలంక, విజయవాడ
13. శ్రీ షిరిడి సాయిబాబ దేవాలయం
14. శ్రీ రామాలయం, మల్లిఖార్జున పేట, విజయవాడ
15. శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయం, సితార సెంటర్, విజయవాడ
16. శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవాలయం, కబేళా సెంటర్, విజయవాడ
17. గంగానమ్మ ముత్యాలమ్మ పోతురాజు వారి దేవాలయం, రాయల్ హోటల్ సెంటర్ విజయవాడ
18. శ్రీ కనకదుర్గ అమ్మ వారి దేవాలయం, నెహ్రూనగర్, కృష్ణలంక, విజయవాడ
19. శ్రీ విజయవాడ విశ్వ బ్రాహ్మణ సంగం, బస్టాండ్ ఎదురుగా, విజయవాడ

20.శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, కృష్ణలంక , విజయవాడ

21.శ్రీ గంగానమ్మ దేవస్థానం, రాయల్ హోటల్ సెంటర్, విజయవాడ

22. శ్రీ నగరాల సీతారామ స్వామి మరియు మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, చిట్టినగర్, విజయవాడ

23.శ్రీ శంకర్ మఠ్, అర్జున్ వీధి, విజయవాడ.

ఉ.9.30

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): ధన్యవాదాలు అధ్యక్షా. విజయవాడ నగరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక ఆధ్యాత్మిక నగరం. 2014–19మధ్య కాలంలో కృష్ణా పుష్కరాల సందర్భంలో ఆనాడు ఉన్న తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ రెండు మిత్రపక్షాలుగా ఉండి 23 దేవాలయాలను కూల్చివేశాయని మంత్రిగారు సమాధానంలో కూడా చెప్పారు. ఆ 23 దేవాలయాలు, ఆగమ శాస్త్ర పండితుల అనుమతి తీసుకోకుండా, ఏకపక్షంగా విజయవాడ నగరంలో పుష్కరాలు వస్తున్నాయని, ఎవరికీ అడ్డం లేని సందర్భంలో కూడా, ఆ విగ్రహాలను, గుళ్లను బుల్డోజర్లతో తొలగించారు. తరవాత ఆంజనేయ స్వామి దేవాలయాలలోని విగ్రహాలను కూడా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (విఎంసి)కు సంబంధించిన ట్రాక్టర్లతో తరలించి, ఆ రోజు 23దేవాలయాలను చాలా ఘోరంగా కూలగొట్టారు. ఈ 23 దేవాలయాల్లో మన ప్రభుత్వం వచ్చిన తరవాత 19దేవాలయాలను పునఃనిర్మించింది. అందులో కొన్ని దేవాలయాలను ప్రారంభించారు, ఇంకా పూర్తయి ప్రారంభించాల్సిన దేవాలయాలు కొన్ని ఉన్నాయి. వాటిని ఎప్పటిలోపు పునఃప్రారంభిస్తారో మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. వీటితోపాటు ఇంకా కొన్నింటికి స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఉంది, వాటిని కూడా రీలొకేట్ చేయాల్సిన అవసరం ఉంది. దీనిమీద కూడా మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

ఇదే కాకుండా కృష్ణా పుష్కరాల సందర్భంలో జరిగినది ఘోరం అధ్యక్షా. మనం చాలా ప్రభుత్వాలను చూశాము. కానీ, 2014–19మధ్య ఉన్న ప్రభుత్వం ఇంత ఘోరంగా 23 దేవాలయాలను తొలగించడమన్నది చాలా పెద్ద నేరంగా భావించాల్సిన అవసరం ఉంది. దీనితోపాటు కృష్ణా పుష్కరాల సందర్భంలో రూ.3,000కోట్లకు పైగా జరిగిన అవినీతి మీద కూడా గతంలో ఇదే సభలో చర్చించాము. దానిమీద కూడా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మిగతా గుళ్లను కూడా ఎప్పుడు ప్రారంభిస్తారో గౌరవ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

డా. మొండితోక జగన్మోహన రావు (DR. MONDITHOKA JAGANMOHANA RAO) (నందిగామ): ధన్యవాదాలు అధ్యక్షా. పుష్కరాల సందర్భంగా అవసరం లేని గుళ్లను కూడా కూల్చివేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే, సందర్భం కాకపోయినప్పటికీ, ఇదే పుష్కరాల్లో రాజమండ్రిలో ఏమి జరిగిందనేది రాష్ట్రం మొత్తం తెలుసు.

విజయనగరం జిల్లా, నెల్లిమర్లలో రామతీర్థాలు ఉన్నాయి. మీకు కూడా తెలుసు. నెల్లిమర్ల నుంచి రామతీర్థాలకు వెళ్లేటప్పుడు వాతావారణం కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆ కొండ మీద కోదండ రాముని గుడి, రాతి విగ్రహాన్ని పగలగొట్టడం, దానిని రాజకీయం చేయడం. అది చాలా పురాతన దేవాలయం, ప్రశస్తమైనది. అక్కడ చూడటానికే ఆహ్లాదంగా ఉంటుంది. గుడికి వెళ్లడమే చాలా బాగుంటుంది. అలాంటి గుడిలో ఉన్న విగ్రహం తలకాయ పగలగొట్టడం, తరవాత మన ప్రభుత్వం వచ్చిన తరవాత మళ్లీ రాతి విగ్రహాన్ని పునరుద్ధరించడం.

అదే విధంగా అంతర్వేది. అంతర్వేదిలో ఉన్న రథాన్ని ఏమి చేశారు, దానిని మనం ఎలా పునరుద్ధరించామో మనందరికీ తెలుసు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, గత ప్రభుత్వంలో అవసరం లేకపోయినా కూల్చడం, దానిని రాజకీయం చేయటం. నిబద్ధత ఉన్నప్పుడు ఎవరు చేశారు, ఏంటి అనేది దానిమీద దర్యాప్తు చేసి అన్ని చర్యలూ తీసుకోవాలి.

మనందరికీ తెలిసిందే, కాణిపాకంలో ఏ విధంగా వినాయకుని గుడిని మనం పునరుద్ధరించామో, అదే విధంగా చాలా దేవాలయాలు. నా నియోజకవర్గానికి సంబంధించి చాలా దేవాలయాలను పునరుద్ధరించడం, కట్టడం కూడా జరిగింది. ముఖ్యంగా ఈ గుళ్లకు సంబంధించి రాజకీయం చేయడం చాలా దురదృష్టం.

పుష్కరాలకు సంబంధించి, విజయవాడలో కూల్చివేసిన విగ్రహాలకు జగన్మోహన్ రెడ్డిగారు చాలా గుళ్లకు శంకుస్థాపన చేశారు. కొన్ని పూర్తి కూడా చేశారు. ఇంకా కొన్ని ప్రారంభించాల్సిన అవసరం కూడా ఉంది. చాలా పూర్తయ్యాయి కాబట్టి, అదే చేతుల మీదుగా ప్రారంభిస్తే బాగుంటుందని నా ఉద్దేశం.

అంతర్వేదిలో, అలాగే రామతీర్థాల్లో జరిగిన సంఘటనలకు సీసీ కెమెరాలు లేకపోవడం వలన ఇబ్బంది కావడంతో చాలా పెద్ద గొడవలు జరిగాయి. ఇప్పుడు సీసీ కెమేరాల పర్యవేక్షణ వచ్చింది. అవసరమైన చోట ఇవి పెడితే, కచ్చితంగా.. ఎందుకంటే అంతర్వేదిలో ఏమి చేశారో మనకు తెలియలేదు. దానిని కేంద్ర దర్యాప్తు సంస్థలకు అప్పజెప్పాము. అదే విధంగా రామతీర్థాల్లో కూడా తెలియలేదు. ఈ క్రమంలో మనం చాలా గుళ్లల్లో సీసీ కెమేరాలను పర్యవేక్షణ నిమిత్తం పెట్టాము. ముఖ్యమైన

దేవాలయాల్లో ఇదే విధంగా పర్యవేక్షణ పెట్టాలని, మిగతా రాష్ట్రాల్లో కూడా టీటీడీ ఆధ్వర్యంలో చాలా గుళ్లను మనం నిర్మిస్తున్నాము కాబట్టి వీటి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, పూర్తయిన దేవాలయాలను ప్రారంభించాలని, అదే విధంగా పర్యవేక్షణ మరింత పటిష్టం చేయాలని కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER) (MINISTER FOR ENDOWMENTS) : అధ్యక్షా, సాధారణంగా దేవాలయంలో ఏదైనా మార్పు చేయాల్సి వస్తే, ఆ దేవాలయం పునరుద్ధరణ గాని, పురాతనమైన దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నప్పుడు ఆగమ శాస్త్ర పండితుల సలహాలను తీసుకుని ముందుగా బాల ఆలయాలు కట్టి అక్కడున్న స్వామిని ఆ బాల ఆలయంలో పెట్టి ఈ దేవాలయాలను అభివృద్ధి చేస్తారు. గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ (బీజేపి) రెండూ మిత్రపక్షంగా ఉన్నప్పుడు అప్పట్లో బీజేపీకి చెందిన శాసనసభ్యులు దివంగత శ్రీ పైడికొండల మాణిక్యాలరావు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా ఉన్నారు.

ఉ.9.40

సాధారణంగా గుడులకు సంబంధించి ఏ గొడవ వచ్చినా బీజేపీ వాళ్ళు ఓన్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేసి, లేని అల్లర్లను సృష్టించడం వాళ్ళకు సహజంగా ఉన్న అలవాటు అధ్యక్షా. ఆ రోజున, ఆగమశాస్త్ర పండితుల సలహాలు తీసుకోకుండా 23 దేవాలయాలను నిర్దాక్షిణ్యంగా పడగొట్టేశారు. వాళ్లకి కనీసం ఆగమశాస్త్ర పండితులను సంప్రదిద్దామన్న ఆలోచన కూడా రాలేదు. ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ విగ్రహాలను మునిసిపాలిటీ చెత్త తీసుకువెళ్ళే ట్రాక్టర్లలో పడేసి, భక్తుల విశ్వాసాలను ఎంత దెబ్బతీశారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాజమండ్రిలో గోదావరి పుష్కరాల సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమం పేరుతో కట్టినవి నెల తిరక్కుండానే ఏమైపోయాయో కూడా తెలియదని ఇందాక గౌరవ సభ్యులు చెప్పారు. ఆ రోజు, గోదావరి పుష్కరాలు అట్టహాసంగా చేశామని చూపించడం కోసం ఒక సినిమా డైరెక్టర్ సలహాతో ముఖ్యమంత్రిగారు స్నానం చేసే దృశ్యాన్ని చిత్రీకరించడం కోసం చేస్తే, ఆ తొక్కిసలాటలో 29 మంది చనిపోయారు. కనీసం వాళ్ళు విచారం కూడా వ్యక్తం చెయ్యలేదు. వాళ్ళ పొరపాటేమీ లేనట్టు ప్రవర్తించారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు ఆనాడు విచారణకు ఆదేశించారు, అయ్యా మంత్రిగారు మీరు రికార్డులు చూసుకోండి అన్నారు)

అలాగే ఇందాక మిత్రులు చెప్పారు, కృష్ణా పుష్కరాల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాల పేరుతో వాళ్ళు చేసిన అభివృద్ధి పుష్కరాలు అయిపోయిన నెల, రెండు నెలల తరవాత ఎక్కడ ఏమి అభివృద్ధి చేసారో కూడా కనిపించలేదు. ఈ 23 దేవాలయాలు కూలగొట్టిన తరవాత, ఇవి భక్తుల విశ్వాసాలతో ముడిపడివున్నాయి, వీటిని పునరుద్ధరిద్దాం అనే కనీసపు ఆలోచన కూడా చెయ్యలేదు అప్పటి మంత్రిగారు గానీ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గానీ. 2019లో జగన్మోహన్‌రెడ్డి గారు వచ్చిన తరవాత, భక్తుల విశ్వాసాలను నిలబెట్టాలనే ఆలోచనతో, ఈ 23 దేవాలయాల పునరుద్ధరణ మొదలుపెట్టి, 19 దేవాలయాల పనులను దాదాపు పూర్తిచేశాము, ఇంకా 4 దేవాలయాల పనులు మొదలుపెట్టాలి. ఈ దేవాలయాల సంగతి ఇలా ఉంటే, కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కమ్మేసినా, ఆంధ్రరాష్ట్రంలో కూడా కరోనా బాధలకు మనం గురైనా, రాష్ట్రంలో ఏ ఎక్కరికీ అన్యాయం జరగకుండా, ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు రివ్యూలు చేస్తూ, సమర్ధవంతంగా పాలించారు. ప్రజలు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళకపోయినా, పనిచేయకపోయినా కూడా వాళ్ళకు ఆహారానికి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించిన సందర్భాలు చూసి ప్రజలందరూ సంతోషపడ్డారు. అటువంటి సమయంలో రాష్ట్రంలో దేవాలయాలు కూలగొట్టే కార్యక్రమం ఒకటి చేపట్టారు. ఇందాక గౌరవ సభ్యులు రామతీర్థం గురించి చెప్పారు. అది తమరి జిల్లాలోనే ఉంది అధ్యక్షా. నిజంగా రామతీర్థం చాలా గొప్ప క్షేత్రం. అక్కడి చరిత్ర చూస్తే, రాముల వారు అరణ్యావాసం చేస్తున్నప్పుడు, అప్పటికి ఇంకా ఆంజనేయస్వామి కిష్కింధకు రాకపోవడం వల్ల అక్కడ ఆంజనేయస్వామి విగ్రహం ఉండదు. ఎంత సుందరమైన రాముల వారి విగ్రహం ఉన్నదక్కడ, ఆ కొండమీదకు వెళ్ళి రాముల వారి తల తీసేసే కార్యక్రమం ఎవరు చేపడతారు? అంటే భగవంతుడితోటి చెలగాటం ఆడినా వారికి ఏమి జరగదనే విచ్చలవిడితనంతో చేసిన పని అది. ప్రభుత్వం ఎంతో సమర్ధవంతంగా, ఆ నెల్లిమర్ల రామతీర్థం కోసం 3 కోట్ల రూపాయలు ఇచ్చి, పునర్నిర్మాణం చేసి, సంవత్సరం తిరక్కుండా మళ్ళీ విగ్రహాలను ఆలయంలో పునఃప్రతిష్టించి, భక్తుల విశ్వాసాలను నిలబెట్టింది. అదే సమయంలో అంతర్వేదిలో రథం దగ్ధమైపోయింది. దాన్ని రాజకీయం చేసి, రాష్ట్రంలో ఎంత పెద్ద ఎత్తున అలజడులు సృష్టించడానికి ప్రయత్నాలు చేశారో తమరు గ్రహించాలి అధ్యక్షా. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వం కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి, ఆ రథాన్ని నిర్మించడమే కాకుండా, ఆ రథానికి పూర్తి స్థాయిలో రక్షణ కల్పించే విధంగా షెల్టర్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఇదే సందర్భంలో, మా తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి సంబంధించి 2017వ సంవత్సరంలో జరిగిన ఒక విషయాన్ని తెలియచేస్తాను. కస్పాపెంటపాడు అనే గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఉంది, దాన్ని బైరాగిమఠం అంటారు. అక్కడ దీపావళి రోజున తారాజువ్వ పడి, ఆ దేవాలయం రథం తగలబడిపోయింది. అక్కడ

ఉన్న ఈవో రథం తగలబడిపోయిందని పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. అప్పటి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి రథం తగలబడిపోయిన విషయంపై కనీసం విచారణ కూడా చేయకుండా, నిజాలు ఎక్కడ బయటపడతాయో అని, ఎఫ్ఐఆర్‌ను కూడా క్లోజ్ చేయించేశారు. ఇలా రథం తగలబడిపోవడం మంచి సంకేతం కాదు అని భక్తులందరూ కలిసి రథం నిర్మాణం చేపడితే, మన ప్రభుత్వం వచ్చిన తరువాత అంతర్వేది రథం షెల్టర్‌తోపాటు, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన రథానికి కూడా పూర్తి స్థాయిలో షెల్టర్ నిర్మించడం జరిగింది. అలాగే కొండబిట్రగుంటలో కూడా రథానికి 87 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. ఇవాళ 4227 దేవాలయాల్లో 20,608 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాము. మిగిలిన దేవాలయాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేద్దామనుకున్నా, అక్కడ సరైన నెట్‌వర్క్ సౌకర్యం లేకపోవడం వల్ల, దూర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేకపోతున్నామనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు చాలా సంతృప్తికరమైన రిప్లై ఇచ్చారు. 10 గంటల తరువాత సింగిల్ సప్లిమెంటరీలు.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER) (MINISTER FOR ENDOWMENTS): గౌరవ సభ్యులు జగన్మోహన్‌రావుగారు కొన్ని విషయాలు అడిగారు అధ్యక్షా, దాని గురించి ఇంత వివరణ ఇవ్వవలసి వస్తోంది. ఇవాళ సీజీఎఫ్ నిధులకు సంబంధించి 2014 నుంచి 2019 వరకు 358 పనులను చేపట్టి రూ.116.09కోట్లు ఖర్చు పెడితే, 2019 నుంచి 2022 వరకు 478 దేవాలయాల్లో 234.95 కోట్ల రూపాయలను సీజీఎఫ్ నిధుల నుంచి ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. అలాగే బలహీనవర్గాల కాలనీల్లో దేవాలయ నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో 189 దేవాలయాల కోసం రూ.9.43 కోట్లు ఖర్చు పెడితే, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 1128 దేవాలయాలను రూ.110 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్లీజ్.. మినిస్టర్ గారు, అది మరొక ప్రశ్నకు సంబంధించినది. కూలగొట్టిన దేవాలయాల మీద మీరు తగినంత సమాచారాన్ని సభకు ఇచ్చారు. ఇంకా చాలా ప్రశ్నలు ఉన్నాయి, మిగతా సభ్యులు, మినిస్టర్లు ఉన్నారు. 10 గంటల తరువాత సింగిల్ సప్లమెంటరీ, 10.30కి ఇది క్లోజ్ చేస్తాను.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER) (MINISTER FOR ENDOWMENTS): దీనికి సంబంధించి చెప్పవలసిన వివరాలు ఇంకా చాలా ఉన్నాయి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఓకే.. మీరు ఒక పని చెయ్యండి. You circulate the answer to the Members. మీరు చాలా చక్కటి సమాచారం ఇచ్చారు, 23లో 19 దేవాలయాల నిర్మాణం చేసారు, ఇంకా మిగిలిన 4 కూడా త్వరగా పూర్తి చేయండి.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (DEPUTY CHIEF MINISTER) (MINISTER FOR ENDOWMENTS): అలాగే, ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నెం.1689

ప్రశ్న నెం.1689(13) **రాష్ట్రంలో నూతన వైద్య కళాశాలలు**

సర్వశ్రీ అనగాని సత్యప్రసాద్, గద్దె రామమోహన్, పి.జి.వి.ఆర్.నాయుడు–ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్యవిద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న కొత్త వైద్య కళాశాలల నిర్మాణ పురోగతి వివరాలు మరియు

బి) సదరు కళాశాలల నిర్మాణం పూర్తి చేసి, ఏ విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించమవుతుంది?

గౌరవనీయులైన వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీమతి విడదల రజిని) సమాధానం:

ధన్యవాదాలు అధ్యక్షా.

ఎ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో 16 కొత్త వైద్య కళాశాలల స్థాపనకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది మరియు అన్ని పనులు పురోగతిలో ఉన్నాయి. కళాశాలల వివరాలు అనుబంధం–ఎ గా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం– ఎ

కొత్త వైద్య కళాశాలల స్థితి

వరుస సంఖ్య	జిల్లా పేరు	ప్రదేశం	లభించిన పరిపాలనా అనుమతి	పని యొక్క దశ

			(రూ.కోట్లలో)	
1.	అల్లూరి సీతారామరాజు	పాడేరు	500	పని పురోగతిలో ఉంది
2.	కృష్ణా	మచిలీపట్నం	500	పని పురోగతిలో ఉంది
3.	పల్నాడు	పిడుగురాళ్ళ	500	పని పురోగతిలో ఉంది
4.	వైఎస్ఆర్ కడప	పులివెందుల	500	పని పురోగతిలో ఉంది
5.	విజయనగరం	విజయనగరం	500	పని పురోగతిలో ఉంది
6.	అనకాపల్లి	నర్సీపట్నం (అనకాపల్లి స్థానంలో)	500	పని పురోగతిలో ఉంది
7.	డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ	అమలాపురం	475	పని పురోగతిలో ఉంది
8.	తూర్పు గోదావరి	రాజమండ్రి	475	పని పురోగతిలో ఉంది
9.	ఏలూరు	ఏలూరు	525	పని పురోగతిలో ఉంది
10.	పశ్చిమ గోదావరి	పాలకొల్లు	475	పని పురోగతిలో ఉంది
11.	బాపట్ల	బాపట్ల	505	పని పురోగతిలో ఉంది
12.	ప్రకాశం	మార్కాపూర్	475	పని పురోగతిలో ఉంది
13.	అన్నమయ్య	మదనపల్లి	475	పని పురోగతిలో

				ఉంది
14.	శ్రీ సత్యసాయి	పెనుకొండ	475	పని పురోగతిలో ఉంది
15.	కర్నూలు	ఆదోని	475	పని పురోగతిలో ఉంది
16.	నంద్యాల	నంద్యాల	475	పని పురోగతిలో ఉంది
		మొత్తం	7,880	

బి) 300 పడకల కంటే ఎక్కువ ఉన్న ప్రస్తుత ఆసుపత్రుల దృష్ట్యా 2023-24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్‌లు ప్రారంభించడం కోసం ఐదు (5) వైద్య కళాశాలలను ప్రాధాన్యతగా పరిగణించడమయింది.

ఈ ఐదు (5) ప్రదేశాలలో జాతీయ వైద్య సంఘం (ఎన్ఎంసి) ప్రమాణాల ప్రకారం వైద్య కళాశాలలకు అవసరమైన ఆసుపత్రుల నిర్మాణం డిసెంబర్, 2022 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించడమయింది. కళాశాలల వివరాలు అనుబంధం-బి గా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం- బి

ఐదు వైద్య కళాశాలల యొక్క వివరాలు

వరుస సంఖ్య	జిల్లా పేరు	ప్రదేశం	పూర్తి చేసిన తేదీ
1.	విజయనగరం	విజయనగరం	పూర్తి అవుతుందని ఆశించిన తేదీ డిసెంబర్, 2022
2.	తూర్పు గోదావరి	రాజమండ్రి	
3.	ఏలూరు	ఏలూరు	
4.	కృష్ణా	మచిలీపట్నం	
5.	నంద్యాల	నంద్యాల	

ఉ.9.50

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD) (రేపల్లె): ధన్యవాదాలు అధ్యక్షా, తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు. అయితే ఇలాంటి గొప్ప వైద్యులు ప్రపంచంలో ఎక్కడైనా పేరు మోసిన వారు ఈ ప్రాంతానికి చెందినవారంటే నిజంగా గత ప్రభుత్వాల్లో ఈ

వైద్య రంగానికి కానీ, ఇలాంటి కాలేజ్ వ్యవస్థలకు కానీ అప్పటి ప్రభుత్వాలు వేసిన పునాదులు. ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానాలలో ఎ,బి ని చూస్తుంటే హాస్యాస్పదంగా ఉంది. ఎందుకంటే కరోనా మృతుల కుటుంబాలకు ఇవ్వాల్సిన రూ.1100కోట్లు దారి తప్పించి పీడీ అకౌంట్లో వేసుకున్న ప్రభుత్వం. ప్రతీ దానికి అప్పుల కోసం ప్రతీ బ్యాంకు తలుపు తట్టే ప్రభుత్వం, 21 నదుపాయాలతో వైద్య కళాశాలలన్నీ సకాలంలో పూర్తి చేస్తుందా అని మాకు అనుమానంగా ఉంది. ఎందుకంటే కేవలం పులివెందుల కళాశాల తప్ప మిగతావన్నీ పునాది రాళ్ల దగ్గరే ఉన్న పరిస్థితి. ఈ పనులన్నీ కూడా పురోగతిలో ఉన్నాయి. డిసెంబర్‌కి పూర్తి చేస్తామని అనుబంధం–బిలో పెట్టడం జరిగింది. అవి ఒక శాతమా, రెండు శాతమా లేక పునాది రాళ్లు బూజు పడుతున్నాయా అనేది ఎక్కడా క్లారిటీ లేదు. గతంలో ఇళ్ల స్థలాలు సేకరించడంలో స్కామ్‌లు ఎలా జరిగాయో అలాగే దీంట్లో కూడా స్కామ్‌లు జరిగాయి. కాలేజ్ కోసం తీసుకున్న ల్యాండ్ విషయంలో కూడా స్కామ్‌లు జరిగాయని మాట్లాడుకుంటున్నారు. దానిమీద కూడా స్పెషల్ కేర్ తీసుకుని అలాంటివి ఏమీ రాకుండా, సకాలంలో పూర్తి చేసి రాబోయే విద్యార్థులకు, యువతకు మంచి కళాశాలలు కట్టాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది.

గతంలో కూడా ఇలాంటి తేదీలు చాలా చెప్పారు. పోలవరం గురించి కూడా మా సోదరులు 2022కి పూర్తి చేస్తామని బల్ల గుద్ది చెప్పేవాడు. కానీ మా సోదరులు సభలో లేరు. అలా కాకుండా పక్కా తేదీలు చెప్పుకుని, కళాశాలలు ఎప్పటికి పూర్తి చేస్తారు అనే దానిపై క్లారిటీ లేదు. అలాగే ఉద్ధానంలో 200 పడకల ఆసుపత్రి కడతామని మూడు సంవత్సరాలు అయింది. ఇప్పుడే మంత్రి గారు చెబుతున్నారు. మూడు నెలల ముందు శంకుస్థాపన చేసి ఏమి కాశారని అన్నారు. వారు మూడు సంవత్సరాల నుంచి ఏమి కాశారని నేను అడుగుతున్నాను.

(అధికార పక్షసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

ఉద్ధానంలో అవ్వచ్చు, కర్నూలులో క్యాన్సర్ హాస్పిటల్ కడతామన్నారు. అది కూడా కట్టలేని పరిస్థితి. కాకినాడ, తిరుపతి, కర్నూలులో గతంలో ఉన్న పాత హాస్పిటల్స్ పెచ్చులూడిపోయి కింద పడిపోయే పరిస్థితిలో ఉన్నాయి. వాటి అప్‌గ్రెడేషన్ కోసం ఏం చేస్తున్నారనేది వారు చెప్పాల్సిన అవసరం ఉంది. కొత్తగా వచ్చిన మంత్రిగారు, డైనమిక్ లేడీ. మా గుంటూరు జిల్లాలో ప్రసూతి కేంద్రానికి వెళితే ఒక మంచంపై ఇద్దరు ప్రసూతి మహిళలు పడుకునే పరిస్థితి కనపడుతోంది. మేము వెళ్లి అడిగితే రోలింగ్ బ్యాండేజ్, కాటన్, మాస్క్‌లు, శానిటైజర్లు ఇవ్వడం లేదని చెబుతున్నారు. శానిటైజింగ్ స్టాఫ్‌కు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు కాబట్టి వాళ్లు కూడా పనిచెయ్యడం లేదని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు ప్రశ్నకు కన్‌ఫైన్ కండి. మీరు అడిగిన ప్రశ్న వేరు. కళాశాల నిర్మాణాలను పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలి.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): సార్ ఇవన్నీ ఒకదానికొకటి లింక్ అప్ అయ్యాయి.

(ప్రతిపక్షసభ్యులు డా.బాల వీరాంజనేయ స్వామి అసలు బ్యాండేజ్ లేదు సార్, ఇక బిల్డింగులు ఎక్కడ కడతారు అని, పాత హాస్పిటల్స్ పూర్తి చెయ్యలేదు, ఇక కొత్తవేమి చేస్తారు అనగా)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వీరాంజనేయులు గారు ప్రతీ దానికి మీరు ఎందుకు ఇన్వాల్వ్ అవుతున్నారు? It is my observation and what I want to say him.

(ప్రతిపక్షసభ్యులు డా. నిమ్మల రామానాయుడు గారు మాట్లాడుతూ ఆయన డాక్టర్ సార్ అని అన్నారు)

నాకు ఎందుకు తెలియదు. No, don't come across the Table.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): ఈ కళాశాలలన్నింటికీ అనుమతులున్నాయి. ఎంత నిధులు కేటాయించారు, కేంద్ర ప్రభుత్వ నిధులు ఎంత? రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఎంత? నిజంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెచ్చిస్తోందా, లేదా? అవి ఏ స్థాయిలో ఉన్నాయనే దానిపై క్లారిటీ లేని సమాధానం ఇచ్చారు. మా దగ్గర ఆధారాలు సైతం ఉన్నాయి. ఇంకా కొన్ని కళాశాలల స్థలాలలో పంటపొలాలు ఉన్న పరిస్థితి కనపడుతోంది. దీనిపై మాకు సరైన జవాబు కావాలి. ధన్యవాదాలు.

శ్రీ గద్దె రామ్మోహన్ (SRI GADDE RAMAMOHAN) (విజయవాడ తూర్పు): నమస్తే సార్. నేను అడిగే సప్లిమెంటరీ కొంచెం చర్చ అయినా మీ ద్వారా మంత్రిగారికి, సభ దృష్టికి తీసుకురావాలని నా ఉద్దేశం. ఇది కొందరు విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన జీవన్మరణ సమస్య. మనందరికీ తెలుసు. ఉక్రెయిన్–రష్యా యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన పిల్లలు నాకు తెలిసి సుమారు 200మంది విద్యార్థులు అక్కడ నుంచి తమ ప్రాణాలు బిగబట్టుకుని రావడం జరిగింది. వాళ్ల భవిష్యత్తు తరవాత ఏమిటనే దానిపై కేంద్రం నుంచి కూడా సరైన క్లారిఫికేషన్ రావడం లేదు. నిన్న, మొన్న న్యూస్‌పేపర్లో చూశాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నిన్న పి.ఎం గారే స్వయంగా చెప్పారు చూశారా? Did you hear the topic? P.M himself personally made a statement.

శ్రీ గద్దె రామ్మోహన్ (SRI GADDE RAMAMOHAN) : వేరే ప్రత్యామ్నాయం చేస్తామంటున్నారు. ఇప్పటికే చాలా రోజులు అయిపోయింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామ్మోహన్ గారు నా సలహా. మీరు వేసింది చాలా మంచి ప్రశ్న. కానీ దీనికి లింక్ పెట్టడం కరెక్ట్ కాదు. దానిపై సపరేట్‌గా వేరే ఫార్మ్‌లో రండి. అది అందరికీ కావలసిన విషయం.

శ్రీ గద్దె రామ్మోహన్ (SRI GADDE RAMAMOHAN) : కళాశాలలకు సంబంధించినదే కాబట్టి ఆ పిల్లల భవిష్యత్తు గురించి మీరు సపరేట్‌గా చర్చ చేపట్టండి. ఎందుకంటే చాలామంది తల్లిదండ్రులు చాలా ఆవేదనతో ఉన్నారు. ఆ పిల్లల భవిష్యత్తుపై సభ కూడా నిర్ణయం తీసుకుని ఎక్కువ కాలం నష్టపోకుండా వాళ్లకు న్యాయం చెయ్యమని, అదే విధంగా కేంద్రంలో కూడా మన ఎంపీలు చాలామంది ఉన్నారు. వాళ్లందరి చేత ప్రెజర్ చేసి పాజిటివ్‌గా ఇక్కడ కళాశాలల్లో సీట్లు ఏర్పాటు చెయ్యమని మీ ద్వారా నా విజ్ఞప్తి.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EUCATION) : ధన్యవాదాలు అధ్యక్షా, వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా, కొంతమందిలా పక్క దేశాలకు పోకుండా ఏ వైద్య సేవ అయినా, ఎలాంటి వారైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సగౌరవంగా సకల సదుపాయాలతో కూడిన చికిత్స ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ పొందాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. విభజనానంతరం ఆంధ్రప్రదేశ్‌లో టెర్షియరీ హెల్త్ కేర్ సర్వీసెస్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అవసరం ఎంతగానో మన రాష్ట్రానికి ఉంది. మన రాష్ట్రంలోని ప్రతీ పౌరుడికి చౌకగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్య పరికరాలు, మెరుగైన సదుపాయాలతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 17 వైద్య కళాశాలలను స్థాపించి ఒక గొప్ప యజ్ఞానికి సి.ఎం.జగనన్న శ్రీకారం చుట్టారని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 16 వైద్య కళాశాలలను మనం ఇనీషియేట్ చేస్తున్నాము. రీసెంట్‌గా మన్యం ప్రాంతంలో పార్వతీపురంలో ఇంకొక అడిషినల్ వైద్య కళాశాలతో మొత్తం 17 కాలేజ్‌లు అవుతున్నాయి. వీటికి శ్రీకారం చుట్టి జగనన్న అడుగులు ముందుకు వేస్తున్నారు. పాదయాత్రతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఎదురైన అనేక ఇబ్బందులు, అలాగే కొవిడ్–19

సమయంలో వచ్చిన సవాళ్లను గమనించి వాటిని అధిగమించే ప్రణాళికతో అత్యంత వేగంగా కళాశాలలకు సంబంధించిన పనులన్నింటినీ ఆచరణలో పెట్టి ముందుకు వెళ్తున్నాం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే కొత్త వైద్య కళాశాలల ద్వారా వైద్య సౌకర్యాలు మెరుగుపరచడంతోపాటు వైద్య విద్యను మరింతగా అభివృద్ధి చెయ్యాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశం. ఒకటి కాదు, రెండు కాదు. ఇందాక సభ్యులు అడుగుతున్నారు. నాడు–నేడు అని అనేక విప్లవాత్మకమైన మార్పులతో మనం ముందుకు వెళుతున్నాం. 17 వైద్య కళాశాలల గురించి మనం మాట్లాడుతున్నాం. మన రాష్ట్రంలో 11 existing medical college లు ఉన్నాయి. వీటితోపాటు కొత్తవి 17 వైద్య కళాశాలలు కలిపితే మొత్తం 28 ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో కనీసం ఒక్కటి అంటే ఒక్క మెడికల్ కాలేజ్‌ను కూడా వారు నిర్మించలేదు. అలాగే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం ఇన్ని ఆలోచనలు చేస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆయన పదవీ కాలంలో ఉండగా కనీసం ఒక్క జిల్లాకు అయినా ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజ్ తీసుకొద్దామనే కనీసం ఆలోచన చెయ్యలేదని చెప్పి ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

ఉ.10.00

అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రజల మనసు గెలుచుకుని వాళ్లందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండే దిశగా అడుగులు వేస్తున్నామని తెలియచేస్తున్నాను. మరొక ముఖ్యమైన విషయం సభ దృష్టికి తీసుకొస్తాను. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాళ్లకు కేంద్ర ప్రభుత్వంతో పొత్తు ఉండేది. అప్పటి మన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (డా. కామినేని శ్రీనివాస్ గారు) సాక్షాత్తూ బిజెపి పార్టీ నుంచి గెలుపొందిన వారే. అంటే సెంట్రల్ నుంచి వాళ్లకు సపోర్ట్ ఉండి, వాళ్లతో పొత్తులో ఉండి కూడా కనీసం వారి ద్వారా రాష్ట్రానికి ఒక్క వైద్య కళాశాలను తెచ్చే ప్రయత్నం కూడా చేయలేదని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇది రాష్ట్రానికి అప్పట్లో ఉన్న దురదృష్టం. ఈ రోజు జగనన్న చేస్తున్న పనులు ఈ రాష్ట్ర ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా సభ దృష్టికి తెస్తున్నాను.

అధ్యక్షా, 5 వైద్య కళాశాలలు విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్టణం, నంద్యాల పట్టణాలలో వచ్చాయి. వచ్చే విద్యా సంవత్సరానికి ఈ కాలేజీల్లో అడ్మిషన్లు కూడా చేపట్టబోతున్నాం. డిసెంబర్ నెల నాటికి వీటి నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆయా నగరాల్లో 300కి పైగా పడకల సామర్థ్యం ఉన్న జిల్లా ఆసుపత్రులకు రూ.5 కోట్లు చొప్పున మంజూరు చేశాము. అవే నిధులతో వసతులు కూడా పెంచుతున్నాం. విజయనగరం ఆసుపత్రికి రూ.35 కోట్లు, రాజమండ్రికి రూ.35 కోట్లు, ఏలూరు, నంద్యాలకు రూ.38 కోట్ల చొప్పున కేటాయించి లక్ష్య చదరపు అడుగుల

విస్తీర్ణంలో Pre-Engineered Building (PEB) structure నిర్మాణానికి ఈ నిధులు వాడుతున్నామని ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. ఇందాక మాట్లాడుకున్నట్లుగా ఒక్కొక్క వైద్య కళాశాలకి దాదాపుగా రూ.500 కోట్ల నుంచి రూ.550 కోట్ల వరకు ఖర్చు చేసి వీటి నిర్మాణం చేయబోతున్నామని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అధ్యక్షా, డిసెంబర్ నెలాఖరులోపు 5 వైద్య కళాశాలలు పూర్తిగా కన్‌స్ట్రక్షన్ చేసి అడ్మిషన్స్ కూడా...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్రాస్ టాక్ చేసే వారికి మీరు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. మీరు రిప్లై ఇవ్వండి.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అలాగే సార్.

(మంగళగిరి ఎయిమ్స్‌కి నీళ్ల లేవు, ముందు నీళ్లు ఇవ్వండి అని టిడిపి సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా, ఒక్కొక్క కాలేజీలో 150 సీట్ల చొప్పున ఈ 5 కాలేజీలకు సంబంధించి 750 సీట్లు వచ్చే విధంగా....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): While Government is replying, what is this? రిప్లై అయిన తరువాత మీ సభ్యులను అడగమనండి.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా, ఇప్పటివరకూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2125 ఎంబీబిఎస్ సీట్లు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా వచ్చే ఈ 5 కాలేజీల ద్వారా 750 ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి వస్తున్నాయి. అంటే 30 శాతం సీట్లు అదనంగా రాబోతున్నాయి. సభ్యులు పలాస, ఉద్దానంకు సంబంధించి అడిగారు. ఇది డిసెంబర్, 2022కి పూర్తైపోతుందని తెలియచేస్తున్నాను. సభ్యులు కర్నూలు కేన్సర్ ఆసుపత్రి గురించి అడిగారు. ఇది మార్చి, 2023 నాటికి అందుబాటులోకి వస్తుంది. ప్రతిపక్ష సభ్యులు ఏవేవో ప్రశ్నలు అడిగారు. వాళ్ల ప్రభుత్వంలో ప్రైవేటు వైద్య కళాశాలలను ప్రోత్సహించారు గానీ ప్రభుత్వ కళాశాలలు తేవాలని ఏ మాత్రం

ప్రయత్నం చేయలేదు. అది వాళ్లకు కూడా తెలుసు. కేంద్ర ప్రభుత్వ నిధుల గురించి సభ్యులు అడిగారు. మూడు మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం రూ.195 కోట్ల నిధులు ఇచ్చింది. వాస్తవానికి ఒక్కో కాలేజీకి రూ.500 కోట్ల నుంచి రూ.550 కోట్ల వరకు అవసరమవుతుంది. కానీ వాళ్ల మూడు కాలేజీలకు ఇచ్చింది కేవలం రూ.195 కోట్లు. అది సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, సభ ద్వారా గౌరవ సభ్యులకు విన్నవించుకుంటున్నది ఏమంటే 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో పూర్తయితే మొత్తం 4735 మెడికల్ సీట్లు జగనన్న ప్రభుత్వంలో అందుబాటులోకి రాబోతున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పాత వైద్య కళాశాలలు ఏవైతే ఉన్నాయో వాటిని, వాటి అనుబంధ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు రూ.3820 కోట్లు జగనన్న ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులకు ఒకటే తెలియచేస్తున్నాను. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు. ఆ ఆలోచనే చేయలేదు. ఇప్పుడు వారికి సందేహాలు అవసరం లేదు. జగనన్న ప్రభుత్వంలో కచ్చితంగా ఇవన్నీ మేము చేయబోతున్నాం. జగనన్న ప్రభుత్వంలోనే చేయగలమని తెలియచేసుకుంటున్నాను. ఎలాగో వారు మంచి పనులు చేయరు. మనసుండి మంచి పనులు చేస్తున్న జగనన్న ప్రభుత్వానికైనా వారు సహకరించాలని వాళ్లకు విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ పి.జి.వి.ఆర్.నాయుడు (SRI P.G.V.R.NAIDU)(GANA BABU) (విశాఖపట్నం పశ్చిమం): అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు మంత్రి గారు క్లారిటీ ఇవ్వకుండా మా ప్రభుత్వంలో ఏ పని జరగనట్లుగా చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్‌లో పద్మావతి మెడికల్ కాలేజీ నూతన భవనాల నిర్మాణాలు అయ్యాయో లేదో సభకు వాస్తవాలు చెప్పండి. ఎయిమ్స్ నిర్మాణం ఎవరు చేశారు? మా ప్రభుత్వంలో ఏమీ జరగలేదన్నది కరెక్టు కాదు. విజయవాడలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరిగింది. అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా మంత్రి గారు విమర్శలకు పరిమితం కావడం దురదృష్టకరం.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): అధ్యక్షా, వాళ్ల హయాం గురించి వాళ్లు మాట్లాడుతున్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు చేశారు. వారి హయాంలో ఒక్కటి అది కూడా కేంద్రం ఫోర్స్ చేస్తే తీసుకుని వచ్చారు. మిగతావన్నీ ప్రైవేటు కాలేజీల వాళ్లను ప్రోత్సహించారు. వ్యాపార వర్గాల కోసం బిజినెస్ చేశారు. ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఆలోచించలేదు.

MR.SPEAKER: Question No.1718, Single Supplementary. Deputy Chief Minister for Panchayat Raj Department.

ప్రశ్న నెం.1718 (14) వైఎస్ఆర్ ఆసరా పథకం

సర్వశ్రీ/శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి, మేకతోటి సుచరిత, రెడ్డి శాంతి, విశ్వాసరాయి కళావతి, జొన్నలగడ్డ పద్మావతి, ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం ప్రధాన ఉద్దేశమేమిటి ;

ఆ) 2019 జూన్ నుంచి ఇప్పటివరకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద లబ్ధిపొందిన వ్యక్తుల సంఖ్య ; మరియు

ఇ) వైఎస్ఆర్ ఆసరా పథకం అమలుకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఎంత మొత్తం ఖర్చు చేసిందో ఆ వివరాలేమిటి ?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బూడి ముత్యాల నాయుడు) సమాధానంః

అ) తేది.11.04.2019 నాటికి స్వయం సహాయక బృందాల యొక్క పూర్తి బ్యాంకు రుణ మొత్తాన్ని 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి నాలుగు వాయిదాలలో సంబంధిత సంక్షేమ కార్పోరేషన్ల ద్వారా మహిళా స్వయం సహాయక బృందాల పొదుపు ఖాతాలకు నేరుగా రీయింబర్స్ చేయడమే ఈ పథకం లక్ష్యం. ఎస్‌హెచ్‌జి రుణ మాఫీకి సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం వల్ల నిరుపయోగంగా మారిన స్వయం సహాయక సంఘాలకు ఇది పునరుజ్జీవనం కలిగిస్తుంది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలు రెండింటిలో పేద స్వయం సహాయక బృందాల సభ్యుల యొక్క మెరుగైన జీవన ప్రమాణాలకు దారితీసే సుస్థిర ప్రాతిపదికన, గృహస్థాయిలో మెరుగైన జీవనోపాధి అవకాశాలు, ఆదాయ కల్పన మరియు సంపద సృష్టికి ఈ పథకం సదుపాయం కల్పిస్తుంది.

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 జూన్ నుండి ఇప్పటివరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 78,75,539 మంది లబ్ధిదారులు లబ్ధి పొందడమైనది.

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి శ్రీమతి ఆదిరెడ్డి భవాని మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది. The House is adjourned for Tea Break.

(The House then adjourned at 10.43am)

ఉ.11.20

(తేనీటి విరామానంతరం, సభ ఉదయం గం.11.25ని.లకు తిరిగి ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

GOVERNMENT BILLS

1. THE INDIAN STAMP (ANDHRA PRADESH AMENDMENT) BILL, 2022.

MR. SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps to move the motion for leave to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2022.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు "బాదుడే బాదుడు" మీద షార్ట్ డిస్కషన్‌కి అనుమతి ఇవ్వమని అడిగాము కదా సార్, ఇస్తామన్నారు కదా, ఇవ్వండి అంటూ సభకు అంతరాయం కలిగించారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): No.. no.. decision చెబుతున్నాను. It is rejected.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ సీట్లలో నుంచి లేచి నిలబడి, మా మీద ప్రేమతో అనుమతి ఇవ్వండి సార్ అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రేమా లేదు, పగా లేదు, నాకు ఎవరైనా ఒకటే. Please sit down. No discussion on once rejected subject. No. Please. Prasada Rao garu మీరు బిల్ మూవ్ చెయ్యండి.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, I beg to move:
"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2022."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2022."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు "బాదుడే బాదుడు", "జే బ్రాండ్‌తో పేదల రక్తం తాగుతున్న జగన్", "ఒక్క ఛాన్స్ ఇస్తే ఓటీఎస్‌తో పేదల్ని దోచేసిన జగన్" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ, స్పీకర్ పోడియం వద్ద నిలబడి, "కరెంటు ఛార్జీలు – బాదుడే బాదుడు", "మైనింగ్‌లో – బాదుడే బాదుడు", "ఇంటి పన్ను – బాదుడే బాదుడు", "చెత్త పన్ను – బాదుడే బాదుడు", "ఆర్‌టీసీ ఛార్జీలు – బాదుడే బాదుడు", "సిమెంట్ రేట్లు – బాదుడే బాదుడు", "నిత్యావసర వస్తువుల ధరలు – బాదుడే

బాదుడు", "రిజిస్ట్రేషన్ ఛార్జీలు – బాదుడే బాదుడు", "ఇసుక రేట్లు – బాదుడే బాదుడు", "లిక్కర్ రేట్లు – బాదుడే బాదుడు" అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించారు).

ఉ.11.30

2. **THE ANDHRA PRADESH LAND TITLING BILL, 2020. (L.A.BILL NO.32 OF 2020).**

(అప్పటికే పోడియం వద్ద నున్న ప్రతిపక్ష పార్టీ నేతలు ఇసుక రేట్లు బాదుడే –బాదుడు, కరెంటు ఛార్జీలు బాదుడే –బాదుడు, ఆర్టీసి ఛార్జీలు బాదుడే–బాదుడు, లిక్కర్ రేట్లు బాదుడే–బాదుడు, చెత్త పన్ను బాదుడే–బాదుడు, ఎరువుల ధరలు బాదుడే–బాదుడు, పేద వారిపై ఓటీఎస్ బాదుడే–బాదుడు, కందిపప్పు, వంటనూనె బాదుడే–బాదుడు, ఫీజులు బాదుడే–బాదుడు, ఆక్వా రైతుపై బాదుడే–బాదుడు అని నిరంతరాయంగా నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps to move the motion for leave to withdraw the Andhra Pradesh Land Titling Bill, 2020.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, I beg to move:

"That leave be granted to withdraw the Andhra Pradesh Land Titling Bill, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to withdraw the Andhra Pradesh Land Titling Bill, 2020."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Withdrawn.

(Interruptions continued)

3. **THE ANDHRA PRADESH UNIVERSITIES ACTS (AMENDMENT) BILL, 2022.**

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps on behalf of the Minister for Education to move the motion for leave to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2022.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, on behalf of the Minister for Education, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2022."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2022."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

(Interruptions continued)

4. **THE RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES (AMENDMENT) BILL, 2022.**

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps on behalf of the Minister for Education to move the motion for leave to introduce the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2022.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, on behalf of the Minister for Education, I beg to move:

"That leave be granted to introduce the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2022."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2022."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

(Interruptions continued)

5. THE ANDHRA PRADESH PANCHAYAT RAJ (AMENDMENT) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Panchayat Raj & Rural Development) to move the motion for taking into consideration the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022.

SRI BUDI MUTYALA NAIDU (DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

(Interruptions continued)

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Panchayat Raj & Rural Development) to move the motion for passing the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022.

SRI BUDI MUTYALA NAIDU (DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022 be passed."

(Interruptions continued)

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

(Interruptions continued)

6. THE ANDHRA PRADESH ROAD DEVELOPMENT CORPORATION (AMENDMENT) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Minister for Roads and Buildings to move the motion for taking into consideration the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022.

SRI DADISETTI RAMALINGESWARA RAO (MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

‘Ayes’ have it, ‘Ayes’ have it,

“The motion is carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill”.

MR.SPEAKER: I shall now request the Minister for Roads and Buildings to move the motion for passing the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022.

SRI DADISETTI RAMALINGESWARA RAO (MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, I beg to move:

“That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022 be passed.”

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022 be passed.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Passed.

(Interruptions continued)

7. **THE ANDHRA PRADESH CIVIL SERVICES (DISCIPLINARY PROCEEDINGS TRIBUNAL) (REPEAL) BILL, 2022.**

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture and Cooperation, Marketing, Food Processing on behalf of the Chief Minister to move the motion for taking into consideration the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) (Repeal) Bill, 2022.

SRI KAKANI GOVARDHAN REDDY (AGRICULTURE AND COOPERATION, MARKETING, FOOD PROCESSING): Sir, on behalf of the Chief Minister, I beg to move:

“That the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) (Repeal) Bill, 2022 be taken into consideration.”

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) (Repeal) Bill, 2022 be taken into consideration.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

(Interruptions continued)

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

“The motion is carried and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill”.

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture and Cooperation, Marketing, Food Processing on behalf of the Chief Minister to move the motion for passing the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) (Repeal) Bill, 2022.

SRI KAKANI GOVARDHAN REDDY (AGRICULTURE AND COOPERATION, MARKETING, FOOD PROCESSING): Sir, on behalf of the Chief Minister, I beg to move:

“That the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) (Repeal) Bill, 2022 be passed.”

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) (Repeal) Bill, 2022 be passed.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Passed.

(Interruptions continued)

8. THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS (AMENDMENT) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture and Cooperation, Marketing, Food Processing to move the motion for taking into consideration the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

SRI KAKANI GOVARDHAN REDDY (AGRICULTURE AND COOPERATION, MARKETING, FOOD PROCESSING): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Agriculture and Cooperation, Marketing, Food Processing to move the motion for passing the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022.

SRI KAKANI GOVARDHAN REDDY (AGRICULTURE AND COOPERATION, MARKETING, FOOD PROCESSING): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2022 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

(Interruptions continued)

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

"I am to announce to the House that under Rule 220(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I further extend the time for a period of three (3) months to submit report of the House Committee on "Unlawful interception of Communications, Data theft and Illegal transmission, causing infringement of Citizens' Rights during the period 2016-2019".

MR.SPEAKER: Now, short discussion on "Industrial Development, Investments – Financial growth in the State".

ఉ.11.40

(అప్పటికే పోడియం వద్ద నున్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు "ఆర్టీసీ ఛార్జీలు బాదుడే బాదుడు, ఎరువుల ధరలు బాదుడే బాదుడు, ఇసుక ధరలు బాదుడే బాదుడు, కరెంటు ధరలు బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు" అని నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT AND TRAINING): అధ్యక్షా, ప్రతిరోజూ పొద్దున వాయిదా తీర్మానాలతో రావడం, తరవాత సభను డిస్టర్బ్ చేయడం వాళ్లకు ఆనవాయితీగా మారింది. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. చర్చ జరిగిన తరవాత దీని మీద ఎన్నో నిర్ణయాలు తీసుకునే అవసరం ఉంది. దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టాలని కోరుతున్నాను. ఒకవేళ వాళ్లకు ఈ చర్చలో పార్టిసిపేట్ చేయాలన్న

ఆలోచన లేకపోతే వాళ్లు దయచేసి సభను వదిలిపెట్టి వెళ్లిపోవచ్చు. ప్రతి రోజూ సభను డిస్టర్బ్ చేయడం కరెక్టు కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ప్లీజ్ కూర్చోండి. I am repeatedly requesting you, please resume your seats.

(నినాదాల కొనసాగింపు)

దయచేసి కూర్చోవాలి.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) (రాయచోటి): అధ్యక్షా, వాళ్లు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న గొడవని మనకు తెలుస్తోంది. ముఖ్యమైన అంశం చర్చకు తీసుకుని రావాలని అనుకున్నప్పుడల్లా ప్రతి రోజూ సంప్రదాయాలకు విరుద్ధంగా, ఒక ఫార్మాట్‌లో ఇవ్వాలని తెలిసి కూడా వాళ్లు ఆ విధంగా చేస్తున్నారు. ఈ రోజు ధరల గురించి మాట్లాడే అర్హత వారికి లేదు. కరోనా లాంటి మహమ్మారి వచ్చి ప్రపంచ వ్యాప్తంగా ఇన్‌ఫ్లేషన్ ఉందని తెలిసి కూడా వాళ్లు మాట్లాడుతున్నారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ధరలు, మరొక రాష్ట్రంలో తక్కువ ధరలున్నాయని ఎక్కడైనా చూపించమనండి. మన రాష్ట్రంలో ఎంత ధరలున్నాయో బెంగళూరులో కూడా అంతే ధరలున్నాయి. ముంబైకి వెళితే కూడా అంతే ధరలున్నాయి. భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఇన్‌ఫ్లేషన్ గురించి వారికి అంతా తెలుసు. అయినా ఈ ప్రభుత్వం ఎక్కడా ఇబ్బంది కలిగించకుండా, ఎక్కడికక్కడ కంట్రోల్ చేసిన విషయం కూడా వారికి తెలుసు. కానీ వారు రాజకీయంగా మాట్లాడుతున్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు కేంద్ర ప్రభుత్వం ద్వారా పెరుగుతున్నాయని తెలిసి కూడా వాళ్లు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని పెట్రోల్ ధరలు ఎందుకు పెంచుతున్నారని అడిగే ధైర్యం వారికి లేదు. మరలా కేంద్ర ప్రభుత్వంతో పొత్తుకు ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ల అజెండా ఏమిటంటే ఈ విధంగా గొడవలు చేయడం, మీద్వారా సస్పెండ్ అయి అరుస్తూ బయటకు వెళ్లి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, తిరిగి ప్రభుత్వం పైనే బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారు. వాళ్లు చేస్తున్న సాంప్రదాయాలపై మీరు కచ్చితంగా అడ్డుకట్ట వేయాలి, దీనికి శాశ్వతంగా ఒక సొల్యూషన్ ఇవ్వాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. మీరు ఒక రెడ్‌లైన్ పెట్టారు. ఆ రెడ్‌లైన్‌ని ఏ మాత్రం ఖాతరు చేయకుండా వాళ్లు ప్రతినిత్యం ఈ విధంగా చేయడమనేది సరైనది కాదు. స్పీకర్ సార్, మీరు ఏవైతే నిబంధనలు పెట్టారో ఆ నిబంధనల ప్రకారం వారు పోడియం పైకి వస్తే ఆటోమేటిక్ సస్పెన్షన్ చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. వాళ్లు ప్రతి రోజూ ఉద్దేశపూర్వకంగా

చేస్తున్నారు కాబట్టి దీనికి ఒక సొల్యూషన్ ఉండాలి. రెడ్‌లైన్ క్రాస్ చేస్తే ఆటోమేటిక్‌గా సస్పెండ్ అయ్యేలా ఆదేశాలిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

(నినాదాల కొనసాగింపు –అంతరాయం)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT AND TRAINING): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు చాలా కూలంకషంగా వివరించారు. ఏవైతే నిత్యావసర వస్తువులున్నాయో, ఆ వస్తువుల ధరలు ఏ రాష్ట్రంలో ఏ విధంగా ఉన్నాయి, ఏ నగరంలో ఏ విధంగా ఉన్నాయో కూడా చెప్పడం జరిగింది. కేవలం రాజకీయం చేయాలనే ఉద్దేశం తప్ప ఈ సభ ద్వారా చట్టాలు చేయాలనే ఆలోచనే వాళ్లకు లేదు. ఈ సభ ద్వారా, టీవీల ద్వారా రాజకీయం చేయాలని వాళ్లు ఆలోచన చేస్తున్నారు. ఈ రోజు చాలా ముఖ్యమైన డిబేట్ ఉంది. వాళ్లు పోడియం దగ్గర నవ్వుకుంటూ, ఆడుకుంటూ.... అధ్యక్షా, ఒకసారి చూడండి. నవ్వుకుంటూ, ఆడుకుంటూ, వెకిలిస్తూ వాళ్లు చేస్తున్న నిరసన చూడండి.

MR. SPEAKER: Minister garu, please move the motion.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS, COMMERCIAL TAXES): Sir, with your permission, I beg to move:

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 16th September, 2022".

1) Sri Bendalam Ashok
2) Sri Kinjarapu Atchannaidu
3) Smt. Adireddy Bhavani
4) Sri Gorantla Butchaiah Chowdary
5) Sri Nimmakayala China Rajappa
6) Sri P.G.V.R.Naidu (Gana Babu)
7) Sri Vegulla Jogeswara Rao
8) Sri Payyavula Keshav
9) Sri Gottipati Ravi Kumar (Bujji)
10) Sri Velagapudi Ramakrishna Babu
11) Dr. Nimmala Rama Naidu
12) Sri Mantena Ramaraju
13) Sri Yeluri Sambasiva Rao
14) Sri Anagani Satya Prasad
15) Dr. Dola Sri Bala Veeranjaneya Swamy

MR.SPEAKER: Motion moved. Now, the question is.

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 16th September, 2022".

1) Sri Bendalam Ashok
2) Sri Kinjarapu Atchannaidu
3) Smt. Adireddy Bhavani
4) Sri Gorantla Butchaiah Chowdary
5) Sri Nimmakayala China Rajappa
6) Sri P.G.V.R.Naidu (Gana Babu)
7) Sri Vegulla Jogeswara Rao
8) Sri Payyavula Keshav
9) Sri Gottipati Ravi Kumar (Bujji)
10) Sri Velagapudi Ramakrishna Babu
11) Dr. Nimmala Rama Naidu
12) Sri Mantena Ramaraju
13) Sri Yeluri Sambasiva Rao
14) Sri Anagani Satya Prasad
15) Dr. Dola Sri Bala Veeranjaneya Swamy

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Members are suspended from the service of the House for today i.e. 16th September, 2022.

(మమ్మల్ని ఎందుకు సస్పెండ్ చేశారు అని సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభను పాండమోనియమ్ చేసినందుకు, మీకు ప్రతిరోజూ ఇదొక అలవాటుగా మారినందుకు, మీ దుష్ప్రవర్తనకు సస్పెండ్ చేశాను. మీకు ప్రతి రోజూ ఇదొక వ్యాపకమా? ఇంత కంటే మీకు వేరే వ్యాపకం లేదా?

(మార్షల్స్‌తో టిడిపి సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ మీ ఐడీ కార్డు ఏది అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సస్పెండ్ కాబడ్డ సభ్యులందర్నీ తీసుకెళ్లండి. ఐడీ కార్డు లేదు. పీడీ కార్డు లేదు. దయచేసి బయటకు వెళ్లండి.

(సస్పెండ్ కాబడ్డ తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ సభ నుంచి బయటకి వెళ్లారు)

ఉ.11.50

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈరోజు చాలా ముఖ్యమైన బిల్లులు సభలో ఇంట్రడ్యూస్ చేశాం. ఏయే బిల్లులు ఇంట్రడ్యూస్ అవుతున్నాయో కూడా తెలియని పరిస్థితిలో సభను ప్రతిపక్ష సభ్యులు pandemonium చేశారు. It's a very bad practice. ఎట్టి పరిస్థితుల్లో కూడా ముమ్మందు అలా జరగకూడదు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. సభలో అటువంటి పరిస్థితి తలెత్తకూడదు.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): సస్పెండ్ చేయండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చేశాం. వాళ్లు కూడా ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు అనే దృక్పథంతో సభ వాళ్లను గౌరవిస్తుంది. వాళ్లు దాన్ని habitual practice గా చేసుకుంటున్నారు. Every day వాళ్లు సభకు వచ్చి స్పీకర్ స్థానం దగ్గర pandemonium చేస్తున్నారు. వాళ్ల వల్ల ఎంతో మంది గౌరవసభ్యుల హక్కులు హరించబడుతున్నాయి. సభలో వాళ్లేనా సభ్యులుగా ఉండేది? వాళ్ల లాగే ప్రజలచేత ఎన్నుకోబడిన గౌరవ ప్రజాప్రతినిధులు ఇంకా ఉన్నారు. రేపొద్దున వారి, వారి నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలకు చెప్పుకోవాలి కదా! వాళ్లు అనుసరించిన పద్ధతిని, వ్యవహరించిన తీరును శాసనసభ స్పీకర్‌గా నేను తీవ్రంగా గర్హిస్తున్నాను. అది మంచి పద్ధతి కాదు. ఈ సభ ద్వారా ప్రజలను కూడా గమనించమని రాష్ట్ర ప్రజానీకానికి అప్పీల్ చేస్తున్నాను. అలాంటి దుష్ట ప్రవర్తన కల్గిన వ్యక్తులను సభ నుంచి సస్పెండ్ చేశాం. ఇక ముందైనా వాళ్ల తీరు, ప్రవర్తన మారుతుందని ఆశిస్తున్నాను. అలా కానప్పుడు దయచేసి లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు must find out a solution. ప్రతి రోజు ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన అలాగే ఉంటే, it's not correct. వాళ్ల ప్రవర్తనకు నేను చాలా బాధ పడుతున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT AND TRAINING): అధ్యక్షా, కచ్చితంగా solution కనుగొందాం. మీరు చాలా ఓపికతో సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను డీల్ చేస్తున్నారు. మేం ప్రతి రోజు గమనిస్తున్నాం. క్వశ్చన్ అవర్‌లో వాళ్లు సభలోకి రావడం, సభలోకి వచ్చిన తరవాత వాళ్లకు సంబంధించిన క్వశ్చన్ చర్చకు వచ్చినప్పుడు కూడా వాళ్లు గొడవ చేయడం, pandemonium చేయడం నిత్యం పరిపాటిగా పెట్టుకున్నారు. అదే కాకుండా సభాపతి స్థానం దగ్గరకు చేరి కూడా నవ్వుకుంటూ, వెకిలి చేష్టలు చేస్తూ, జోకులు వేసుకుంటూ అర్థం పర్థం లేని ప్రవర్తనతో గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తిస్తున్నారు. సస్పెండ్ చేసినాక కూడా గౌరవసభ్యుల దగ్గరకు మార్షల్స్ వచ్చి పదే పదే రిక్వెస్ట్

చేస్తున్నప్పటికీ బయటకు వెళ్లకుండా మీకు ఐ.డి. కార్డు ఉందా అని వాళ్లను ప్రశ్నించడం, స్పీకర్ గారి స్థానం దగ్గర ఉండి podiumను కొట్టడం జరిగింది. వాళ్లది పద్ధతైన ప్రవర్తన కానే కాదు. కచ్చితంగా నేను విప్‌లతో మాట్లాడి, ఈ అంశాన్ని Leader of the House దృష్టికి కూడా తీసుకువెళ్లి ఏదో ఒక నిర్ణయమైతే తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభ్యులు సస్పెండ్ అయినప్పుడు మార్షల్స్ బ్యాడ్జీలు కట్టుకునే హౌస్‌లోకి వచ్చారు. They are Marshals. మార్షల్స్ కానటువంటి వాళ్లు హౌస్‌లోకి ఎలా వస్తారు? ఆ మాత్రం ఆలోచన కూడా ప్రతిపక్ష సభ్యులకు లేకపోతే ఎట్లా? ప్రతిపక్ష సభ్యులు సంస్కారం లేకుండా సభలో ప్రవర్తిస్తున్నారు. వాళ్ల ఇష్టమొచ్చినట్టుగా పేరుతో పిలుస్తారు. సభ అంటే ఏమిటి? సభకు ఇవ్వాల్సిన గౌరవం ఏమిటి? సభలో సభ్యుల ప్రవర్తనకు సంబంధించి కొన్ని పద్ధతులున్నాయి. సభలో ఆరు తరాలుగా శాసనసభ్యుడిగా ఉన్న నేను ఇలాంటి ప్రాక్టిసెస్‌ను చూస్తే బాధగా ఉంటోంది. దయచేసి మీరు ఏదో ఒకటి find out చేయాలి, మీరు చైర్‌కు సజెస్ట్ చేయండి. కచ్చితంగా I will act upon that.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT AND TRAINING): కచ్చితంగా ఆ దిశగా ప్రయత్నిస్తాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : Thank you. Now short discussion on Industries...... పార్థసారథి గారూ....

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHY)(పెనమలూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఇండస్ట్రీస్ మీద, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మా నాయకుడికి, మీకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 2019లో జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా ఆయన పరిపాలన కత్తి మీద సాములాగానే జరుగుతున్న విషయం మనందరికీ తెలిసిందే. ఎందుకంటే ఒక పక్కన కరోనా పరిస్థితి, ఇంకోపక్క అప్పుల ఊబిలో ఈ రాష్ట్రాన్ని వదిలివేసి పోయిన గత ప్రభుత్వం. అయినప్పటికీ ముఖ్యమంత్రి గారు ఏ మాత్రం తడబడకుండా, ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కల్గకుండా ప్రజలకు తానిచ్చిన హామీలను వదిలివేయాలనే ఆలోచన చేయకుండా పరిపాలన చేస్తున్న విషయాన్ని మనం చూస్తున్నాం. ముఖ్యమంత్రి గారు రాష్ట్రాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పడుతున్న తాపత్రయం భగవంతుడు, ప్రజల ఆశీర్వాదం మూలంగా ఈ రోజు రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పడంలో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిల్పినందుకు గాను మనమందరం గర్వించాలి. బహుశా రాష్ట్ర

పారిశ్రామిక పరిస్థితి గురించి చర్చించడానికి ధైర్యం లేక తెలుగుదేశం పార్టీ సభ్యులు ముందే ప్యాక్ చేసుకుని సభ నుంచి పారిపోయారు. ఎందుకంటే రాష్ట్రాన్ని ఏ విధంగా చంద్రబాబు నాయుడు గారు మోసం చేసింది, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా రాష్ట్రం మోసపోయిందనే విషయం ప్రజలందరికీ తెలుసు. వాళ్లేదో "బాదుడే బాదుడు" అని సభలో నినాదాలు చేసి పోయారు. ఒక సంవత్సరం ఆరు నెలలు ఆగితే ప్రజలు వాళ్ల వీపులు, పిర్రలు పగలగొట్టే పరిస్థితి వస్తుంది. అందులో అనుమానమేమి లేదు. గ్యారెంటీగా అది జరుగుతుంది.

అధ్యక్షా, గత మూడు సంవత్సరాల కాలం నుంచి కూడా ప్రతిపక్షం కేవలం రాష్ట్ర ఇమేజ్‌ను పాడు చేయడం కోసం, దిగజార్చడం కోసం, రాష్ట్ర ఇమేజ్ మీద విషం చిమ్ముతూ పనిచేసింది తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం బాధ్యత కల్గిన ప్రతిపక్షంగా, బాధ్యత కల్గిన ప్రతిపక్ష నాయకుడిగా ఎక్కడా పనిచేయలేదు. చంద్రబాబు నాయుడు గారి తీరును గత మూడు సంవత్సరాలుగా మనం చూస్తున్నాం. బహుశా భగవంతుడి ఆశీర్వాదంతో రాష్ట్రానికి అంతా మంచే జరుగుతుంది. రాష్ట్రం శ్రీలంక మాదిరి అయిపోతుంది, రాష్ట్రం అధోగతి పాలవుతుందని ప్రతిపక్ష నాయకులు విష ప్రచారం చేస్తున్నారు. నేను ఈమధ్య హైదరాబాద్‌కు వెళ్లినప్పుడు ఒక రోజు మార్నింగ్ వాక్‌కు వెళ్లాను. ఎవరో ఒకరు నన్ను చూసి ఏమండి, మీరు పొలిటీషియనా అని అడిగారు. అవునండి అని నేను చెప్పగా, మీరు పార్థసారథి గారు కదా అని ఆయన రిప్లై ఇస్తూ, వెంటనే మన రాష్ట్రం ఏమైపోతుందండి అని చాలా బాధతో ఆయనేదో మాట్లాడారు. ఆ సందర్భంగా నేను ఆయన్ను కూర్చోబెట్టి వివరంగా చెప్పాను. అంటే అందుకు గల కారణమేమిటి? గత మూడు సంవత్సరాలుగా ప్రతిపక్షం రాష్ట్రం మీద విషం చిమ్ముతూ, రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందనే భ్రమలో తన ఎల్లో మీడియా ద్వారా, తనకున్న ప్రచార ఆర్భాటాల ద్వారా దేశం మొత్తంలో రాష్ట్ర పరువును దిగజార్చడం కోసం ప్రచారం చేయడం శోచనీయం. రాష్ట్రానికి పట్టిన దరిద్రమే రాష్ట్ర ప్రతిపక్షనాయకుడు అని చెప్పక తప్పదు. మొన్న 10వ తారీఖున ఒక ప్రకటన వచ్చింది. ఆరు నెలల కాలంలో దేశంలో రూ.1,71,000.00 కోట్లు పెట్టుబడుల క్రింద వస్తే, దాంట్లో దాదాపు రూ.41,000.00 కోట్లు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టారు? ఇదేదో పేపర్ల మీద చంద్రబాబు నాయుడు గారి లాగా ఇంతకు ముందు కోటు, ప్యాంటు అద్దెకిచ్చి ఒక డేరాలో మీటింగ్ పెట్టి ఒప్పందం క్రింద సంతకాలు చేసినట్టుగా కాదు. ఇవన్నీ real happening investments. రూ.41,000.00 కోట్లు అంటే nearly 25% of the investments. దేశంలో జరిగిన ఇన్వెస్ట్‌మెంట్స్‌లో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే వచ్చాయంటే ఆ ఘనత జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన సామర్థ్యం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన గొప్పతనం వల్లే సాధ్యపడిందని చెబుతున్నాను. ఇంతకు ముందు కూడా ఒక అభిప్రాయం ప్రతి ఒక్కరికీ ఉండేది. ఏదో చంద్రబాబు

నాయుడు గారి ముఖం చూసో, చంద్రబాబు నాయుడు గారి పరిపాలన చూసో లేదా చంద్రబాబు నాయుడు గారి ఇమేజ్‌ను చూసి రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని వాళ్లు ప్రచారం చేసుకుంటారు. కానీ పెట్టుబడులు అంటే కేవలం పెట్టుబడిదారుడికి లాభం, పెట్టుబడిదారుడికి అనుకూలమైన వాతావరణం, పెట్టుబడిదారుడికి ఎక్కడైతే ప్రభుత్వ సహకారం ఉంటుందో అక్కడే వస్తాయనేది వాస్తవం. వాస్తవ ఆధారంగానే జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన, ప్రభుత్వం చేస్తోన్న నిష్పక్షపాతమైన పరిపాలన మూలంగానే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం సాధ్యపడిందని చెప్పుకోక తప్పదు.

అధ్యక్షా, ఇంతకు ముందు అందరూ చాలా గొప్పగా చెప్పుకునేవాళ్లు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సింగపూర్ గురించి గత ప్రభుత్వ హయాంలో పదే పదే ఉటంకించేవాళ్లు. గతంలో సత్రం చౌల్ట్రీ ల్యాండ్స్ మద్రాసులో అమ్మేస్తే మేమంతా కమిటీగా అక్కడకి వెళ్లాం. సదావర్తి భూముల విషయంలో కమిటీ ఏర్పాటైన కారణంగా మేమంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ధర్మాన ప్రసాదరావు గారి నేతృత్వంలో మద్రాసుకు వెళ్లాం. అక్కడకు వెళ్లితే రోడ్ల మీద వెళ్లే వాళ్లు మాట్లాడుతూ, ఏమిటండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సింగపూర్‌లాగా అయిపోతుందంట కదా అని అడిగారు. అప్పుడు మాకు నవ్వాలో, ఏడవాలో అర్థం కాలేదు. మీరొచ్చి ఒకసారి చూడండి మీకే అర్థమవుతుంది. రాష్ట్రం సింగపూర్ లాగా అవుతుందో, వల్లకాడులాగా మారుతుందో చూడవచ్చని మేము చెప్పాం.

మ.12.00

అధ్యక్షా, అమరావతి రాజధానిని డిజైన్ చేయడం కోసం గత ప్రభుత్వం Maki అనే ఒక జపనీస్ సంస్థకు పనులను అప్పగించడం జరిగిందని మనందరికీ తెలుసు. గత ప్రభుత్వం టెండర్ల ద్వారా ఆ సంస్థను ఎంపిక చేసిన తర్వాత వాణిజ్య ప్రపంచంలో మన ఆంధ్రప్రదేశ్ పేరు ప్రతిష్టలు దిగజార్చే విధంగా ఎలా చేశారో Maki సంస్థ చైర్మన్ ఫుమిహికొ ఒక లేఖను కూడా వ్రాయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే బీహార్ చాలా బెటర్ అని, ఆంధ్రప్రదేశ్‌లో వారికి వింత అనుభవాలు ఎదురయ్యాయని, సీఆర్డీఏను స్వతంత్రంగా పనిచేయనివ్వరని, రాజకీయ జోక్యం ఎక్కువగా ఉందని, అంతా గోప్యంగా ఉంటుందని, ease of doing business అనేది కేవలం ప్రచారం మాత్రమే అని ఆయన వ్రాసిన లేఖలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ సంస్థ వ్రాసిన లెటర్ కాపీని కూడా మీకు పంపిస్తాను. ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ దోచుకున్నారు తప్ప ఏ రకంగానూ గత ప్రభుత్వం అభివృద్ధి చేయలేదనేది వాస్తవం.

అధ్యక్షా, ప్రతిపక్షం వారు సభలో ఉండి ఉంటే వారికి కూడా ease of doing business విషయంలో అవార్డు వచ్చిందని చెప్పేవారు. 2018-19 సంవత్సరంలో ease of doing business

విషయంలో వచ్చిన ర్యాంకింగ్‌కు 2020-2021 సంవత్సరంలో వచ్చిన ర్యాంకింగ్‌కు చాలా తేడా ఉంది. 2018-19వ సంవత్సరంలో ఈ అవార్డుల ఎంపిక విషయంలో ఎక్కడా random verification గానీ లేదా కొన్ని parameters లేకుండా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన నివేదిక ఆధారంగానే ర్యాంకింగ్ ఇచ్చేవారు. మన చంద్రబాబు నాయుడు గారు ఇచ్చే నివేదికలు ఏ విధంగా ఉంటాయో నాకంటే మీకు బాగా తెలుసు. ఆ నివేదికల ఆధారంగా మన రాష్ట్రానికి ease of doing businessలో ఆనాడు నంబర్ వన్ స్థానం వచ్చి ఉండవచ్చు. కానీ, నేడు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ease of doing businessలో నంబర్ వన్ స్థానం పొందిందంటే కేంద్ర ప్రభుత్వం frame చేసిన parameters అన్నీ మనం కూడా అమలు చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): Sorry for the interruption. మీరు నేను సాక్ష్యమని చెప్పారు. ఆ విధంగా అయితే గతంలో జరిగిన చాలా విషయాలు చెప్పవలసి వస్తుంది. వాటిని నేను అధ్యక్ష స్థానం నుంచి చెప్పలేను.

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHY): అధ్యక్షా, నేను వాస్తవాలు చెబుతున్నాను. అధికారంలో ఉన్న 5 సంవత్సరాలు రాష్ట్ర ప్రజలను వారు ఏ విధంగా మభ్యపెట్టి మోసం చేశారో చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. గత రెండు సంవత్సరాల్లో మన రాష్ట్రం నంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకుంది. ప్రపంచంలో అందరూ గుజరాత్ మోడల్, గుజరాత్ మోడల్ అని చెప్పుకుంటారు. కానీ, నేడు దేశమంతా ఆంధ్రప్రదేశ్ మోడల్, జగన్మోహన్ రెడ్డి మోడల్ అని మనవైపు చూడవలసిన పరిస్థితి మన ప్రభుత్వం తీసుకొచ్చింది.

అధ్యక్షా, ప్రజలు ఎదుర్కొంటున్న 500 రకాల సమస్యలను పరిష్కరించడం కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తోందని మీద్వారా మనవి చేస్తున్నాను. మనం అందించే విద్య, వైద్యం, సంక్షేమ పథకాల వల్ల ఈ రాష్ట్రంలో జీవించడం చాలా తేలికనే భావన కూడా కల్పించే విధంగా మన ప్రభుత్వం పనిచేయడం జరుగుతోంది. DPIIT (Dept. for Promotion of Industry and Internal Trade)నివేదిక ప్రకారం 2022 జనవరి నుంచి జూలై వరకూ రూ.1,71,285కోట్ల పెట్టుబడులు దేశం మొత్తం మీద వస్తే, మన రాష్ట్రంలో రూ.40,361కోట్లు అంటే దాదాపు 25శాతం వాటాను మనం సాధించాము. 2019-2022 సంవత్సరాల మధ్య 99 భారీ పరిశ్రమలు, సుమారు 36వేల MSME పరిశ్రమలు మన రాష్ట్రంలో స్థాపించబడ్డాయి. భ్రమరావతి మాదిరిగా ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు అరచేతిలో స్వర్గం చూపించాడు. ఆయన పరిపాలనలో పెట్టుబడులు ఎంత వచ్చాయో నాకు తెలియదు గానీ, ఆయన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలకు పబ్లిసిటీ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

ఆయన ఒక టెంట్ వేయించి, కోటు, ప్యాంటు అద్దెకు ఇచ్చి partnership summits అని ఏర్పాటు చేసేవాడు. ఆ summits కోసం ఎన్ని నిధులు ఆయన ఖర్చు చేయడం జరిగిందో కూడా తెలియదు.

అధ్యక్షా, ఆయన విదేశీయానం కోసం కూడా ఎన్ని నిధులు ఖర్చు చేశాడో తెలియదు. దినపత్రికలో ఆనాడు చూస్తే రూ.16లక్షల కోట్లకు ఎంఒయు కుదుర్చుకోవడం జరిగిందని చెప్పేవారు. దేశం మొత్తం మీద చూసుకున్నా అన్ని కోట్ల పెట్టుబడులు వస్తాయో, లేదో నాకు తెలియదు. ఆనాడు వారి ఐటి శాఖ మంత్రి చాలాసార్లు స్టేట్‌మెంట్లు ఇచ్చేవాడు. ఐటి సెక్టార్‌లో 5లక్షల ఉద్యోగాలు, ఎలక్ట్రానిక్స్ రంగంలో 4లక్షల ఉద్యోగాలు, మొత్తం 9లక్షల ఉద్యోగాలిస్తామని ఆనాడు వారు ప్రచారం చేశారు. జనవరి, 2017వ సంవత్సరంలో 665 ఎంఒయులు కుదుర్చుకున్నామని, 23.34 లక్షల ఉద్యోగాలు వస్తాయని ఆనాడు వారు చెప్పారు. జనవరి, 2018-19వ సంవత్సరంలో లక్ష కోట్లకు ఎంఒయులు కుదుర్చుకున్నామని, 6లక్షల ఉద్యోగాలు వస్తాయని కూడా వారు చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్న ఆ 5 సంవత్సరాల్లో 50లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులను, ఈ రాష్ట్ర ప్రజలను నిట్టనిలువునా ముంచేశారు. వారి హయాంలో ఈ రాష్ట్రం ఇమేజ్‌ను ఎంత దిగజార్చారో ఈ రాష్ట్ర ప్రజలకు అర్థం కావాలంటే వాటన్నింటినీ ఒకసారి వెలికితీయాలి.

అధ్యక్షా, నేడు ప్రతిపక్షం చేసే దుష్ప్రచారం చూసి అభివృద్ధి సరిగా జరగడం లేదేమోనన్న అనుమానాలు సభలో కూర్చున్న అధికార పార్టీ సభ్యుల్లో కూడా ఉన్నాయి. సభ్యులకే ఎంతో కొంత అనుమానముంటే, ప్రజలు ఇంకెంత అనుమానపడుతున్నారో మనం అర్థం చేసుకోవలసిన అవసరముంది. వారు అధికారంలో ఉన్న 5 సంవత్సరాల్లో మొత్తం రూ.16లక్షల కోట్లకు సంబంధించి ఎంఒయులు కుదుర్చుకుంటే కేవలం రూ.59,968కోట్ల పెట్టుబడులు మాత్రమే మన రాష్ట్రానికి వచ్చాయి. మన ప్రభుత్వంలో గత 3 సంవత్సరాల్లో 2019వ సంవత్సరంలో రూ.18076కోట్లు, 2020వ సంవత్సరంలో రూ.13032కోట్లు కలిపి ఇప్పటివరకూ సుమారు రూ.80వేలకోట్ల పెట్టుబడులు మన రాష్ట్రానికి వచ్చాయి. అంతేగాక, దాదాపు లక్షన్నర మందికి ఉద్యోగావకాశాలు లభించాయని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు లేదా ఆంధ్రజ్యోతిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు ఎందుకు తిట్టుకుంటారని చాలామంది అనుకుంటారు. ఎందుకంటే వారు విషం చిమ్ముతున్నారు. ఎవరైనా సరే రాజకీయ నాయకులు అధికారంలో ఉండాలని, పత్రికల వారు వారి వ్యాపారాలు బాగా జరగాలని కోరుకోవడం మంచిదే. కానీ, వారి వ్యాపారం కోసం, వారి అధికారం కోసం ఒక రాష్ట్రాన్ని నాశనం చేయడం అనేది చాలా దుర్మార్గమని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నుంచి కియా పరిశ్రమ తరలిపోతోందని, పారిశ్రామిక వేత్తలు ఇక్కడ నుంచి పారిపోతున్నారని, ఈ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఎవరూ ముందుకు రావడం లేదని కొన్ని పత్రికల్లో అసత్యాలు ప్రచురించడం మనం చూశాము. ఆ వార్తలు నిజమైతే గత మూడు సంవత్సరాల్లో దాదాపు రూ.80వేలకోట్ల పెట్టుబడులు ఏ విధంగా మన రాష్ట్రానికి వచ్చాయి? గతంలో ఎంతో ప్రచారం చేసి తెలుగుదేశం ప్రభుత్వం 5 సంవత్సరాల్లో కేవలం రూ.59వేలకోట్ల పెట్టుబడులు తీసుకువస్తే, గత 3 సంవత్సరాల్లో రూ.80వేలకోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయో రాష్ట్ర ప్రజలంతా ఒకసారి అర్థం చేసుకోవాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, జూన్, 2019 నుంచి ఆగస్టు, 2022 వరకూ దాదాపు 35,300 భారీ మరియు చిన్నతరహా పరిశ్రమలు ఈ రాష్ట్రంలో స్థాపించబడ్డాయి. అంతేగాక, 2,73,915 మందికి ఉద్యోగావకాశాలను కూడా మన రాష్ట్రంలో కల్పించాము. రూ.39,655కోట్ల పెట్టుబడితో 55 ప్రాజెక్టులు మన రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్నాయి. ఐదారు నెలల్లో వారు ఉత్పత్తిని కూడా ప్రారంభిస్తారు. ఆ తర్వాత మరో 80వేల మందికి ఉద్యోగావకాశాలు కూడా కల్పించడం జరుగుతుంది. అంతేగాక, మన రాష్ట్రంలో రూ.91,129కోట్ల విలువ చేసే 10 ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయి. ఇప్పటికే ఆ పరిశ్రమలకు శంకుస్థాపన చేసి వాటి నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి. మరో సంవత్సరం లేదా రెండు సంవత్సరాల్లో ఆ పరిశ్రమలు కూడా ప్రారంభమవుతాయి.

మ.12.10

ఇప్పటికే ప్రారంభించి నిర్మాణ దశలో ఉన్న 10 ప్రాజెక్టుల ద్వారా 40,500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. సుమారు రూ.1.06కోట్ల పెట్టుబడులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఐదు భారీ పరిశ్రమలను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది అందులో సుమారు 80వేల మందికి ఉపాధి లభించగలదు. ప్రపంచమంతటా కరోనా విస్తరించి ఉన్న కష్ట కాలంలోనూ, ఆర్థిక రంగంలో ఈ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలబడిందంటే అది జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలనకు తార్కాణమని చెప్పక తప్పదు. అధ్యక్షా, వాళ్ల గతంలో పరిశ్రమలకు చాలా గొప్పగా చేశామని చెప్పుకుంటున్నారు. మన సభలో కూడా చాలామంది పారిశ్రామికవేత్తలు ఉండి ఉండొచ్చు. ఆరోజు చంద్రబాబునాయుడు గారు పరిశ్రమలకు చాలా గొప్పగా వేలకోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చామని చెప్పుకున్నారు. ఆఖరికి వాళ్లను పుట్టుముంచే విధంగా దాదాపు రూ.2800కోట్ల ప్రోత్సాహకాలను ఎగ్గొట్టి వెళ్లిపోయారు.

అంటే బహుశా వారి మధ్య బేరాలు కుదరినట్లు లేవని అనుకుంటున్నాను. బేరాలు కుదిరి ఉండి ఉంటే ఆ రూ.2,800కోట్ల ప్రోత్సహకాలు ఇచ్చేవారేమో! ఎందుకంటే టెక్స్‌టైల్స్ రంగంలోని

పారిశ్రామిక వేత్తల నుండి ముడుపులు తీసుకుని ప్రోత్సాహకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ కాలంలో బిడ్డింగ్ వేసి సక్సెస్ అయినప్పటికీ, ఆ బిడ్డర్ ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తి అని తెలుసుకుని ఇంటికి తన మనుషులను పంపించి బిడ్డింగ్ ఉపసంహరించుకోవాల్సిందిగా ఒత్తిడి తీసుకొచ్చి బిడ్డింగ్ వెనుకకు తీసుకునేట్లు చేసిన మహానుభావుడు చంద్రబాబునాయుడు గారు. అటువంటి దౌర్భాగ్యపు పరిస్థితుల్లో రాష్ట్రానికి పరిశ్రమలు ఎలా వస్తాయి? వారి మనుషులు దోచుకుంటేనో, తన మనుషులనే పెట్టుబడిదారులుగా ఉంచుకుంటే ఈ రాష్ట్రానికి పరిశ్రమలు ఎలా వస్తాయి? ఎవరైనా రావచ్చు. ఈ ప్రభుత్వంలో పరిశ్రమలు రావడానికి కారణం ఏమిటంటే స్వేచ్ఛ ఉంది కాబట్టే వస్తున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధి అనేది గతంలో ఏ విధంగా ఉండేదంటే కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలోని వీరపనేనిగూడెం దగ్గర సుమారు 50 నుండి 100 ఎకరాల భూమి పరిశ్రమల ఏర్పాటు కోసం అభివృద్ధి చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలి. ఉచితంగా భూమి సమకూర్చి అభివృద్ధి పరచడానికి కావల్సిన మొత్తాలను కూడా ఆ యాజమాన్యాల నుండి తీసుకుని అభివృద్ధి చేసి ఇవ్వవచ్చు.

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి గారు పేదలందరికీ డబ్బు పంచుతున్నారంటూ ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు గారు బోరున ఏడుస్తున్నారు. వీరపనేనిగూడెం పారిశ్రామిక వాడకు సంబంధించి ఆనాడు గ్రూప్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను తయారుచేశానని చెప్పారు. ఎవరైనా పరిశ్రమ ఏర్పాటు చేసుకోబోయే ముందు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటారు ఆ దరఖాస్తును పరిశీలించి తగిన, ఆమోదయోగ్యమైన ధరతో భూమిని ప్రభుత్వమే సమకూర్చగలదు. వీరపనేనిగూడెంలో అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఎకరా భూమికి రూ.20లక్షల నుండి రూ.25లక్షలు ఉండగా, ఆ గ్రూప్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు కేవలం రూ.5లక్షల నుండి రూ.6లక్షల చొప్పున అప్పగించారు. చివరకు ఆ భూములను అమ్మే ప్రయత్నం చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆ వీరపనేనిగూడెం ప్రాంతానికి ఒక పారిశ్రామిక యూనిట్ కూడా రాలేదని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. గత ప్రభుత్వంలో పరిశ్రమల పరిస్థితి ఈ విధంగా ఉండేది. కానీ ఈ రోజు అటువంటి పరిస్థితి లేదు, మన ప్రభుత్వం వచ్చిన తరవాత గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు గారు ఎగ్గొట్టిన రూ.2,800కోట్లతోపాటు రూ.1705కోట్లు లబ్ధిదారుకు నేరుగా చెల్లించడం జరిగింది. మరో రూ.1100కోట్లు power, tax సబ్సిడీల ద్వారా కూడా చెల్లించడం జరిగింది. దాదాపు రూ.5,800కోట్లను ఈ మూడు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో పరిశ్రమలకు ప్రోత్సాహకాలుగా ఇవ్వడం జరిగింది. ఎగుమతుల్లోనూ ఈ ప్రభుత్వం మంచి పెర్‌ఫార్మెన్స్ చూపిస్తోంది.

అంటే పరిపాలనలో పారదర్శకత, సంబంధిత శాఖాధికారుల నుండి అందాల్సిన సేవా, సహాయ, సహకారాలు పరిశ్రమల ఏర్పాటుకు తగిన ఇతర అనుకూల పరిస్థితులు ప్రభుత్వం కల్పించిన మూలంగానే పారిశ్రామికాభివృద్ధి ఈ రాష్ట్రంలో జరుగుతోందని చెప్పవచ్చు.

అధ్యక్షా, ఈ రాష్ట్రం ఎగుమతులలో 2019–20 లో దేశంలో ఏడవ స్థానంలో ఉండగా 2020–2021 నాటికి నాల్గవ స్థానానికి వచ్చింది. అంటే ఈ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఎగుమతులను మెరుగుపరచిందా లేదా కుంటుపరచిందా అన్న విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలంతా అర్థం చేసుకోవాల్సిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. 2021–2022లో రూ.1.44 కోట్ల విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేసి ఆరవ స్థానంలో ఉన్నామని తెలియజేస్తున్నాను. నీతి ఆయోగ్ విడుదల చేసిన 2021 ఎగుమతుల సన్నద్ధత సూచికలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ 9వస్థానంలో ఉంది. దీనిని బట్టి మన రాష్ట్రం ఎగుమతుల విషయంలో ఏ విధంగా ముందున్నదన్న విషయం అర్థం చేసుకోవాలి. ఎగుమతుల్లో 27వ స్థానం నుండి గుజరాత్ తరవాత రెండవ స్థానానికి 2020–2021 నాటికి చేరుకుంది. ఇంత గొప్పగా పెర్‌ఫార్మెన్స్ కనిపిస్తుంటే ఈ రాష్ట్రం శ్రీలంక తరహాలో అయిపోతుంది, ఇంకేదో అయిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష సభ్యులకు బుద్ధి, జ్ఞానం ఉంటే మన రాష్ట్రం గురించి అలా మాట్లాడుకోవచ్చా అని ఆలోచించాల్సిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. వీటన్నింటికీ కారణం అనేక విధాన నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోవడం వల్లనే ఇది సాధ్యమైనదని మనవి చేస్తున్నాను. రాష్ట్ర జీఎస్‌డీపీ 7శాతం నుండి 8శాతం పెరుగుదలకు ఎంఎస్‌ఎంఈ కంట్రిబ్యూట్ చేస్తున్నాయి. ఎంఎస్‌ఎంఈల ఏర్పాటు విషయమై ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా ప్రభుత్వం సహకరి కేటాయింపులు చేసింది. రాష్ట్రంలో సుమారు 31 ఎంఎస్‌ఎంఈ పార్కులు స్థాపించారు. 1,557 యూనిట్ల ఏర్పాటుకు భూకేటాయింపు చేశారు.

కొవిడ్ కాలంలో రాష్ట్రంలోని ఎంఎస్‌ఎంఈలు ఎదుర్కొన్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని రూ.962.42 కోట్ల రీస్టార్ట్ ప్యాకేజ్‌తో సహకారం అందించిన కారణంగా రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ నిలబడ్డాయి. ఆయా పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులను రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి నుండి కాపాడాము. చంద్రబాబు నాయుడు మాదిరిగా కాకుండా, పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడంతోపాటు సకాలంలో స్పందించి ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కేందుకు ప్రభుత్వం సహాయపడింది. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన బల్క్ డ్రగ్ పార్క్ కోసం దక్షిణాది రాష్ట్రాలు పోటీ పడగా, మన రాష్ట్రం సొంతం చేసుకున్నది. అదే మన విజయంగా చెప్పవచ్చు, అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మ.12.20

అధ్యక్షా, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చి, కొప్పర్తిలో 800 ఎకరాలలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను పెట్టడమే కాకుండా, దానికి రూ.730కోట్లలో, రూ.380కోట్లు గ్రాంట్‌గా మనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందంటే ఈ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో మనం అర్థం చేసుకోవాలని మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఇంకా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి.

ఈ రాష్ట్రంలో పోర్టులు కానివ్వండి, ఎయిర్‌పోర్టులు కానివ్వండి, గత ప్రభుత్వంలో మొదటి బడ్జెట్ స్పీచ్‌లో చంద్రబాబునాయుడుగారు జిల్లా కొక పోర్టు, ఒక ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తారని చెప్పారు. ఒకసారి రికార్డులు చూస్తే మీకు అర్థం అవుతుంది. జిల్లాకు ఒక పోర్టు అని చెప్పారు. ఆ జిల్లాలో సముద్రం లేకపోయినా ఏ విధంగా పోర్టు నిర్మించేవారో, లేకపోతే సముద్రాన్నే అక్కడికి తీసుకొచ్చి పోర్టును నిర్మించేవారేమో నాకు తెలియదు గాని, జిల్లాకు ఒక పోర్టు, జిల్లాకు ఒక ఎయిర్ పోర్ట్ అని చెప్పారు. కానీ, ఒక్క ఎయిర్ పోర్టు కూడా రాలేదు. కానీ, మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో అవకాశం ఉన్న అన్ని చోట్ల ఫిషింగ్ హార్బర్స్, అదే విధంగా బందరు పోర్టు, పోర్టులన్నింటినీ అభివృద్ధి చేయడానికి కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి వాటి అభివృద్ధికై కృషి చేస్తున్న వైనాన్ని మనం ఎంతైనా అభినందించాలి.

ఈ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి బ్రహ్మాండంగా జరుగుతుంది. ఏ రాష్ట్రానికీ తీసిపోని విధంగా, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా మన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరుగుతోందని తెలియజేయడానికి గర్వ పడుతున్నాను.

అధ్యక్షా, మరో ముఖ్యమైన విషయం. ఇబ్బందికరమైన పరిస్థితి ఏమంటే, ఈ రాష్ట్రం ఏదో అప్పుల్లో మునిగిపోయింది, కొన్ని రోజుల్లో శ్రీలంక కంటే కూడా ఘోరమైన పరిస్థితికి వెళ్లిపోతుందని చాలా ప్రచారం జరుగుతోంది. దాదాపు రూ.8లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని పత్రికలు రాస్తున్నాయి. ఏదో గాసిప్స్ అంటే మనం అర్థం చేసుకోవచ్చు, ఏదో మాట్లాడారులే, ఆయన సొల్లు పురాణం చెప్పాడులే అనుకోవచ్చు. చంద్రబాబునాయుడుగారు ఎప్పుడూ సొల్లు పురాణం చెబుతూనే ఉంటారు. ఆ పురాణం పక్కన పెడితే బాధ్యత కలిగిన పత్రికలు కూడా, రూ.8లక్షల కోట్ల అప్పులు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది అని చెబుతున్నారు. ప్రతి రోజూ ఈనాడులో గాని, ఆంధ్రజ్యోతిలో గాని ఒక పేజీలోని కాలమ్‌లో ఈ రోజు ప్రభుత్వం రూ.1000కోట్లు అప్పు తీసుకుంది, ఈ రోజు 1500కోట్లు అప్పు

తీసుకుంది, అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రజల్లో ఒక వ్యతిరేక భావనను సృష్టించడానికి అబద్ధాల అంచుల మీద ఈ ఎల్లో మీడియా, చంద్రబాబునాయుడుగారు ప్రయత్నం చేస్తున్నారని చెప్పదలుచుకున్నాను.

అధ్యక్షా, అన్నీ నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్న విషయం మీకు తెలిసిందే. 2014-19వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గణనీయంగా పెరిగిందని, జిఎస్‌డిపి కూడా విపరీతంగా పెరిగిందని చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వాళ్లంతా బాగా డబ్బాలు కొట్టుకుంటారు. అసలు సింగపూరే ఇక్కడికి వచ్చేసిందని చెప్పారు. టీడీపీ హయాంలో 2018-19లో జిఎస్‌డీపీలో 5.3శాతం వృద్ధి ఉంటే, అప్పుడు దేశ వ్యాప్తంగా చూసుకుంటే మన రాష్ట్రం 21వ ర్యాంకులో ఉండేది. మన ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రత్యేకంగా గ్రామాల మీద, వ్యవసాయం మీద, సామాన్య జీవన ప్రమాణాల మీద, మనం ఇచ్చే సోషల్ వెల్ఫేర్ స్కీమ్స్ ద్వారా, రైతు భరోసా ఇటువంటి కార్యక్రమాల అన్నింటి మూలంగా average per capita income బాగా పెరిగి 2019-20లో జిఎస్‌డిపిలో 6.89శాతం వృద్ధి చెందింది. సామాన్య ప్రజలకు అర్థం కాని భాష మాట్లాడటం చంద్రబాబునాయుడుగారికి బాగా అలవాటు. 2017-18లో జిఎస్‌డిపి రూ.7,86,135కోట్లు అయితే 2021-22లో జిఎస్‌డిపి రూ.12,01,735కోట్లు. అంటే ఈ రాష్ట్రం ఆర్థికంగా దిగజారుతుందా లేక బలోపేతం అవుతుందా ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అందరికీ మనవి చేస్తున్నాను.

(ప్యానల్ చైర్మన్‌గా శ్రీమతి విశ్వసరాయి కళావతి అధ్యక్ష స్థానం వహించారు)

అధ్యక్షా, ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసిందనే నీచమైన పదాలు ఉపయోగించి ప్రచారం చేస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆర్థిక సంఘం రికమెండేషన్ ప్రకారం ఫిస్కల్ డెఫిసిట్ ఉండాలి. 2019-20వరకు, తరవాత కొవిడ్ పరిస్థితులు కానివ్వండి, లేకపోతే డిఫరెంట్ యాస్పెక్ట్స్ మూలంగా దానిని 5శాతానికి, తరవాత 4.5శాతానికి, టోటల్ జిఎస్‌డీపీలో మూడు శాతం వరకు ఫిస్కల్ డెఫిసిట్ ఉండొచ్చని ఆర్థిక సంఘం రికమెండ్ చేస్తే, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం ఆర్థిక సంఘం రికమెండ్ చేసిన ఫిస్కల్ డెఫిసిట్ కంటే ఎక్కువగానే ఉంది. 4.06శాతం, 4.11శాతం తెలుగుదేశం ప్రభుత్వంలో ఉండేది. అంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉందా, లేక ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉందా అని ప్రతి సామాన్య పౌరుడు ఈ రోజు ఆలోచించాల్సిన అవసరం ఉందని మీద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

అదే మన ప్రభుత్వం వచ్చిన తరవాత 2020-21, 2021-22లో ఫిస్కల్ డెఫిసిట్ 5శాతం ఉండొచ్చు, ఎందుకంటే కొవిడ్ మూలంగా కొంత వెసులుబాటు కేంద్రప్రభుత్వం కల్పించిన విషయం మనకు తెలిసిందే. 5శాతం ఫిస్కల్ డెఫిసిట్ ఉండొచ్చని జీఎస్‌డిపిలో నిర్దేశిస్తే, మనకు ఎంత ఉందో తెలుసా అధ్యక్షా? 2021-22లో 4.5శాతం నిర్దేశిస్తే, కేవలం 2.08 శాతం మాత్రమే ఉంది. అంటే, ఈ రాష్ట్రం ఆర్థికంగా ఎంతో బలంగా ఉంది. జగన్మోహన్ రెడ్డిగారి నాయకత్వంలో కానివ్వండి, ఆర్థిక శాఖ మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డిగారి నాయకత్వంలో కానివ్వండి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత బలంగా ఉందో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా, కరోనా ఉన్నా కూడా, కరోనాలో దేశంలోనే కాదు, ప్రపంచంలో అందరూ ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వాలే కాదు, ఇండివిడ్యువల్స్ కూడా ఆర్థికంగా చాలా ఇబ్బంది పడ్డారు. చాలా రాష్ట్రాల్లో కరోనా మూలంగా పిల్లల చదువులు మానిపించేశారు, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు, అనేక ఇబ్బందులు, తినటానికి కూడా కఠిన పరిస్థితులు ఆ రోజున ఉండేవి. కానీ, మన రాష్ట్ర ప్రభుత్వం, కరోనా సమయంలో కూడా ఏ పేదవాడు ఎటువంటి ఇబ్బంది పడకూడదు, ఏ పేదవాడు తనకు ఉపాధి లేదని నిరాశ నిస్పృహలకు గురి కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు నిర్దేశించిన తేదీల ప్రకారం అమ్మ ఒడి, చేయూత, డ్వాక్రా రుణమాఫీలు, ఇవన్నీ పేద ప్రజలకు చేరవేశారు కాబట్టే ఈ రాష్ట్రంలోని పేద ప్రజలెవరూ పిల్లల చదువులు మానిపించడం గాని, పిల్లలను దుకాణాల్లో పనుల్లో పెట్టడం గాని జరగలేదని మీ అందరికీ మనవి చేస్తున్నాను. కరోనా పరిస్థితిల్లో దేశాలు ఆర్థికంగా చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన FRBM ప్రకారం మన ప్రభుత్వం ఆ శాతాన్ని దాటలేదంటే ఆర్థిక నిర్వహణలో జగన్మోహన్ రెడ్డిగారి పరిపాలన, ఆర్థిక శాఖ మంత్రి గారి మేనేజ్‌మెంట్ వల్లనే సాధ్యపడిందని చెప్పక తప్పదు.

అంతేకాదు, రూ.8లక్షల కోట్ల అప్పు అని చెబుతున్నారు. ఈ రోజు ప్రతిపక్ష పార్టీ సభ్యులు "బాదుడే బాదుడు" అంటున్నారు. వాళ్లను తప్పకుండా బాదాల్సిన రోజు దగ్గర పడింది. ఇంకో సంవత్సరన్నరలో వాళ్ల వీపులు, పిర్రలు పగిలిపోతాయి, దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. వాళ్లు బాదుడే బాదుడుకు వచ్చినప్పుడు ప్రతి ఒక్క పౌరుడు కూడా చదువుకున్న వారు కానివ్వండి, చదువు లేనివారు కానివ్వండి, ఈ రోజు వారిని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. అయ్యా, ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ.8లక్షల కోట్లు కార్పొరేషన్ల ద్వారా లేకపోతే ఇంకా రకరకాల మార్గాల్లో అప్పులు తీసుకుందని అంటున్నారు కదా, మీరు లెక్కలు చెప్పండని వారిని నిలదీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడిని కోరుతున్నాను. రూ.8లక్షల కోట్లు ఏ విధంగా ఈ రాష్ట్రానికి అప్పులు ఉన్నాయో, ఎందుకు

ప్రజల మనోభావాలను దెబ్బతీయడానికి ఈ ప్రతిపక్షం పనిచేస్తుందో వాళ్లను నిలదీయాలని ప్రజలకు సవినయంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వానికి 2019లో రూ.1,20,000కోట్లు అప్పు ఉంటే, అంటే, 2019లో మన ప్రభుత్వానికి అప్పజెప్పేటప్పటికి రూ.2,79,000కోట్లు అప్పుల్లో ఉంది. అంటే గత ప్రభుత్వం దాదాపు రూ.1,62,000కోట్లు అప్పు చేస్తే, మన ప్రభుత్వం చేసింది కేవలం రూ.1,15,000కోట్లు మాత్రమే. మనం ఇదేదే ఉపన్యాసానికో, లేకపోతే ప్రజలను మభ్య పెట్టడానికో చెప్పడానికి ప్రయత్నం చేయడం లేదు. ఈ ఫిగర్స్ ఇచ్చింది కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌గారు.

ఉ.12.30

అధ్యక్షా, ప్రజల్ని ఇంకా మభ్యపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం దొంగచాటుగా కార్పోరేషన్ల రూపంలో, ఇంకేదో bodies రూపంలో రకరకాల అప్పులు చేస్తోందని చెప్తుంటారు. మొత్తం కార్పోరేషన్లు కానివ్వండి, రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, మనం చేసిన అప్పులు ఆ లక్షా పదిహేను వేలకోట్లు, దానికితోడు కేవలం 59 వేల కోట్ల రూపాయలు మాత్రమే, అంటే మొత్తం కలిపి లక్షా డెబ్బై వేల కోట్లు మాత్రమే, అది కూడా within the frame work, within the allowed percentage. ఎక్కడా కూడా మనం లిమిట్ క్రాస్ కాలేదు. మన రాష్ట్రాన్ని ఇలాంటి బలీయమైన ఆర్థిక పునాదుల మీద నడిపిస్తున్నందుకు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి, ఫైనాన్స్ మినిస్టర్‌గారికి మనం ధన్యవాదాలు చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రజలలో చాలా అపోహలు ఉన్నాయి, మన ఎమ్మెల్యేలలో కూడా ఇలాంటి అపోహలు ఉండవచ్చని భావిస్తున్నాను. ఎందుకంటే, ఒకపక్క డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి), ఇంత పెద్ద ఎత్తున ప్రపంచంలో ఎక్కడా జరిగి ఉండదని భావిస్తున్నాను. బటన్ నొక్కడం అనేది ఒక జోక్‌గా ప్రతిపక్షాలు, కొంతమంది వెధవలు మాట్లాడతారేమో గానీ, ఈ రోజు ప్రతి పేదవాడికీ, ప్రభుత్వం రూపాయి ఇస్తే, ఆ రూపాయి అణాపైసలతో సహా పేదవాడికి చేరుతున్న విధానం జగన్మోహన్‌రెడ్డి గారు అవలంబిస్తున్న డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానం వల్ల అని చెప్పి మనవి చేస్తున్నాను. మాకు కూడా చాలా ఆశ్చర్యంగా అనిపిస్తూ ఉంటుంది అధ్యక్షా, మొన్నీ మధ్య గడప గడపకూ తిరుగుతున్న సందర్భంలో, మన ఆఫీస్ నుంచి కొంత సమాచారం వచ్చింది. నేను ముందు చూసుకోకుండా పబ్లిక్ మీటింగ్‌లో పేపర్ తీసుకుని చదివితే, నా ఒక్క నియోజకవర్గానికి.. నా నియోజకవర్గ ఓటర్లు 2,62,000, జనాభా బహుశా 4,00,000 ఉండి ఉండొచ్చు. నా నియోజకవర్గానికి ఎంత వచ్చాయో తెలుసా అధ్యక్షా రూ.1590 కోట్లు. డిబిటి ద్వారా గానీ, నాన్-డిబిటి ద్వారా గానీ, 4 లక్షల మందికి మేలు జరిగిందంటే, ఎంత గొప్ప పరిపాలనో ఇది ఒక్కసారి ఆలోచించండి. అంటే ఒక్క పెనమలూరు నియోజకవర్గానికే రూ.1590 కోట్లు

ఇచ్చినా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిమితులకు లోబడే ఇవ్వడం గొప్ప విషయమని చెపుతున్నాను. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జిడీపీకి, జిఎస్‌డిపికి ప్రతి సంవత్సరం మనం మెరుగ్గానే కంట్రిబ్యూట్ చేస్తున్న విషయాన్ని కూడా మీకు తెలియచేస్తున్నాను. గతంలో చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం చేసిన అప్పులను కూడా, ఈ ప్రభుత్వం సక్రమంగా, సమయానికి చెల్లిస్తూ, దాదాపు 60 వేల కోట్ల రూపాయలను తిరిగి చెల్లిస్తోంది. అందుకని ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా, జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలనలో సుభిక్షంగా, ఎటువంటి అపోహలు, అరమరికలు లేకుండా ఉండవచ్చని మీ ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను అధ్యక్షా. మన రాష్ట్రం ఆర్థికంగా బలంగా ఉన్న మాట వాస్తవం, ఎక్కడా కూడా అప్పుల్లోకి వెళ్ళలేదు, అప్పులు తీసుకున్నా కూడా, అవి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పర్సంటేజ్ పరిధిలోనే ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరూ గుర్తుంచుకోవాలి. ఉదాహరణకు సచివాలయాలు కానివ్వండి, గతంలో ఏదైనా కావాలంటే ఎక్కడో ఉన్న మండల హెడ్‌క్వార్టర్స్‌కో, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కో వెళ్ళాల్సి వచ్చేది. కానీ ఈ రోజు గ్రామాల మధ్యలోకి మనం పరిపాలన తీసుకువచ్చాము. అదే విధంగా ప్రజారోగ్యం విషయంలో కూడా అనేక వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఊరు మధ్యలోనే 24 గంటలు మెడికల్ ఫెసిలిటీస్ క్రియేట్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె) ఎంత గొప్ప పథకం అంటే ప్రతి ఒక్కరికీ ఎంఎస్‌పి (మినిమమ్ సపోర్ట్ ప్రైస్) లభించాలనే ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వానికి భారమైనా కూడా, అంటే ఇక్కడ గొప్ప ఆలోచన మనం గుర్తించాలి. ఎందుకంటే చంద్రబాబులాంటి వాళ్ళైతే ఎగ్గొట్టడానికి ప్రయత్నం చేస్తారు. ఏవిధంగా అంటే, 2014 ఎన్నికల్లో మొట్టమొదటి సంతకంతో డ్వాక్రా రుణ మాఫీ చేస్తాను, రైతులకు రుణ మాఫీ చేస్తాను అని చెప్పిన వ్యక్తి, అధికారంలోకి రాగానే మాట మార్చి, పైన ఫ్యాన్‌లేదు, కింద కుర్చీలేదు, నేను ఇవ్వలేను అని చెప్పి ఏ విధంగా పిరికిపందలా పారిపోయాడో, ఆ విధంగా కాకుండా జగన్మోహన్ రెడ్డిగారు ఏదైతే చెప్పారో, ఈ మూడు సంవత్సరాలలో అన్నీ 99 శాతం చేశారు. మొన్న అనౌన్స్ చేసిన షాదీతోఫా, కళ్యాణమస్తుతో దాదాపు 99 శాతం హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి ఈ దేశంలో జగన్మోహన్‌రెడ్డిగారు ఒక్కళ్ళే అని తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి, మా నాయకులకు ధన్యవాదాలు చెప్తూ, శెలవు తీసుకుంటున్నాను.

ప్యానల్ స్పీకర్ (PANEL SPEAKER): అబ్బయ్య చౌదరి గారు.. 10 నిమిషాలు తీసుకోండి.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): అధ్యక్షా.. చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్, 20 నిమిషాల సమయం పడుతుంది. ఫైనాన్స్ అండ్ ఇండస్ట్రీస్

అనేది అతి ముఖ్యమైన టాపిక్. రాష్ట్ర ప్రజలకు ఎన్నో విషయాలను తెలుపవలసిన బాధ్యత శాసనసభ్యులుగా మనందరి మీదా ఉంది. ఎందుకంటే అనేక అపోహలు మనం వింటూ ఉన్నాము. ఫైనాన్స్ పరంగా, ఇండస్ట్రీల పరంగా ప్రతిపక్షాలు చేస్తున్న అనేక దుష్ప్రచారాలు, విమర్శలు మనం చూస్తూ ఉన్నాము. ఇదంతా అభూతకల్పనతో వాళ్ళు సృష్టిస్తున్నదని ప్రజలందరికీ వాస్తవాలు తెలియచేయాల్సిన బాధ్యత మనందరి మీదా ఉంది. ఇంత చక్కటి సబ్జెక్ట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ పారిశ్రామికాభివృద్ధి భవిష్యత్తుకు మార్గం. నిబద్ధత కలిగిన నాయకుడికి మాత్రమే దానికి సంబంధించి ఒక విజన్ ఉంటుంది, అది ఆర్థిక వృద్ధిని, ఉపాధిని సృష్టిస్తుంది, ప్రజలను సంతోషంగా మారుస్తుంది మరియు వారి భవిష్యత్తును బలపరుస్తుంది. అంటే, Industrial Development is the only pathway to the future, only a committed leader can have a vision for it. It generates economic growth, employment, make people happy and strengthen the grip of the future. అటువంటి నాయకులు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారని తెలియచేస్తున్నాను. A wise man will make more opportunities than he finds, అది మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు. ఈ రోజు ప్రతి ఒక్క దాంట్లో కూడా opportunity create చేస్తూ, ఒక విజనరీగా ముందుకు వెళ్తున్న నాయకులు మన జగన్మోహన్‌రెడ్డిగారు. ఈ రోజు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అభివృద్ధికి కూడా రాచబాట వేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి గారిది. ఇవి నేను చెప్తున్న విషయాలు మాత్రమే కాదు అధ్యక్షా. ఇంతకుముందు పెద్దలు పార్థసారథిగారు కూడా చాలా విపులంగా వివరించారు. ఈ రోజు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో హయ్యస్ట్ జీడీపీ రేట్‌తో ముందుకు వెళ్తోంది. నేను ఫ్యాక్చ్యువల్ ఫిగర్స్‌తోటే మాట్లాడుతున్నాను. ఈ రోజు ఎటువంటి సర్వేలు చూసినా, భారతదేశంలో ఏ సర్వేలో చూసినా, దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు మూడు సార్లు ఎన్నికవ్వడం ఒక విజయమైతే, ఆయన నాయకత్వంలో, ఇందాక మన పెద్దలు పార్థసారథిగారు చెప్పినట్లుగా 2022లో జనవరి నుంచి జూలై వరకు అత్యధిక పెట్టుబడులు సాధించిన నం.1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది అంటే, గుజరాత్ కంటే కూడా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతోంది అని తెలియచేస్తున్నాను. అదేవిధంగా Ease-of-doing Business రిపోర్ట్ మనం చూస్తే, మూడు సార్లు ఉత్తమ రాష్ట్రంగా మన రాష్ట్రం ఎన్నిక కావడం జరిగింది. ఇందాక మనం చెప్పుకున్నాం, Ease-of-doing Business అని వాళ్ళు కూడా పెట్టుకుంటూ ఉండేవాళ్ళు. గత ప్రభుత్వంలో మాకు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళాలంటేనే భయం వేసేది అని Maki and Associates లాంటి సంస్థల పెద్దలు మాట్లాడారు అంటే అప్పుడు పరిస్థితులు ఏవిధంగా ఉండేవో

మనం అర్థం చేసుకోవచ్చు. మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా దుష్టచతుష్టయం.. ఈ రోజు రాష్ట్రం bankrupt అయిపోతోందని, మనకు లోన్లు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావట్లేదని, ఇక్కడ శ్రీలంక లాంటి పరిస్థితులు ఉన్నాయని, 8 లక్షల కోట్ల రూపాయల పైచిలుకు అప్పులు చేశామని మాట్లాడుతున్నారు. ఈ విషయాలపై వివరించాల్సిన బాధ్యత మనందరి పైనా ఉంది. శ్రీలంకతో పోల్చడమనేది ఎంత దారుణమంటే, శ్రీలంక ఒక దేశం, ఆంధ్రప్రదేశ్ అనేది ఒక రాష్ట్రం. ఈ రోజు శ్రీలంకలో ఎందుకు ఎకనామిక్ క్రైసిస్ వచ్చిందో తెలుసుకోవాలి. అన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు గారు, ఈ రోజు ప్రజల గురించి మాట్లాడకుండా, Andhra Pradesh is slipping into Sri Lanka in the matter of economic crisis అని ఆయన మాట్లాడుతున్నారంటే, 14 సంవత్సరాల ఆయన అనుభవం ఏమైంది? కేవలం రాజకీయాల కోసం మాట్లాడుతున్న పరిస్థితులను చూస్తున్నాము. నిజంగా శ్రీలంకలో ఎందుకు ఆ పరిస్థితులు వచ్చాయో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరి మీదా ఉంది.

మ.12.40

బిబిసి వాళ్లు ఇచ్చిన రిపోర్టును చూస్తే, మనందరికీ తెలుసు 'Sri Lanka is a tourist destination' అని శ్రీలంక ఎక్కువగా టూరిస్ట్ రెవెన్యూపై ఆధారపడి ఉంటుంది. కొవిడ్ సమయంలో రెవెన్యూ లేక ఇబ్బందిపడుతున్న ఆ దేశం, అదే విధంగా 2019లో అక్కడ బాంబ్ అటాక్స్ జరగడం ఇవన్నీ కూడా సమిష్టిగా అక్కడున్న పరిస్థితులకు కారణం అయ్యాయి. అక్కడ దాదాపు ప్రతీ సంవత్సరం imports more than 3 billion చేసుకుంటూ ఉండేవారు. అక్కడ ఉన్న రైతులకు కూడా లోకల్ సోర్స్ ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్ మాత్రమే వాడండి అనడం వలన అక్కడ ఫుడ్ స్టాక్స్‌కు కూడా ఇబ్బందులు రావడం జరిగింది. అది ఒక దేశంలో వచ్చిన ఇబ్బంది. కానీ మన రాష్ట్రాన్ని, శ్రీలంకతోను పోలుస్తున్నారంటే చంద్రబాబునాయుడి గారిని ఏమనాలి? అది కేవలం రాజకీయ దృక్పథంతో మాట్లాడుతున్న మాటలే. ఈ రోజు ఎంతో పారదర్శకంగా ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోనే భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా భావిస్తూ చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తూ, ఒక రాజకీయ నాయకుడు ఒక మాట చెబితే ఆ మాటకు నిలబడి ఉండాలని మన ముఖ్యమంత్రి గారు 95శాతం హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఈ రోజు ఎక్కడా లేని విధంగా రూ.1,65,000కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించిన వ్యక్తి. నేరుగా బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ అనే గొప్ప పథకం ద్వారా కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా, ఎటువంటి సిఫార్సులు లేకుండా డైరక్ట్‌గా ప్రజలకే లబ్ధి చేకూరే విధంగా ఈ రోజు ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కి ప్రజలకు అందిస్తున్న విధానం మనం చూస్తున్నాం. నిన్న మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్టుగా దోచుకో, పంచుకో, తినుకో అన్న పరిస్థితి గతంలో ఉండేది. ఈ రోజు వాళ్లకి ప్రతీ దాంట్లో

అవాస్తవాలు మాట్లాడడం బాగా అలవాటు అయిపోయింది. ఈ రోజు మన రాష్ట్రానికి రూ.8లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని ఆయన మాట్లాడుతున్నారు. దానిపై కూడా మేం క్లారిటీగా చెప్పాము. ఇందాక పెద్దలు చాలా స్పష్టంగా వివరించారు. దానిపై మరొక్కసారి రాష్ట్ర ప్రజలందరికీ చెబుతున్నాం. ఆ రోజు రాష్ట్ర విభజన జరిగినపుడు మన రాష్ట్రానికి రూ.1,20,556 కోట్లు అప్పు ఉండేది. కానీ రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి 2019 మే వరకు అప్పు రూ.2,69,462కోట్లు అవ్వడం చంద్రబాబునాయుడి గారి వైఫల్యం కాదా? అన్ని వేల కోట్ల అప్పు తీసుకుని, మేము రూ.8లక్షల కోట్లు అప్పు తీసుకున్నామని మాట్లాడుతున్నారు. గతంలో ఉన్న ఆర్థికశాఖ మంత్రిగారు మాట్లాడుతూ "మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.100కోట్లు మాత్రమే ఈ రాష్ట్ర ఖజానాలో ఉంది. మేము చూస్తాం, మీరు ప్రజలకిచ్చిన వాగ్దానాలు ఏ విధంగా, ఎలా చేస్తారో చూద్దాం" అని మాట్లాడిన విషయం మనం గుర్తు పెట్టుకోవాలి. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సంవత్సరం చూస్తే కేవలం రూ.3,82,165కోట్ల అప్పు మాత్రమే మన రాష్ట్రానికి ఉంది. అంటే సుమారు రూ.1.15లక్షల కోట్లు అప్పు చెయ్యడం జరిగింది. కానీ గడిచిన మూడు సంవత్సరాలలో రూ.1,25,000కోట్లు సంక్షేమం ద్వారా ప్రజలకు అందించిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని మరొక్కసారి తెలియజేస్తున్నాను. ఇది మేం చెబుతున్నది కాదు. భారతదేశంలో మన రాష్ట్రమే అత్యధికంగా అప్పులు చేస్తున్నట్లు వారు మాట్లాడుతున్నారు. ఏ రాష్ట్రం అయినా అప్పులు చెయ్యడం సహజం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి అప్పులు చెయ్యడం జరుగుతుంది. మొన్న దేశవ్యాప్తంగా రాష్ట్రంలో అప్పుల భారంపై హిమాచల్‌ప్రదేశ్ బీజేపి ఎంపీ, కిషన్ కుమార్ అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు లోక్‌సభలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆ వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం అప్పులు 2022 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.3,98,931కోట్లు అని తేల్చారు. చంద్రబాబు సర్కారు దిగిపోయేనాటికి రూ.2,68,115కోట్లు ఉంది. అంటే ఈ మూడు సంవత్సరాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం రూ.1,30,000కోట్లు మాత్రమే అప్పు చెయ్యడం జరిగింది. మరి రూ.8,00,000కోట్ల అప్పు ఎక్కడ నుంచి వచ్చింది? ఇది దుష్టచతుష్టయం చేస్తున్న ప్రచారం కాదా? ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అక్కసుతో మాత్రమే ఈ విధంగా చేస్తున్నారని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రతి ఒక్క విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఎన్ని కోట్ల అప్పులు వారు గతంలో చేశారో రాష్ట్ర ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంది.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి గత ప్రభుత్వం ఎన్నో బకాయిలను మనకు అప్పజెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అబ్బయ్యచౌదరి గారూ మధ్యాహ్నం 1.00గం.లకు ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. మీరు త్వరగా పూర్తి చెయ్యండి.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY): సార్ పది నిమిషాలలో పూర్తవుతుంది. గత ప్రభుత్వం దాదాపు రూ.39,000కోట్లు బకాయిలను మనకు అప్పజెప్పింది. ఆ బకాయిలలో పిల్లలకు కట్టే ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వాళ్లు గతంలో కట్టలేదు. 2016, 2017, 2018, 2019 సంవత్సరాలలో దాదాపుగా రూ.1880కోట్లు మన ప్రభుత్వం వచ్చాక వాళ్లకు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అదే విధంగా MGNREGS చెల్లింపులు రూ.1500కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.680కోట్లు, పౌరసరఫరాల శాఖలో రూ.960కోట్లు, ఈ విధంగా ప్రతీ శాఖలో అప్పు పెట్టి మనకు అప్పజెప్పిన వాళ్లు ఈ రోజు మళ్లీ మనల్ని విమర్శించడం అంటే హాస్యాస్పదంగా ఉందని తెలియజేస్తున్నాను. గతంలో వాళ్లు ఏం చేశారనే విషయం మాట్లాడకుండా ఉద్యోగులకు మనం జీతాలు వెయ్యడం లేదని, వారి జీతాలు ఆలస్యం అవుతున్నాయని ప్రచారం చేస్తున్నారు. ఈ రోజు మన ప్రభుత్వంలో దాదాపు 3,00,000 మంది పై చిలుకు ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్‌లు, హోమ్‌గార్డ్స్ ఒకటవ తారీఖున ఆటో డెబిట్ ద్వారా వాళ్లందరికీ జీతం ఇస్తున్నాం.

గత ప్రభుత్వంలో వాళ్లు 38-39లక్షల మందికి మాత్రమే పింఛన్లు ఇచ్చారు. వాళ్ల పింఛన్ల బిల్లు దాదాపు రూ.5,400కోట్లు మాత్రమే. ఈరోజు మనం 61-62 లక్షల పైచిలుకు మందికి పింఛన్లు ఇస్తుంటే, దాదాపు రూ.17,669కోట్లు కేవలం పింఛన్లకే మనం ఖర్చు పెడుతున్నాం. పక్కా ప్రణాళికతో మన ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.

అధ్యక్షా, వాళ్లు చేసిన తప్పిదాలు ఈ రోజు రాష్ట్రానికి శాపాలుగా మారాయి. చివరికి పవర్ సెక్టార్‌లో వాళ్లు చేసిన అప్పులను మనం కట్టే పరిస్థితికి తీసుకొచ్చారు. దీనిని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు 2014 సమయంలో ఈ రాష్ట్రానికి పీక్ డిమాండ్ 1,95,000మెగా వాట్‌లు అయితే 2,45,000 Mg.wt power availability ఉండేది. మన ముఖ్యమంత్రిగారు కూడా అసెంబ్లీ సాక్షిగా గతంలో వాళ్లు చేసిన పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ వలన అనేక ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. ఆ రోజు సబ్‌స్టాన్షియల్‌గా స్లోయింగ్ డౌన్ అవుతున్న సమయంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌ను వాళ్లకు నచ్చిన విధంగా దాదాపుగా యూనిట్‌కు రూ.6, రూ.8లకు చెయ్యడం జరిగింది. అంటే ఒక రోజుకు 4000కోట్ల యూనిట్లు మనకు కాలితే, వాళ్లు చేసిన తప్పిదాల వల్ల యూనిట్ రూ.6, రూ.7లు తీసుకుంటే మనం చాలా నష్టపోతున్నాం. ఇప్పుడు మనం చేసిన పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌ను చూస్తే యూనిట్‌కు కేవలం రూ.2.49పైసలు, వాళ్ల పవర్ పర్చేజ్

అగ్రిమెంట్స్ ఇరవై సంవత్సరాలకి, ముప్పై సంవత్సరాలకి యూనిట్‌కు రూ.6, రూ.7లకి చేసుకోవడం వలన యూనిట్‌కు రూ.2లు లెక్కవేసినా రూ.3000కోట్లు ఒక ఏడాదికి నష్టపోతున్న పరిస్థితి మనం చూస్తున్నాం. వాళ్లు చేసిన తప్పిదాల గురించి మాట్లాడకుండా కేవలం మనపై దుష్ప్రచారం చేస్తూ ముందుకెళ్తున్న పరిస్థితిని చూస్తున్నాం. మనం చూస్తే 'అప్పు పాదంలో ఐదు రాష్ట్రాలు' అని పత్రికలలో రాశారు. ఈ రోజు మనం ఏది చేస్తున్నా దుష్టచతుష్టయం దొంగలెక్కలు చెబుతోంది. ప్రతీ విషయంలో అలాగే చేస్తోంది. ఏపీ అప్పులు రూ.3.98లక్షల కోట్లతో మనం 8వ స్థానంలో ఉంటే వాళ్లు చేసిన ప్రచారం చాలా ఘోరంగా ఉంది. అనవసరపు అప్పులు టీడీపీ హయాంలో చేశారు. గతంలో వాళ్లు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు మించి డ్రా చేసేవారు. ఒకే ఒక రోజున ఎన్నికలకు ఒకరోజు ముందు ఏప్రిల్ 9వ తేదీన ఆర్‌బిఐ నుంచి రూ.5000కోట్లు డ్రా చేసిన ఘనత చంద్రబాబునాయుడి గారిది. కేవలం పసుపు-కుంకుమ ద్వారా పంచిపెడదామని రూ.5000కోట్లు ఒక్క రోజులో ఆర్‌బిఐ నుంచి అప్పు తీసుకున్న పరిస్థితి ఈ భారతదేశంలో నాకు తెలిసినంత వరకు చంద్రబాబునాయుడు గారు ఆ రోజు చెయ్యడమే తప్ప ఎప్పుడూ అటువంటి పరిస్థితి మనం ఎక్కడా చూడలేదు.

మ.12.50

అధ్యక్షా, అటువంటి పరిస్థితుల్లో ఉన్న ఈ రాష్ట్రం, రూ.100 కోట్లు మాత్రమే ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల్లో కూడా ఈ రోజు రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతూ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ మన ముఖ్యమంత్రి గారు ముందుకు వెళుతుంటే ప్రతి దాంట్లో ప్రతిపక్ష సభ్యులు కామెంట్స్ చేస్తున్నారు. (బెల్) పది నిమిషాల్లో ముగిస్తాను సార్.

అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారు పారిశ్రామికంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని స్వయంగా దావోస్ వెళ్లి అక్కడ పారిశ్రామికవేత్తలతో మాట్లాడి మన రాష్ట్రానికి ఇన్వెస్ట్‌మెంట్స్ తీసుకుని రావాలని పక్కా ప్రణాళికతో అక్కడకు వెళితే దానిపైన కూడా దుష్ప్రచారం చేస్తూ దుష్ట చతుష్టయం మాట్లాడారు. ఈయన ఏ ఫ్లైట్ ఎక్కారు, అది ఎక్కడ ల్యాండ్ అయింది, ఎక్కడ ఫ్యూయల్ కొట్టించారు, ఏ కోటు వేసుకున్నారు అనే వాటిపై పెద్ద డిబేట్ చేశారు. అంటే వాళ్లు ఎటువంటి ఆలోచనా దృక్పథంతో ఉన్నారో ప్రజలకు తెలియాలని ఈ రోజు చెబుతున్నాను. దావోస్ వెళ్లి ఎంతో అద్భుతంగా Hon'ble Chief Minister has represented our State. దావోస్‌లో ఉన్న ప్రతిష్టాత్మకమైన అనేక కంపెనీలు అక్కడకు వచ్చినప్పటికీ ఎంతో అద్భుతంగా ముఖ్యమంత్రి గారు రిప్రజెంట్ చేశారు. The way he presented, the way he delivered మన ఆంధ్ర రాష్ట్రం గురించి, మన భారతదేశం గురించి దావోస్‌లో మన ముఖ్యమంత్రి గారి ప్రజెంటేషన్ చాలా అద్భుతంగా ఉందని అనేక మంది చెప్పారు. దావోస్ వెళ్లడం వలన రూ.1,25,000 కోట్ల పెట్టుబడులను మన ముఖ్యమంత్రి గారు సాధించారు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు 18 సార్లు దావోస్ వెళ్లారు. మాకు అనుమానం వస్తోంది. ముఖ్యమంత్రి గారు దావోస్ వెళ్లి రాష్ట్రానికి రూ.1,25,000 కోట్ల పెట్టుబడులు తీసుకుని వస్తే, చంద్రబాబు నాయుడు గారు 18 సార్లు దావోస్ వెళ్లారు. అక్కడికి వెళ్లి ఆయన స్విస్ బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసుకుని ఆ అకౌంట్‌ను చూసుకోవడానికి మాత్రమే దావోస్ వెళ్లారేమో అనిపిస్తుంది. 2019లో లోకేశ్ గారు కూడా వెళ్లారు. అదే స్విస్ బ్యాంక్ అకౌంట్‌లో జాయింట్ అకౌంట్ యాడ్ చేసుకోడానికి వెళ్లారేమో అనుకునే పరిస్థితి వస్తోంది. మన ముఖ్యమంత్రి గారు ఎంతో చిత్తశుద్ధితో, ఇన్వెస్ట్‌మెంట్స్ తీసుకు రావాలని ముందుకు వెళుతుంటే వాళ్లు చేసిన దుష్ప్రచారం ఏమిటి? అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయాన్ని చెప్పాలి. రాష్ట్రంలో ఐటీ హబ్‌లో స్టార్టప్ డెస్టినేషన్‌గా వైజాగ్‌ను మార్చాలని ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. వైజాగ్‌ని ఒక అద్భుతమైన కాన్సెప్ట్‌తో అమెరికాలోని వర్జీనియాలో బీచ్ సిటి కాన్సెప్ట్, బీచ్ ఐటీ కాన్సెప్ట్ విజయవంతం అయిన నేపథ్యంలో ఆ కాన్సెప్ట్‌ను వైజాగ్‌కి తీసుకురావాలి, వైజాగ్‌లో కూడా బీచ్‌సిటీ కాన్సెప్ట్‌ను తీసుకొస్తే తప్పకుండా ఐటీ పరిశ్రమలు మరింతగా వచ్చే పరిస్థితి ఉంటుందని ముఖ్యమంత్రి గారు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. స్టార్టప్స్‌ను మనం బాగా ప్రోత్సహించాలి. స్టార్టప్స్ అన్నీ ఒక యూనికార్న్‌గా మారుతున్నాయి. అంటే ఒక స్టార్టప్ కంపెనీ ఒక బిలియన్ డాలర్ల పైన రెవెన్యూ జనరేట్ చేసినప్పుడు ఒక యూనికార్న్‌గా మనం దానిని చూస్తాం. ఫ్లిప్‌కార్ట్, జొమాటో, పాలసీ బజార్, ఓయో, ఓలా ఇలాంటివన్నీ యూనికార్న్ స్టార్టప్స్‌గా తయారవుతున్నాయి. ముఖ్యమంత్రి గారు వైజాగ్‌లో యూనికార్న్ స్టార్టప్స్‌ని ప్రోత్సహించి యూనికార్న్స్‌ని తీసుకురావాలంటే వన్ బిలియన్ డాలర్ల స్థాయికి మనం తీసుకు రావాలని దావోస్ వెళ్లారు. (బెల్) సార్, 5 నిమిషాల్లో ముగిస్తాను. చాలా ముఖ్యమైనది. వన్ బిలియన్ డాలర్ల యూనికార్న్‌ల గురించి, యూనికార్న్‌లను క్రియేట్ చేద్దామని మన ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఉంటే లోకేశ్ గారు చంద్రబాబు నాయుడు గారి దగ్గరకి వెళ్లి యూనికార్న్ అని జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు, నాకు కూడా యూనికార్న్ బైక్ కొనిపెట్టండి అనే టైపులో మాట్లాడుతున్నారంట. అంటే అటువంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి ఐటీ మినిస్టర్‌గా చేశాడంటే మన దౌర్భాగ్యం ఏ విధంగా ఉందనేది నాకు ఇప్పటికి కూడా అర్థం కావడం లేదు.

అధ్యక్షా, మన ఆంధ్ర రాష్ట్రంలో, మన భారతదేశంలో చూస్తే యూనికార్న్స్ బాగా డెవలప్ అవుతున్నాయి. ముఖ్యమంత్రి గారు స్టార్టప్ హబ్‌గా దీనిని ముందుకు తీసుకెళ్లాలని ఏదైతే నిర్ణయం తీసుకున్నారో, చాలా అద్భుతమైన ఫలితాలు రాబోతున్నాయని మీకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, మీ అనుమతితో ఒక ముఖ్య విషయాన్ని ఈ సభ దృష్టికి, మీ దృష్టికి తీసుకు రావలసిన అవసరముంది. ఇందాకే గౌరవ సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు గారు చెప్పినట్లు వారి నియోజకవర్గంలో టెక్స్‌టైల్ పార్క్

పెడుతుంటే ఏ విధంగా గతంలో అడ్డుపడ్డారో, ఏ విధంగా టెక్స్‌టైల్ పార్కు రానీయకుండా రాత్రికి రాత్రే ఆయనని పార్టీ మారాలి, మారితే తప్ప మీకు అక్కడ టెక్స్‌టైల్ పార్కు ఇవ్వను అని రాత్రికి రాత్రే అక్కడ నుంచి పార్కుని తీసేయడం చూశాం. ఒక విషయాన్ని చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. కుల ప్రాతిపదికన దేనినీ నిర్మించలేరని గట్టిగా నమ్ముతాను. కులం పునాదులపై నిర్మించే దేనికైనా పగుళ్లు ఏర్పడతాయి. వాటిని వారు ఎప్పటికీ పూడ్చలేరు. మనం మన సామాజిక దృక్పథం మార్చుకోకపోతే నిజమైన అభివృద్ధి పొందలేము, భావితరాలకు మంచి భవిష్యత్తు అందించలేమని డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు చెప్పడం జరిగింది. You cannot build anything on the basis of caste, anything built on the foundations of caste creates cracks that you can never fill. If you do not change our social attitude, we cannot achieve real development and we cannot provide a better future for the next generations అని పెద్దలు బి.ఆర్.అంబేడ్కర్ గారు చెప్పారు. మనస్ఫూర్తిగా ఇదే సిద్ధాంతాన్ని నమ్మే వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. ఎక్కడా కులం, మతం, పార్టీ భేదాలు లేకుండా, కులాలకు అతీతంగా అందర్నీ గౌరవిస్తూ ముందుకు వెళుతున్నారు. (బెల్) అధ్యక్షా, 5 నిమిషాల్లో ముగిస్తాను. చాలా ముఖ్యమైన అంశం చెప్పాల్సిన అవసరముంది. వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత నాపైన ఉంది. నిజానికి నేను కూడా కులం, మతం గురించి మాట్లాడటానికి వ్యతిరేకిని. 20వ శతాబ్దంలో చదువుకున్న వ్యక్తిగా, ఐటీ పారిశ్రామిక రంగానికి చెందిన వ్యక్తిగా కులం గురించి ప్రస్తావన తేవాలని, మాట్లాడాలని ఎప్పుడూ కూడా నాకు అనిపించదు. కానీ ఈ రోజు ఎల్లో మీడియా, దుష్ట చతుష్టయం పని గుట్టుకుని మాట్లాడే పరిస్థితిని కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఒక కులానికి వ్యతిరేకమని వాళ్లు చేస్తున్న దుష్ప్రచారాన్ని అది తప్పు అని చెప్పాల్సిన బాధ్యత ఒక శాసనసభ్యుడిగా నాపైన ఉంది. ఎందుకు చెబుతున్నానంటే ఇండస్ట్రీ వస్తుందని చెప్పిన బ్రహ్మనాయుడు అన్న దగ్గరి నుంచి ఇండస్ట్రీని లాక్కున్న వ్యక్తులు వాళ్లు. నేను ఒకటే అడుగుతున్నాను. ఇంత గొప్ప భారతదేశంలో శకుని మామ లాగా అడ్డుపడుతున్న వ్యక్తి ఎవరు? వాళ్లు కులాన్ని గురించి ప్రస్తావిస్తున్నారు కాబట్టి అదే కులానికి చెందిన వ్యక్తిగా నేను ప్రశ్నిస్తున్నాను. ఆనాడు పెద్దలు ఎన్‌టి రామారావు గారిని, ప్రధానమంత్రిగా అయ్యే అవకాశం ఉన్న వ్యక్తిని శకుని మామలాగా వారి స్వార్థ రాజకీయాల కోసం ఆనాడు చంద్రబాబు నాయుడు గారు చేసిన కుట్ర వలన ప్రధానమంత్రి అవ్వాల్సిన వ్యక్తికి మోసం జరిగింది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు ఆయన చుట్టుప్రక్కల ఉండే పది మంది వ్యక్తులను తప్ప ఎక్కడా ఆ కులాన్ని ముందుకు తీసుకొచ్చిన పరిస్థితి లేదు. ఎప్పుడూ ఆ కులం గురించి ఆలోచించిన పరిస్థితి లేదు. కానీ ఆయన ఈ రోజు స్వార్థ రాజకీయాల కోసం, ఆయన అధికార దాహం కోసం,

కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలను ముందుకు తీసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నారు. అది తప్పు. ఈ రోజు నేను, కొడాలి నాని గారు, బ్రహ్మనాయుడు అన్న, శంకర్ అన్న, శివ అన్న, రఘురామ్ అన్న, మన ప్రభుత్వంలో ఎంతో మంది.... మేమంతా ముఖ్యమంత్రి గారితో చక్కగా నడుస్తున్నాం. నేను లండన్‌లో ఉన్న వ్యక్తిని. ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం, కేవలం ముఖ్యమంత్రి గారు మాత్రమే భావి తరాల భవిష్యత్తు మార్చగలుగుతారు, ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అది కేవలం జగన్మోహన్ రెడ్డిగారి వల్ల మాత్రమే సాధ్యపడతుంది, ఆయన యంగ్ అండ్ డైనమిక్ లీడర్, ఆయన ఆలోచనా విధానం వల్లనే ఎడ్యుకేషన్ సిస్టమ్, హెల్త్‌కేర్ ఏదైనా బాగుపడుతుందని భావించి ఆయనతోపాటు నడవటానికి నాలాంటి వాళ్లు ఎంతో మంది ఈ రోజు ముందుకొచ్చి ఆయనతో నడుస్తున్నాము. He is our dynamic leader కాబట్టి ఆయనతో పాటు మేము నడుస్తున్నామని మీకు తెలియచేస్తున్నాను. నేను, చంద్రబాబు నాయుడు గారిని ప్రశ్నిస్తున్నాను. వారు ఏ కమ్యూనిటీ గురించి మాట్లాడుతున్నారో, ఏ కమ్యూనిటీని అడ్డుపెట్టుకుని రాజకీయం చేద్దామని అనుకుంటున్నారో ఆ కమ్యూనిటీకి ఏమి లబ్ధి చేశారని అడుగుతున్నాను. ప్రశ్నించాల్సిన బాధ్యత ఒక శాసనసభ్యుడిగా నాపైన ఉంది కాబట్టే ప్రశ్నిస్తున్నాను. మన ప్రభుత్వం వచ్చాక "గడప గడపకు" కార్యక్రమంలో భాగంగా చాలా గ్రామాల్లో, చాలా ప్రాంతాల్లో మనం తిరుగుతూ చూస్తున్నాం. కమ్మ కులానికే చెందిన అనేక మంది రైతులకు రైతు భరోసా అందిస్తున్న ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది.

మ.1.00

అధ్యక్షా, ప్రతి కులంలో కూడా పేదవాళ్లు ఉంటారు. అటువంటి పేదవాళ్లకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం చేయవల్సిన బాధ్యత ఉందని, అమ్మ ఒడి అనే గొప్ప పథకాన్ని చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తోంది. అదే విధంగా ఎంతో మంది డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు, డ్వాక్రా గ్రూపులకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికి దక్కుతుంది. రాష్ట్రంలో చాలా గ్రూపులున్నాయి. కేవలం కమ్మ కులానికి చెందిన మహిళలు మాత్రమే సభ్యులుగా ఉన్న అనేక గ్రూపులకు కూడా ఈ రోజు వైఎస్సార్ ఆసరా పథకం క్రింద ఆర్థిక సహాయం చేసిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గారిదే. ఆ విధంగా చెప్పుకుంటూ పోతే ప్రతి పథకంలో కూడా సమన్యాయం జరుగుతోంది. ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో పేదలు నివాసం ఉంటున్న గ్రామాల్లోనే ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి పేదలకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం ఇచ్చింది. ఎక్కడా ప్రభుత్వం కులం, మతం అనేది చూడలేదు. కానీ దుష్టచతుష్టయం ప్రచారం చేస్తుంది. ముఖ్యమంత్రి గారు కేవలం ఒక కులానికి వ్యతిరేకమని ఎందుకు మాట్లాడుతున్నారని అడుగుతున్నాను. వాళ్ల

మాటలను తిప్పికొట్టాల్సిన బాధ్యత శాసనసభ్యులుగా మా మీద ఉంది కాబట్టి ఆవేదన చెందుతున్నాను. ఒక కులం గురించి మేము ఎప్పుడూ ప్రస్తావన చేయనప్పటికీ చేయవల్సిన అవసరం ఏర్పడింది కాబట్టి ఈ రోజు మీద్వారా ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఈ రోజు మేం ప్రశ్నిస్తున్నాం. 14 సంవత్సరాల పాటు చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని పరిపాలించారు. వారి కుమారుడైన లోకేశ్ గారిని ఈ రోజు ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే మొన్న ఒక కులానికి మనం వ్యతిరేకమని వారు మాట్లాడుతున్నారు. లోకేశ్ గారినే చర్చకు రమ్మనండి. 14 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని ఏలిన వారి తండ్రి గారు ఆ కులానికి ఏమి చేశారు? మూడు సంవత్సరాల కాలంలో అదే కులానికి చెందిన పేదవాళ్లకు మేమేమి చేశామో చెప్పడానికి వైట్ పేపర్ పట్టుకుని ఎక్కడికైనా చర్చకు రావడానికి మేం సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని అతను తెలుసుకోవాలని కూడా ఈ రోజు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ రోజు అన్ని విధాలుగా కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆలోచన చేసి, “అన్ని వర్గాల ప్రజలూ నాకు ముఖ్యం, అందరి అభ్యున్నతే నాకు ముఖ్యం, అన్ని ప్రాంతాల అభివృద్ధే నాకు ముఖ్యం, అమరావతిలో ఉన్న ప్రజలు నాకు ముఖ్యమే, వైజాగ్‌లో ఉన్న ప్రజలు నాకు ముఖ్యమే”, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలనేదే వారి సంకల్పం. వారు ఒక ఆలోచన దృక్పథంతో ప్రజల ముంగిట పరిపాలనను తీసుకుపోతున్నారు. మనమంతా వారితో నడిచి వెళ్తున్నామని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వం పైన విమర్శలు చేసేటప్పుడు వాస్తవాలతో చేయాలి. అలా కాకుండా అవాస్తవంగా రూ.8 లక్షల కోట్లు రాష్ట్రం అప్పు ఉందని విష ప్రచారం చేయడం ప్రతిపక్ష నాయకులకు తగదు. గత ప్రభుత్వంలో వాళ్లు కూడా అప్పు చేశారు. వారి హయాంలో రాష్ట్రానికి పెగాసస్ అనే స్పైవేర్‌ను తీసుకొచ్చారు, అదే విధంగా ఇక్కడున్న డేటాను చౌర్యం చేయడం తప్ప చేసేదేమీ లేదు. డేటా చౌర్యం చేసి రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకోవడం తప్ప వాళ్ల హయాంలో ఏమి చేశారనేది వాళ్ల మనస్సాక్షికే వదిలేస్తూ, భవిష్యత్తులో తప్పకుండా మన రాష్ట్రం పారిశ్రామిక రంగంలో అన్ని విధాలుగా ముందుకు వెళ్లబోతుందని, ఒక ఐ.టి. పారిశ్రామికవేత్తగా నేను ఈ రోజు తెలియజేస్తున్నాను. తప్పకుండా ఇన్ఫోసిస్ అదాని గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వైజాగ్ నగరానికి రాబోతున్నాయి. తప్పకుండా బీచ్ సిటీ కాన్సెప్ట్‌తో వైజాగ్‌ను డెవెలప్ చేయబోతున్నాం, తిరుపతి నగరాన్ని కూడా డెవెలప్ చేయబోతున్నాం, అదేవిధంగా ఏదైతే శ్రీసిటీ ఈ రోజు భారతదేశంలోనే టాప్ టెన్‌లో ఒకటిగా నిలిచిందో అటువంటి శ్రీసిటీ మోడల్‌లోనే ఈ రోజు కడపలో ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌ను క్రియేట్ చేయబోతున్నాం. అనేక చోట్ల ఎలక్ట్రానిక్ క్లస్టర్స్‌ను క్రియేట్ చేయబోతున్నాం. ఆ విధంగా ప్రణాళికతో, బాధ్యతతో రాష్ట్ర భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది తప్ప వాళ్ల లాగా కాదు.

అధ్యక్షా, చివరకు ఒక ఉదాహరణ చెప్పి ప్రసంగాన్ని ముగిస్తాను. కడప స్టీల్ ప్లాంట్ గురించి ప్రతిపక్ష సభ్యులు ఈరోజు ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతున్నారు. వారి హయాంలో మా నియోజకవర్గంలో చేసిన మోసం గురించి చెబుతాను. 350 ఎకరాల భూమిని వెంటెక్నాలజీస్ అనే కంపెనీకి ఇస్తున్నామని చంద్రబాబు నాయుడు గారే స్వయాన అక్కడకు వచ్చి శిలాఫలకం వేసి, పెద్ద వెంటెక్నాలజీ పార్క్ వస్తుందని చెప్పారు. హైవే రోడ్డు పక్కన 350 ఎకరాల భూమిని వెం టెక్నాలజీ పేరుతో తీసుకున్నారు. భూములిచ్చిన 300 మంది ఎస్సీ, బీసీ, పేద రైతాంగానికి బకాయి ఉన్న రూ.6.00కోట్లు ఇంతవరకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. చివరకు అక్కడ ఇంత వరకు ఏమీ రాలేదు. తీసుకున్న 350 ఎకరాల భూమిని గత శాసనసభ్యుడి తమ్ముడికి అప్పజెప్పారు. కానీ అటువంటి ఆలోచన మేం ఈ రోజు చేయడం లేదు. చక్కటి పారదర్శక విధానంతో మా ప్రభుత్వం ముందుకు పోతోంది. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది కాబట్టే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మరొకసారి మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, అదేవిధంగా ఎంత ఫైనాన్షియల్ క్రైసెస్ ఉన్నప్పటికీ, ఎంతటి కరోనా లాంటి మహమ్మారి ఇబ్బందులు పెట్టిన్నప్పటికీ, గత ప్రభుత్వం పెట్టిన అప్పు ఎక్కువగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించుకుంటూ ముందకు వెళ్తున్న ఫైనాన్స్ మినిస్టర్ గారికి, వారి టీమ్‌కు, అదే విధంగా ఇండస్ట్రీస్ మినిస్టర్ గారికి నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

(సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రకాశ్ రెడ్డి గారూ......... Only ten minutes...........

శ్రీ తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి (SRI TOPUDURTHI PRAKASH REDDY) (రాప్తాడు): థాంక్యూ అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఆర్థిక విధానాలు, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన విధానాలు, రాష్ట్రంలో అనుత్పాదక రంగం పైన పెట్టిన పెట్టుబడులు, దుబారా వ్యయాలు వంటి అన్నింటిపైనా మనం అనేక సందర్భాల్లో విన్నాం. గత ప్రభుత్వ హయాంలో వాళ్లు చేయలేని పనులన్నీ మనం అధికారంలోకి వచ్చిన తరవాత చేయాలని వాళ్లు డిమాండ్ చేస్తుంటారు. అది పారిశ్రామికరంగంలో అభివృద్ధి కావచ్చు, అమరావతి రాజధాని నిర్మాణం కావచ్చు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కావచ్చు. అనేక నియోజకవర్గాల్లో మేం ఫలానా పరిశ్రమలను తీసుకొస్తున్నాం అని చెప్పిన పరిశ్రమలేవీ వారి హయాంలో రాకపోగా కేవలం కాగితాలకే పరిమితమైంది. ఎక్కడా వారి హయాంలో పరిశ్రమలు నెలకొల్పబడలేదు. మనం అధికారంలోకి వచ్చాము కాబట్టి రాష్ట్రానికి పరిశ్రమలు రాలేదు, వాళ్లు అధికారంలోకి వచ్చినట్లైతే రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేవని ప్రచారం చేసుకునే విషయంలో వాళ్లకు

వాళ్లే సాటి. గత ప్రభుత్వ హయాంలో అనేక సమ్మిట్‌లు జరిగాయి. విశాఖపట్టణం, దావోస్ వంటి చోట్ల సమ్మిట్‌లు జరిగి ఒప్పందాలు జరిగాయి. దాదాపు రూ. 40 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయని గత ప్రభుత్వ హయాంలో వాళ్లు ప్రచారం చేసుకున్నారు. పెట్టుబడులన్నీ ఎక్కడకు వచ్చాయి, పెట్టుబడులు ఎక్కడికి పెట్టారు, దానికి సంబంధించిన ఆనవాళ్లు ఎక్కడున్నాయంటే ఏమీ కనబడదు. ఇందాక పెద్దలు చెప్పినట్లుగా గత ఐదు సంవత్సరాల్లో చూస్తే చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చేటప్పటికి రాష్ట్రానికి ఉన్న అప్పు దాదాపు రూ.60 వేల కోట్లు. ఆయన అధికారం నుండి దిగిపోయే వరకు ప్రభుత్వం చేసిన అప్పు దాదాపుగా రూ.2 లక్షల కోట్లకు చేరింది. ఆయన హయాంలో అప్పులు చేసి పోయారు తప్ప చెప్పుకోవడానికి ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. పోనీ పెద్ద పరిశ్రమలు తీసుకొచ్చారా అంటే అదీ లేదు. పోనీ ఆదాయాన్ని పెంచేందుకు ఏవైనా మార్గాలు అన్వేషించారా అంటే ఏమీ లేదు. చివరకు ఆయన హయాంలో చేసిన అప్పును కూడా ఈ రోజున మన ప్రభుత్వం వడ్డీలతో సహా తిరిగి చెల్లించే పరిస్థితి దాపురించింది. జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత దాదాపుగా రూ.60-70 వేల కోట్ల మేర ఆయన చేసిన అప్పుకు వడ్డీ రూపంలో కడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. అయినప్పటికీ వాళ్లు చేసే ప్రచారం అందుకు భిన్నంగా ఉంది. మన రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టివేయబడిందని వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాళ్లకు అనుకూలంగా ఉన్న పచ్చ మీడియా, పచ్చ పత్రికల ద్వారా రాసే రాతల ద్వారా ప్రజలను భ్రమల్లోకి నెట్టే కార్యక్రమాన్ని చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థలైన నీతి ఆయోగ్, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారు ప్రకటించిన వివరాల ప్రకారం మన ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత కేవలం రూ.1 లక్ష 15 వేల కోట్లు అప్పుల క్రింద తీసుకొచ్చినట్టుగా చెప్పారు. కానీ ఈ రోజు మనకున్న అప్పు దాదాపుగా రూ.3 లక్షల 80 వేల కోట్లు. మనం దాదాపుగా రూ.1 లక్ష 65 వేల కోట్లు నేరుగా Direct Benefit Transfer ద్వారా అర్హులైన లబ్ధిదారులు పేద ప్రజల ఖాతాల్లోకి జమ చేశాం. ఆ విధంగా పేద ప్రజల ఖాతాలకు జమ చేశాం కాబట్టే ఈ రోజు మనం "గడప గడపకు ప్రభుత్వం" అనే కార్యక్రమం సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లినా పేద ప్రజల ముఖాల్లో సంతోషం కనబడుతోంది, పేదల ముఖాల్లో ఆత్మ విశ్వాసం కనబడుతోంది. 2019 ఎన్నికలకు ముందు ప్రచారం నిమిత్తం మేం గడప గడపకు పేద ప్రజల ఇంటికి వెళ్లినప్పుడు వాళ్ల కళ్లలో దైన్యం పేదతనం, కళ్లలో నిట్టూర్పు చూసిన పరిస్థితి ఉండేది. ఎందుకంటే చంద్రబాబు నాయుడు గారి హయాంలో రాష్ట్రంలోని మహిళలను మోసం చేశారు. డ్వాక్రా సంఘాలు బ్యాంకులకు బకాయి పడ్డ అప్పును మాఫీ చేస్తానన్నారు, డ్వాక్రా సంఘాలను, సహకార సంఘాలను, వేల సంఘాలను వారు నిర్వీర్యం చేశారు. అందులో NPA (Non Performing Assets) కూడా ఉన్నాయి. అలాగే వారి

హయాంలో రైతుల రుణ మాఫీ చేస్తామని అన్నారు, బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలను కూడా మాఫీ చేస్తామని చెప్పారు. వారి హయాంలో బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామంటే, అప్పటివరకు అప్పు చేయని మహిళలు కూడా ఉన్న బంగారు నగలను తీసుకువెళ్లి బ్యాంకుల్లో తాకటు పెట్టి రుణం క్రింద అప్పు తీసుకున్నారు. చివరకు వాళ్లందరూ అప్పుల ఊబిలోకి నెట్టివేయబడ్డారు. వారి హయాంలో అనేక విధాలుగా, అనేక రంగాల్లో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన గత ప్రభుత్వం కేవలం ఐదు సంవత్సరాల కాలం ప్రచారంతో మాత్రమే సరిపెట్టింది, ప్రజలను మభ్య పెట్టింది. నిన్న జరిగిన చర్చ కూడా అందుకు సంబంధించినదే. చివరికి గత ప్రభుత్వ హయాంలో అమరావతి పరిధిలోని రైతులను మోసం చేసి, పది లక్షల రూపాయల విలువ చేయని ఎకరం భూమిని మేం అభివృద్ధి చేస్తాం, ఇక్కడ సింగపూర్ లాంటి రాజధానిని నిర్మిస్తామని, దరిమిలా రైతులకు ఇవ్వబోయే ప్లాట్లు కమర్షియల్ ప్లాట్లు కావచ్చు, డొమెస్టిక్ రెసిడెన్షియల్ ప్లాట్లు కావచ్చు భూములు కోట్ల రూపాయల విలువ చేస్తాయని గత పాలకులు ప్రజల్లో భ్రమలు కల్గించి వాళ్లను నమ్మించి మోసం చేశారు. వాస్తవానికి అది సాధ్యపడదనే విషయం చంద్రబాబు నాయుడు గారికి కూడా తెలుసు. అమరావతి రాజధాని నగర నిర్మాణం సాధ్యమవుతుందని ప్రగల్భాలు పలికిన చంద్రబాబునాయుడు గారు వారి హయాంలో అందు నిమిత్తం సంవత్సరానికి రూ.1 వెయ్యి కోట్లు మాత్రమే ఎందుకు ఖర్చు పెడతారు? రూ.1 లక్ష 10 వేల కోట్లు కేవలం మౌలిక వసతుల అభివృద్ధి నిమిత్తం ఖర్చు చేయాల్సిన అవసరం ఉన్నప్పుడు వారి హయాం ఐదు సంవత్సరాల్లో కనీసం రూ.40-50 వేల కోట్లైనా ఖర్చు పెట్టి ఉండేవారు. అది సాధ్యం కాదనే విషయం ఆయనకు కచ్చితంగా తెలుసు. సాధ్యపడనిది, ఎవరూ కట్టలేని నిర్మాణం అని ఆయనకు తెలిసినా కూడా ప్రజలను జీవిత కాలం మోసం చేస్తూ, ప్రచారంతో పబ్బం గడిపి ఒక నాయకుడిగా చలామణి అయిన పరిస్థితి. ఎందుకంటే తనంతట తాను వెలుగులోకి వచ్చే అవకాశం వారికి లేదు. ఎన్టీ రామారావు గారి పేరు చెప్పుకోకపోతే చంద్రబాబు నాయుడు గారికి ఏమి ఉండదు.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మూడేళ్ల నుండి గత ప్రభుత్వం చేసిన అప్పులు చెల్లిస్తూనే ఉన్నాము. చంద్రబాబు నాయుడు గారి హయాంలో చేసిన అప్పుల పైన వడ్డీలు కట్టడమే కాకుండా, విద్యుత్తు డిస్కామ్స్, విద్యుత్తు పంపిణీ సంస్థలకు ఎగ్గొట్టిన బకాయిలు, పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఎగ్గొట్టిన బకాయిలు, విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఇండస్ట్రీస్ సబ్సిడీ బకాయిలు, ఆరోగ్యశ్రీ బకాయిలు, సివిల్ సప్లైస్‌కు సంబంధించిన బకాయిలు అన్నీ కలిపి దాదాపుగా రూ.1 లక్ష కోట్ల భారాన్ని మన ప్రభుత్వం పైకి నెట్టి చంద్రబాబు నాయుడు గారు అధికారం నుండి దిగిపోయారు.

బాధ్యత కల్గిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ముందుకొచ్చారు. కుటుంబ పెద్దగా గత ప్రభుత్వంలో చలామణి అయిన చంద్రబాబు నాయుడు గారు దేశ దిమ్మరిలా తిరుగుతూ, కుటుంబాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి ఇల్లు వదిలి వెళ్లిపోతే ఆ కుటుంబానికి పెద్ద దిక్కై జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పును వడ్డీతో సహా చెల్లిస్తున్నారు.

మ.1.10

చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఎటువంటి పరిస్థితి ఉండేదో మనం చెప్పవలసిన అవసరం లేదు. C&AG report says previous Naidu's Government pushed Andhra Pradesh into deep debts. ఈ విధంగా 2019వ సంవత్సరంలో కాగ్ నివేదిక ద్వారా మనకు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో అనుత్పాదక రంగంలో పెట్టిన పెట్టుబడుల వల్ల, దుబారా వ్యయాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టివేయబడిందని కాగ్ చెప్పింది. రాష్ట్రంలో నారా లోకేశ్ వల్ల లక్ష కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని 2019వ సంవత్సరం ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ గారు గుంటూరు సభలో చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఎటిఎమ్ మాదిరిగా వాడుకుంటున్నారని నరేంద్ర మోదీ గారు కూడా చెప్పారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన రెడ్డి గారు ఏమి సాధిస్తారు, ఖజానాలో డబ్బులు ఎక్కడ ఉన్నాయని యనమల రామకృష్ణుడు గారు జూన్, 2019వ సంవత్సరంలో మనం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట్లాడారు. "కేవలం రూ.100కోట్లు మాత్రమే రాష్ట్ర ఖజానాలో ఉన్నాయి. నెల జీతాలకు కావలసిన డబ్బులు సుమారు రూ.7కోట్లు. జీతాలకు డబ్బులు ఎక్కడ నుంచి తెస్తారు? రుణపరిమితి వరకూ తీసుకురాగలిగే అప్పులన్నీ మేము తీసుకువచ్చి ఖర్చు చేశాము. ఇప్పుడు ఈ ప్రభుత్వానికి ఏ బ్యాంకులు అప్పులిస్తాయని" ఆయన ఆనాడు మాట్లాడారు.

అధ్యక్షా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని మేము గత 20 సంవత్సరాల నుంచి చూస్తున్నాము. ఆయన ఎంతో క్రమశిక్షణతో తన వ్యాపార సంస్థలను నడిపించిన వ్యక్తి. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో దుబారా వ్యయాన్ని తగ్గించారు. ప్రచారాల ఆర్భాటాల కోసం జరిగే వ్యయాన్ని ఆయన పూర్తిగా తగ్గించారు. మన రాష్ట్రంలో ప్రతి రూపాయిని పేద ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ఖర్చు చేసే విధానాన్ని తీసుకువచ్చారు. నేడు money circulation జరుగుతున్న కారణంగా కొవిడ్ సమయంలో కూడా అనేకమంది ప్రజలు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడ్డారు. రూ.100కోట్ల పథకాలు ప్రజల కోసం ఖర్చు చేస్తే కేవలం రూ.10కోట్లు మాత్రమే క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజలకు చేరుతున్నాయని గతంలో స్వర్గీయ రాజీవ్‌గాంధీ చెప్పారు. మనం

ఇప్పటివరకూ డిబిటి ద్వారా ఖర్చు చేసిన రూ.1.65లక్షల కోట్లలో ప్రతి రూపాయి నేరుగా ప్రజల ఖాతాల్లోకి చేరింది.

అధ్యక్షా, మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం కోసం అనేక మంది పారిశ్రామికవేత్తలు నేడు ముందుకు వస్తున్నారు. నేడు రాష్ట్రంలోని పేద ప్రజల కోసం జగనన్న 30లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని మహిళలందరికీ ఒక అన్నలా ఇళ్ల నిర్మాణం చేస్తున్నారు. నేడు రాష్ట్రంలో సుమారు 21లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. 30లక్షల ఇళ్ల పట్టాల విలువ దాదాపు రూ.1.50లక్షల కోట్లు. నేడు రాష్ట్రంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం విలువ దాదాపు రూ.50వేల కోట్లు. దాదాపు రూ.2లక్షల కోట్ల ఆస్తిని జగన్మోహన్ రెడ్డి గారు ఈ రాష్ట్రంలో మహిళలకు ఇస్తున్నారు. పారిశ్రామిక వాడలను కూడా జగనన్న కాలనీల వద్ద ఏర్పాటు చేసి ఇళ్లను పొందిన మహిళలందరికీ అక్కడే ఉపాధి కల్పించే ఆలోచన కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు.

అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఎన్ని నిధులు ఖర్చు చేసినా అవి పేదలకు చేరకుండా పెద్దలకు మాత్రమే చేరాయి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను దృష్టిలో పెట్టుకుని జగన్మోహన్‌రెడ్డి గారు నేరుగా ప్రజల ఖాతాల్లోకి డబ్బులు చేరే విధంగా పథకాలను అమలు చేయడం మనమంతా నేడు చూస్తున్నాము. విద్య అనేది తరగని ఆస్తి. అమ్మ ఒడి మరియు సంపూర్ణ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన పథకాల ద్వారా పేద పిల్లలు మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లడం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం జరుగుతోంది.

అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో మహిళల్ని మోసం చేస్తూ వారిని అప్పుల ఊబిలోకి నెట్టివేసింది. నేడు మహిళల్ని కాపాడుతూ డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయడం జరుగుతోంది. 45 సంవత్సరాలు దాటిన మహిళలకు "చేయూత" పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది. దీనివల్ల మహిళలంతా నేడు తమ గృహాలను కుటీర పరిశ్రమలుగా మార్చుకునే అవకాశాన్ని జగన్మోహన్‌రెడ్డి గారు కల్పించారు.

(ప్యానల్ స్పీకర్ శ్రీ చింతల రామచంద్రా రెడ్డి అధ్యక్షస్థానం వహించారు.)

అధ్యక్షా, గత 38నెలలుగా చూస్తే, నేడు మన రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడం కోసం అనేక పరిశ్రమలు ముందుకు వస్తున్నాయి. గత మూడేళ్లలో మన రాష్ట్రంలో గణనీయమైన పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. గత మూడు సంవత్సరాల్లో 96 భారీ, అతి భారీ పరిశ్రమలు, 28,247 MSME సంస్థలు మన రాష్ట్రంలో ఉత్పత్తిని ప్రారంభించి 2,48,122 మందికి మన రాష్ట్రంలో ఉద్యోగాలను

కల్పించడం మన రాష్ట్రానికి రూ.47,490కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రంలో 61 భారీ, అతి భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. వాటి ద్వారా రూ.1.50లక్షల కోట్ల పెట్టుబడులు మన రాష్ట్రానికి వచ్చాయి. 1.77లక్షల మందికి మన రాష్ట్రంలో ఉద్యోగాలు రాబోతున్నాయి. భవిష్యత్తులో మన రాష్ట్రానికి రూ.2.19లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి. దానివల్ల 3.19లక్షల మందికి ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి.

అధ్యక్షా, గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.80వేలకోట్ల పెట్టుబడులు మనం తీసుకు రాబోతున్నాము. ముఖ్యమంత్రి గారు నేడు మన రాష్ట్రంలో పోర్టులను, మెగా ఫుడ్ పార్కులను, రాష్ట్ర వ్యాప్తంగా mega Pumped-Storage Hydropower projectsను తీసుకు రాబోతున్నారు. గత ప్రభుత్వంలో సబ్సిడీల పేరుతో దోపిడీ జరిగేది. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు పెండింగ్‌లో ఉంచిన సబ్సిడీలను జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తర్వాత చెల్లించడం జరిగింది. గత ప్రభుత్వంలో భూముల ధరలు బాగా ఎక్కువగా ఉన్నప్పటికీ నేడు పారిశ్రామిక వేత్తలకు జగన్మోహన రెడ్డి గారు వందల కోట్ల విలువైన భూములను తక్కువ ధరకే ఇవ్వడం జరుగుతోంది. గతంలో కేవలం రియల్ ఎస్టేట్‌గా చేస్తే నేడు జగన్మోహన్ రెడ్డి గారు ఎక్కడా అవినీతికి అవకాశం లేకుండా లీజు ద్వారా పరిశ్రమలకు భూములిచ్చే విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. 7 సంవత్సరాలు కంటిన్యూగా పరిశ్రమను నడిపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన తర్వాత మాత్రమే ఆ భూమిని పారిశ్రామిక వేత్తలకు రిజిస్ట్రేషన్ చేస్తామనే విధానాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చారు.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. నేడు రాష్ట్రంలో మంచి వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రతి రిజర్వాయరులో నీరు పుష్కలంగా ఉంది. రైతులు చాలా ఆనందంగా ఉన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాము. గ్రామ–వార్డు సచివాలయాల్లో దాదాపు 1.30లక్షల మందికి ఉద్యోగాలిచ్చాము. చంద్రబాబు నాయుడు గారి హయాంలో నిరుద్యోగుల కోసం ఏనాడూ నోటిఫికేషన్లు ఇచ్చిన పరిస్థితి లేదు. ఎంతసేపూ మోసపు మాటలతో, ప్రచార ఆర్భాటాలతో కాలం గడిపారు తప్ప ప్రజలకు పనికొచ్చే పనులను వారు ఏనాడూ చేపట్టలేదు. దేశవ్యాప్తంగా మన గురించి చాలా గొప్పగా చెప్పుకునే విధంగా గ్రామ–వార్డు సచివాలయ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చారు. ఆ సచివాలయ వ్యవస్థలో వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం అమలుచేస్తోన్న ప్రతి పథకం కూడా నేరుగా గ్రామాల్లోని ప్రతి ఇంటికీ అందే విధంగా అమలు చేస్తున్నారు. ఈ విధంగా దేశంలో ఎక్కడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు.

మ.1.20

దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి రెండు వేల జనాభాకు ఒక గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేసిన విధానాన్ని అభినందించని రాష్ట్రం లేదు. గౌరవ ప్రధానమంత్రి గారు కూడా గ్రామ సచివాలయ విధానాన్ని కొనియాడారు. స్థానిక ప్రజలకు ఎటువంటి సేవలు కావాలన్నా గ్రామంలోనే లభించే విధంగా అందుబాటులోకి తీసుకొచ్చింది ఈ ప్రభుత్వం. అలాగే ప్రతి గ్రామంలో రైతులకు కావల్సిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు స్థానిక రైతు భరోసా కేంద్రాల్లోనే లభించడం, భూసార పరీక్షలు, పంటల సాగుబడికి అవసరమైన సలహాలు, సూచనలు అందించడం మనం చూస్తున్నాం. ప్రజల వద్దకే పరిపాలన తీసుకురావాలంటూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్ స్థాపన చేసింది జగన్మోహన్ రెడ్డి గారని ఘంటా పథంగా చెప్పవచ్చు. అదే విధంగా డా.బీఆర్.అంబేడ్కర్ గారు సామాజిక న్యాయం కోసం పోరాడారు, భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిచారు. కానీ ఆచరణ విషయంలో చూస్తే సామాజిక న్యాయాన్ని చేసి చూపించింది మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారే.

ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లో మీడియా ద్వారా చేస్తున్న ఎటువంటి ప్రచారాన్ని కూడా ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈ ప్రభుత్వ పరిపాలన, జగన్మోహన్ రెడ్డి గారు ఉన్నంత కాలం, ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉంటాయని మనవి చేస్తున్నాను. రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ కల్పన చేస్తామని కూడా తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే రాష్ట్రాన్ని ప్రతి అక్క, చెల్లెమ్మనీ తన సొంత అక్క, చెల్లెమ్మలలాగా భావిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు ఈ రాష్ట్రంలో పరిపాలిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక మంచి చేయాలనే తపన పడుతున్న ముఖ్యమంత్రి గారు, ప్రతి అవ్వా, తాతను తన గుండెల్లో ఉంచుకుని కాపాడుకునే ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి గారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అన్న మాట ప్రకారం సంక్షేమ క్యాలెండర్‌ను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. అమరావతి విషయంలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఈ ఎల్లో మీడియా వారు. అమరావతి విషయంలో ముప్పై వేల ఎకరాల ప్రభుత్వ భూమి కావాలంటే ఆ మాటను ఎడిట్ చేసి జగన్మోహన్ రెడ్డి గారు ఒప్పుకున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆనాటి ఆర్థిక పరిస్థితులను గమనిస్తే చంద్రాబాబు నాయుడు గారి హయాం లోనే ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల్లోనే అప్పులు తీసుకొచ్చే పరిస్థితులు ఉండగా అమరావతిని ఎందుకు అభివృద్ధి చేయలేదు? ఆయన సింగపూర్, హాంకాంగ్, బీజింగ్, అమెరికా వంటి పలు దేశాలు వెళ్లొచ్చి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రాజధాని నిర్మిస్తున్నాను అంటూ ఇక్కడ గ్రాఫిక్స్ చూపించారు, దిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తున్నామని

చెప్పారు. కాని అమరావతిని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారు? కేవలం ప్రచారం చేసుకుని, ప్రజలను మోసం చేశారు తప్ప అభివృద్ధి చేయలేదు. ఆ మోసాన్ని ప్రజలు గుర్తించారు. ఈ చంద్రబాబు గారికి వయసు దాటిపోయింది, 80 సంవత్సరాలకు సమీపంలో ఉన్నారు. ఏమి మాట్లాడుతున్నారో ఆయనకు తెలియడం లేదు, ఆచరణ సాధ్యం కాని విధంగా మాట్లాడుతున్నారు. ఒక ప్రాంత ప్రజలతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల్ని నమ్మించారని తెలుసుకున్న తరవాత రాష్ట్ర ప్రజలంతా 2019 ఎన్నికల్లో ఓడించారు. 600 హామీల్ని ఇచ్చి ప్రజలందర్నీ మోసం చేశారు. మళ్లీ ఓట్లు అడగడానికి వచ్చారంటూ ప్రజలంతా తిరస్కరించారు. అటువంటి నాయకుడిని కానీ, ఆయనకు సంబంధించిన ఎల్లో మీడియా ప్రచారాల్ని కానీ ప్రజలు నమ్మవద్దని తెలియజేస్తున్నాను. రాష్ట్రం సుభిక్షంగా, సుస్థిరంగా ఉన్న ఒక నాయకత్వంలో ఉందని ప్రజలందర్నీ కాపాడుకుంటూ ఇదే విధానంలో ముందుకు వెళుతుందని రాష్ట్ర ప్రజలందరికీ మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ అబ్దుల్ హాఫీజ్ ఖాన్ (SRI ABDUL HAFEEZ KHAN) (కర్నూలు): Sir, Andhra Pradesh State under the dynamic leadership, visionary leadership, futuristic leadership with a transparent governance, with a growth oriented approach under the leadership of Hon'ble Chief Minster, Sri Y.S.Jagnamohan Reddy sir is marching ahead రాష్ట్రంలోని పరిశ్రమలు, పెట్టుబడులు, జీఎస్‌డీపీ పర్‌క్యాపిటా ఇన్‌కం చూసుకున్నా కాని చంద్రబాబు నాయుడు గారికి, మా నాయకుడికి ఎక్కడా పోలికలు కనిపించడం లేదు. ఆయనకు మొత్తం నెగటివ్ గ్రోత్ ఉంటే మా నాయకునికి పాజిటివ్ గ్రోత్ ఉంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ 11.43 శాతంగా ఉంది. Whereas, National GDP 8.9 percent, Per-capita Income in Andhra Pradesh State రూ.2.00 లక్షలు ఉంటే National Per-capita Income Rs.1.49 lakhs. అన్నింటిలోనూ పాజిటివ్ గ్రోత్, పాజిటివ్ అప్రోచ్, పారదర్శకతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్రోత్ రేట్ పెంచుకుంటూ పోతుంటే ప్రతిపక్ష పార్టీ నాయకులు మాత్రం బురద చల్లడం ఆ పార్టీకి చెందిన పసుపు మీడియాలో, పత్రికల్లో అసత్యాలు రాయడం, చూపించడం జరుగుతోంది. దోమలను చంపి, దోమలపై దండయాత్ర అంటూ పత్రికల్లో ఫొటోలు వేయించుకున్న, ప్లెక్సీలు వేయించుకున్న గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో Aditya Birla Group, ATC Tyres, Bangaru, Bhujanga and Adani వంటి కంపెనీలన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నాయి. ఇవన్నీ చూస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసలు అభివృద్ధి జరగడం లేదు, పెట్టుబడులు రావడం లేదు, పరిశ్రమలు రావడం లేదు, ఉపాధి కల్పించడం లేదంటూ ప్రభుత్వంపై చెడు ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి

పనులను చూస్తుంటే ప్రతిపక్ష పార్టీకి ఎంతటి కడుపు మంట అంటే.. అభివృద్ధి అన్నది కేవలం చంద్రబాబు నాయుడు గారే చేస్తారు ఎవరూ చేయలేరు అని చెప్పుకుంటారు తప్ప, ఇతరులు చేసిన అభివృద్ధిని గురించి వారు మాట్లాడరు, చూడలేరు, చెప్పలేరు. ఇటువంటి నీచమైన రాజకీయం చేస్తారు. గత మూడు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో Ninety Nine(99) large and mega industries with Rs.56,000 cores of investment has come into the State of Andhra Pradesh which will be creating 62,000 employment opportunities అని మీకు తెలియజేస్తున్నాను. MSME's, which is very strong resource for employment creation, 35,181 MSMEs with Rs.9,742 Crores of investment with a job creation of 2 lakh has come in these last 3 years under the dynamic leadership of Chief Minister sir.

కానీ ప్రతిపక్ష పార్టీ నాయకులు, సభ్యులు మాత్రం ఏమీ జరగడం లేదు, వచ్చిన పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారంటూ వారు చెప్పిందే, చేసిన అభివృద్దే నిజం అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. కరోనా కారణంగా నష్టపోయిన పరిశ్రమల వారు పునరుద్ధరించుకుని వ్యాపారం చేయగలుగుతున్నాయి. కార్మికులకు జీతాలు ఇవ్వగలుగుతామా? Can we cope up అంటూ నిరాశ, నిస్పృహలలో ఉండగా గౌరవ ముఖ్యమంత్రి గారు under his leadership restart package గా రూ.1,700 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చారు. మరో రూ.1,100 కోట్ల విద్యుత్ బిల్లులను సర్దుబాటు చేశారు.

ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్న 56 లక్షల మంది ఉద్యోగులకు, వారంతా పనిచేస్తున్న సంస్థల్లో వారికి ఉద్యోగ భద్రత కల్పించారు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. కాని, ప్రతిపక్ష పార్టీ, నాయకులు మాత్రం జగన్మోహన్ రెడ్డి గారు కేవలం సంక్షేమ పథకాలకే పరిమితమై ప్రజలకు డబ్బు పంచుతున్నారు, అప్పులు చేస్తున్నారు, వారు గొప్ప పరిపాలన అందించారంటూ ప్రతిరోజు అబద్ధాలు, ప్రచారం చేసుకుంటున్నారు. ఈ రోజుకు ఈ ప్రభుత్వం ఏర్పడి 39 నెలలు కావస్తోంది. We can proudly say that in the State of Andhra Pradesh so much of industrial infrastructure development is happening అని చెప్పేందుకు ఇప్పుడు చెప్పిన గణాంకాలే ఉదాహరణగా చెప్పవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద సముద్ర తీరం ఉండగా ప్రతి 50 కి.మీ లకు ఒక ఫిషింగ్ హార్బర్, ఒక పోర్టు నిర్మించాలని కావలసిన ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని కాని గతంలో ఎన్నడూ ఆలోచన చేయలేదు.

మ.1.30

పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయాలని చంద్రబాబునాయుడు గారికి ఎప్పుడైనా ఆలోచన వచ్చిందా? 14సంవత్సరాలు ముఖ్యమంత్రి, 40సంవత్సరాల ఇండస్ట్రీ అని, 10 టీవీ ఛానల్స్, 10పేపర్లు, వాళ్లకు ముదిరిపోయిన గొప్ప మెదళ్లు ఉన్నాయి కదా సార్! మరి వాళ్లకు ఎందుకు ఐడియా రాలేదు? ఈ రోజు మేము గొప్పగా చెబుతున్నాము. Under the Leadership of CM Sir, Y.S.Jagan Mohan Reddy garu, 4 ports and 9 shipping harbours are being constructed and it would be a great asset to the State of Andhra Pradesh అని మీద్వారా తెలియజేస్తున్నాను.

సర్, ఎగుమతుల్లో గత ప్రభుత్వం సింగిల్ డిజిట్‌లో కాదు కదా, మైనస్ డిజిట్స్‌లో ఉన్నారు. కానీ మన ప్రభుత్వం వచ్చిన ఈ మూడు సంవత్సరాల్లో ఎగుమతుల్లో చూసుకుంటే దేశంలో 9వ స్థానంలోకి వచ్చాము. గత సంవత్సరం 20వ స్థానంలో ఉంటే ఈ సంవత్సరం 9వ స్థానంలోకి వచ్చాము. 2019-20లో లక్ష కోట్ల రూపాయలతో మనం ఎగుమతి చేస్తుంటే, 2020-21లో రూ.1,24,000కోట్లతో, 2021-22లో రూ.1,43,000కోట్లతో ఎగుమతి చేస్తున్నాము. If the Government is not supportive, if the Government is not cooperative, then how can such kind of exports growth will happen in the State of Andhra Pradesh? అందరూ ఇక్కడి నుంచి వెళ్లిపోతున్నారు, మేమేదో సహకరించడం లేదు, మాకు అసలు విజనే లేదని వాళ్లు పెయిడ్ ఆర్టికల్స్ కూడా రాపిస్తారు. ఏ ముఖ్యమంత్రికి అయినా ఇలాంటి ఆలోచన ఉంటుందా? మా ముఖ్యమంత్రిగారు ప్రతి ఒక్కరికీ మేలు చేయాలని ఆలోచించే మనిషి. ఒకవైపు వెల్ఫేర్, ఒకవైపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఒకవైపు ఇండస్ట్రియల్ గ్రోత్ కావాలని ఆలోచించే విజన్ ఉన్న గొప్ప వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు.

సర్, ఈ రోజు వైజాగ్-చెన్నై కారిడార్, చెన్నై-బెంగళూరు కారిడార్, మరీ ముఖ్యంగా హైదరాబాదు-బెంగళూరు కారిడార్, అదే విధంగా, ఇండస్ట్రియల్ పార్క్స్‌లో జాబ్ క్రియేషన్ మరియు పెట్టుబడులకు కూడా ఈ రోజు ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో మంచి అడుగులు పడుతున్నాయి.

ఇందాకే గౌరవ సభ్యులు పార్థసారథి గారు చెప్పారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను దక్కించుకోడానికి సౌత్ ఇండియాలో ఉండే ఎస్టాబ్లిష్డ్ స్టేట్స్ అయిన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు పోటీ పడితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం with thousand crores of Grant-in-Aid ఆ పార్క్‌ను ఈ రోజు దక్కించుకుందీ అంటే అది ముఖ్యమంత్రిగారి విజన్, ఆయన ఆలోచనా విధానం వల్లనే అని మీద్వారా తెలియజేస్తున్నాను. ఈ పార్క్ వల్ల రూ.25,000కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి. కొప్పర్తిలో YSR Jagananna Mega Industrial Hub (YSR JMI Hub)ను ఏర్పాటుచేశారు. దీని ద్వారా సుమారు రూ.25,000కోట్ల

పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉంది. అదే విధంగా ప్రత్యక్షంగా 20,000మందికి, పరోక్షంగా 15,000మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కొప్పర్తిలోనే వైఎస్సార్ ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను రూ.730కోట్లతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, కొప్పర్తిలోనే, 225ఎకరాల్లో పవర్ ఎక్విప్‌మెంట్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను, 1,000ఎకరాల్లో టెక్స్‌టైల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను కడుతున్నాము. కానీ, ఎక్కడా కూడా మనం గొప్పగా చెప్పుకోవడం లేదు. నిజంగా అది చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. మన ప్రభుత్వం ఎంతో పని చేస్తోంది. He has brought reforms, not only in the social welfare, not only in the transparency, not only in the door step delivery of groceries, but also he has created a great investment opportunites for the State of Andhra Pradesh. That is the reason why the State of Andhra Pradesh has got No.1 rank in the ease of doing business.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

సర్, only seven months of investments చూస్తే, ఇది దక్కన్ క్రానికల్ వార్తా పత్రిక సర్. రూ.40,361కోట్ల పెట్టుబడులతో మొత్తం ఇండియాలోనే నంబరు వన్ స్థానంలో, number one destination for Industrial Investment is State of Andhra Pradsh under the leadership of CM, Y.S. Jagan Mohan Reddy Sir అని మీకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

సర్, Multi Model Logistic Parks అన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని విశాఖపట్టణం, అనంతపురం, కాకినాడ, కొప్పర్తి, భావనపాడు, రామాయపట్టణం, మచిలీపట్టణం మరియు ఓర్వకల్లు ప్రాంతాలలో మనం ఎస్టాబ్లిష్ చేస్తున్నాము.

"It's not a good place to do business. There is too much of political intervention, it's not a place for Foreign Investors" అని చెప్పి చంద్రబాబునాయుడిగారి కాలంలో మాకీ అండ్ అసోసియేట్స్, జపనీస్ వాళ్లు చెప్పారన్నది ప్రతి ఒక్కరికీ తెలుసు. కానీ, వాళ్ల లాగా గ్లోబల్ ప్రచారం చేయడం మనకు రాదు. ఉన్నది ఉన్నట్టుగా చెప్పుకోవడం కూడా మనకు సరిగా రావడం లేదేమోనని నాకు ఈ రోజు బాధ కలుగుతోంది. ఈ రోజు ఎన్ని వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయి, ఎన్నో పెద్ద కంపెనీలు వచ్చాయి, ఇంత జాబ్ క్రియేషన్, ఇంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ ఈ రోజు జరుగుతోంది.

అదే విధంగా సీ ఫ్రంట్‌లో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు వస్తున్నాయంటే, ఒక విజన్ ఉన్న లీడర్ వల్లనే ఈ రోజు ఇంత గొప్పగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోర్టు బేస్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసుకోగలుగుతున్నామని మీద్వారా తెలియజేస్తున్నాను.

సర్, మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు విశాఖపట్టణంలో IT startup destination చేస్తున్నారు, బీచ్ ఐటీని ప్రపోజ్ చేస్తున్నారు. చంద్రబాబునాయుడుగారికి ఎందుకు రాలేదు ఆ ఆలోచన? విశాఖపట్టణం అంటే ఎందుకు ఆయనకు అంత బాధ? హైదరాబాదుతో పోటీ పడి విశాఖపట్టణంలో ఈ రోజు అంతో, ఇంతో మౌలికవసతులు, పరిశ్రమలు ఉన్నాయంటే అది రాజశేఖర రెడ్డిగారి పుణ్యమే అని మీద్వారా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎంతసేపూ హైదరాబాదుని తానే కట్టించాను అని చెప్పుకునే మనిషి చంద్రబాబునాయుడుగారు. హైదరాబాదుకు 400సంవత్సరాల చరిత్ర ఉంది. హైదరాబాదుకు world's most richest person Ruler గా ఉండేవారు. చంద్రబాబునాయుడుగారు హైదరాబాదుకు ఏదో కొంచెం చేసి, అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని, మాకు నీతులు చెబుతారు. ఆయన నిజాయితీపరుడు అని వాళ్ల శాసనసభ్యులు చెబుతుంటే ఆ మాటలు వినే ఖర్మ మాకు పడుతోంది సర్.

సర్, దావోస్‌కు ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు గ్రీన్ ఎనర్జీ పైన, బైజూస్‌తో ఒప్పందం చేసుకోవడం, ఆయన మాట్లాడిన తీరును చూసి ఎంతోమంది ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని చెప్పుకోడానికి ఈ రోజు మాకు చాలా గర్వంగా ఉంది. కానీ, చంద్రబాబునాయుడుగారు వెళ్లినప్పుడు వాళ్ల వార్తా పత్రికల్లో ఏమి రాశారో తెలుసా సర్? "చంద్రబాబునాయుడుగారికి రెండు రోజులు జ్వరం వచ్చింది, అయినా సరే ఆయన పడుకోలేదు, సమావేశాలు పెడుతూనే ఉన్నారు, కనీసం స్నానం కూడా చేయలేదు" అని రాశారు. ఇవన్నీ అవసరమా సర్? ఇంత బిల్డప్ అవసరమా? నిజంగా ఆయనకు జ్వరం ఉంటే సమావేశాలు పెట్టగలుగుతారా? ఇదంతా బిల్డప్. కోటు వేసుకొని, MoUs అని లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, మొత్తం దొంగ MoUs సంతకం చేయించిన మనిషి చంద్రబాబునాయుడుగారు. ఈ రోజు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు whatever we can deliver that should only be promised అని ఈ రోజు on the ground మనం డెలివర్ చేస్తున్నాము. Whether, it is electricity, roads or Lands, whatever the logistical support, whatever the Government procedural support is needed, and whatever transparency that is expected by the Industrialist, that is what we are delivering sir.

సర్, ఒక్క మాట చెప్పి ముగిస్తాను. Yokohama Industries Chairman గారు మంచి ఇండస్ట్రియలిస్ట్, మనకు బ్రాడ్ అంబాసిడర్ కూడా. ఈ రోజు మనకు ease of doing business లో ఇంత మంచి పేరు, more than 98 per cent ర్యాంకింగ్ వచ్చిందీ అంటే ఎవరితో పోటీ చేస్తున్నాము సర్. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, అంటే ఎస్టాబ్లిష్డ్ స్టేట్స్‌తో, ఎస్టాబ్లిష్డ్ ఇండస్ట్రియలిస్ట్స్‌తో, వాళ్లందరితో under the Leadership of Jagan Mohan Reddy garu పోటీ పడితేనే వచ్చింది. The best State for ease of doing business అని ఈ రోజు చెప్పడం జరుగుతోంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

Yokohama Industries Chairman ఒక గొప్ప వ్యాపారవేత్త. ఆయన స్టేజ్ మీద మాట్లాడుతూ "ఇండస్ట్రియలిస్టు ప్రభుత్వం చుట్టూ తిరగాలి, కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం మా చుట్టూ మొత్తం ప్రభుత్వ వ్యవస్థ అంతా తిరిగి మాకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతీ అనుమతి, ప్రతీ చోటా, ప్రతి స్టెప్‌లో మమ్మల్ని మానిటర్ చేసి వాళ్ల లాజిస్టికల్ సపోర్ట్‌తో ఈ రోజు ఎంతో సహాయసహకారాలు అందించారని, మన ముఖ్యమంత్రిగారి లీడర్‌షిప్ గురించి" చెప్పారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అలాగే సర్, చంద్రబాబునాయుడుగారిలా ఆ రోజు రాజశేఖర రెడ్డిగారు హైదరాబాదు గురించే ఆలోచించి ఉంటే, ఈ రోజు విశాఖపట్టణంలో ఏవైతే పరిశ్రమలు ఉన్నాయో అవి కూడా ఉండేవి కావు.

మ.1.40

బ్రాండిక్స్ లాంటి సంస్థని పెట్టి 40,000 మంది మహిళలకు ఉపాధి ఈ రోజు వచ్చిందంటే, అది రాజశేఖర్‌రెడ్డి గారి విజన్ వల్లనే సార్. రాజశేఖర్‌రెడ్డిగారు ఆ రోజు, జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రోజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ విషయంలో గొప్పగా ముందుకు నడిపిస్తున్నారు. మీ ద్వారా ప్రజలు తెలుసుకోవలసింది ఏమిటంటే, ఇక్కడ సెల్ఫ్ డబ్బా ఉండదు, దొంగమాటలు ఉండవు, అబద్ధాలు ఉండవు, లంచాలు ఉండవు, మన మనిషికి ఏదో మేలు చేయాలనే ఆలోచన ఉండదు. రాష్ట్ర అవసరాలు, ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, పోర్ట్స్ డెవలప్‌మెంట్, జాబ్స్ క్రియేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇలాంటివన్నీ చేస్తున్నారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు పెట్టారు, ఒక యూనివర్సిటీని తీసుకొచ్చారు. ఇప్పటికే కొన్ని కంపెనీలతో టై–అప్ చేసుకున్నాము, రాబోయే రోజుల్లో

మరిన్ని పెద్ద పెద్ద కంపెనీలతో టై-అప్ చేసుకుంటాము. మన పిల్లలకు ఎక్కడైనా ఉద్యోగాలు సంపాదించుకునే శక్తి, సామర్థ్యం ఉండాలని, అందుకు తగిన స్కిల్స్ వారికి నేర్పించాలనే గొప్ప ఆలోచన చేసిన ఘనత మన ముఖ్యమంత్రి గారిది. పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటేనే, ప్రపంచంతో పోటీ పడగలుగుతారని, నాడు-నేడు ద్వారా పాఠశాల విద్యా వ్యవస్థను మెరుగుపరిచి, వాళ్ళకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పనిచేస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే నం.1 స్థానంలో ఉంది, రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలాలను చూడబోతున్నామని మీ ద్వారా తెలుపుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు సార్.

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు (SRI BOLLA BRAHMA NAIDU) (వినుకొండ): చాలా సంతోషమండీ. గౌరవ ముఖ్యమంత్రిగారు, మీరు నాకు ఈ రోజు ఇండస్ట్రీలకు సంబంధించిన టాపిక్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియపరచుకుంటున్నాను. ఇండస్ట్రీలకు సంబంధించిన విషయంపై ఈ రోజు కొంతమంది మాట్లాడారు. నిజం చెప్పాలంటే, ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీల పరిస్థితి చాలా బాగుంది. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు, అందువల్లే వారు కొంతకాలం పాటు ఇండస్ట్రీల గురించి ఆంధ్రప్రదేశ్ వైపు రావాలంటే వెనుకడుగు వేశారు. పారిశ్రామికవేత్తలకు కావల్సింది మంచి సర్వీసు. అంటే, అనుమతులను సాధ్యమైనంత త్వరితగతిన ఇవ్వడం కావాలి. ఈ రోజు మన ప్రభుత్వంలో, మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ అవకాశం కల్పిస్తున్నారు. గత ప్రభుత్వం చెప్పడం, ఎమ్ఒయులు (మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్) చేసుకోవడం తప్ప, ఎక్కడా కూడా ఎమ్ఒయులను అమలు పరచిన పరిస్థితి లేదు. ఇంతకుముందే పార్థసారథిగారు, అబ్బయ్య చౌదరి గారు చెప్పారు. నిజంగా నాకు జరిగిన అనుభవము చెప్తున్నాను. 2012లో టెక్స్‌టైల్ పార్క్‌కి (108 ఎకరాలు) కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండగా గౌతమబుద్ధ టెక్స్‌టైల్ పార్క్ పేరు మీద నేను టెండర్ వేశాను. గుంటూరు టెక్స్‌టైల్ పార్క్ ప్రైవేటు లిమిటెడ్ తరఫున ప్రత్తిపాటి పుల్లారావుగారు కూడా టెండర్ వేశారు. ఆయన రూ.3,40,000/- వేస్తే, నేను రూ.8,60,000 /- వేసాను. టెండర్ నాకు వచ్చింది. డబ్బు నేను కట్టాను. రిజిస్ట్రేషన్ చెయ్యడం కూడా జరిగింది. కేంద్రం నుంచి దానికి రూ.40 కోట్ల సబ్సిడీ వచ్చింది. ఆ సబ్సిడీ వచ్చిన తరవాత, ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చింది. నీకు రూ.40 కోట్లు సబ్సిడీ వస్తుంది కదా మాకు అందులో ఏమి ఇస్తావ్ అని అప్పుడున్న చిలకలూరిపేట నియోజకవర్గం మంత్రిగారు, మా నియోజకవర్గంలో నువ్వు ఇండస్ట్రీ పెడుతున్నావు, మాకు రూ.20కోట్లు పంపిస్తే గానీ మీకు అవకాశం కల్పించము అన్నారు. అదేంటయ్యా నువ్వు అలా మాట్లాడుతున్నావ్? ఒక ఇండస్ట్రీ పెట్టమని మీ చంద్రబాబునాయుడుగారు

మాకు ఎమ్ఒయు ఇచ్చారు, నువ్వు 20 కోట్లు అడుగుతున్నావేంది అని నేను నేరుగా అడిగాను: నా ప్రెమిసెస్‌లో పెట్టుకోవాలంటే అలా సాధ్యపడదు అన్నాడు. అలా అయితే, ఆ రూ.20 కోట్లు నాకే ఇవ్వవయ్యా అని అడిగాను.

(సభలో అధికార పార్టీ సభ్యుల నవ్వులు)

ఈ గోలంతా నాకెందుకు, నాకే రూ.20 కోట్లు ఇచ్చేస్తే సరిపోతుంది కదా అని నేను అడిగితే, ఇవ్వలేనని చెప్పి, ఆ మరుసటి రోజే, టెక్స్‌టైల్ పార్క్‌కి ఇచ్చిన స్థలాన్ని రద్దుచేయాలి, బ్రహ్మానాయుడుగారికి ఇవ్వకూడదు, ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడు అని ధూళిపాళ్ల నరేంద్ర గారు ఒక లెటర్ పెట్టాడు. దానికి చంద్రబాబునాయుడు గారు ఏమి చేశారు. పూర్తి స్థాయిలో మనం ఇండస్ట్రీలు పెట్టిస్తున్నాము. టెక్స్‌టైల్ పార్క్‌కు 500 మంది ఉద్యోగులు వస్తారని చెప్పిన చంద్రబాబునాయుడు అదే టెక్స్‌టైల్ పార్క్ గురించి కలెక్టర్ గారిని, మిగతా వాళ్ళని మా ఇంటికి పంపించి, మీరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా పక్కన పెట్టి, మా జెండా పట్టుకుని, మా కండువా వేసుకుంటే మీకు అవకాశం కల్పిస్తామని ఒక ఐఏఎస్ ఆఫీసర్ మా ఇంటికి వచ్చి చాలా స్పష్టంగా చెప్పారు. అలా సాధ్యపడదండీ, వ్యాపారం కంటే కమిట్‌మెంట్ ముఖ్యం, కమిట్‌మెంట్ పైన, మాటపైన మేము నిలబడతాం గానీ, వారిలాగా కాదు అని చెప్పాను. అప్పుడు వాళ్ళందరినీ కలిపి ఒక కమిటీగా వేసి, ఆ కమిటీకి చంద్రబాబునాయుడుగారు చైర్మన్‌గా ఉండి, నాకు రిజిస్ట్రేషన్ చేసిన టెక్స్‌టైల్ పార్క్‌ని రద్దు చేశారు. ఇదీ చంద్రబాబునాయుడు గారి నైజం. అలా ఉంటే ఇండస్ట్రీలు రావండి. ఇవాళ ఇండస్ట్రీలు వస్తున్నాయంటే, ఇండస్ట్రీలకు పర్మిషన్ల కోసం అప్లై చేసుకోగానే, ముఖ్యమంత్రిగారు వెంటనే అనుమతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నారు. పారిశ్రామికవేత్తలకు కావల్సింది మంచి వనరులు, మంచి ల్యాండ్. మంచి ల్యాండ్ ఇవ్వడానికి, ఆ ల్యాండ్ కన్వర్షన్ చేయడానికి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సహకరించాలి. ఇండస్ట్రీలు రావడానికి ఇవి కావాలండీ. పారిశ్రామికవేత్తలు కోరుకునేది ఒకటేనండి. బ్యాంకు సపోర్ట్ ఉంటుంది, ఆర్థిక సహకారం ప్రభుత్వం తరఫున ఉంటుంది. గతంలో చంద్రబాబునాయుడు గారు టెక్స్‌టైల్ పార్క్‌కన్నా ముందు స్పిన్నింగ్‌మిల్స్‌కి రూ.200 కోట్ల సబ్సిడీ ఇస్తానన్నాడు. ఆ సబ్సిడీ ఇవ్వకుండా ఎగ్గొట్టేయడంతో వాళ్ళంతా స్పిన్నింగ్‌మిల్స్ మూసేసే పరిస్థితి వచ్చినప్పుడు, చంద్రబాబు నాయుడు ఎగ్గొట్టిన రూ.200 కోట్ల సబ్సిడీని టెక్స్‌టైల్ పార్క్‌కి సంబంధించిన వారందరికీ ఇచ్చి, వారిని కాపాడిన ఘనత ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారిదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. నిజం చెప్పాలంటే, జగన్మోహన్‌రెడ్డిగారు చేసిన విధానాలు ఎవ్వరూ చెయ్యలేరు. ఒక వ్యాపారస్థుడిగా చెపుతున్నాను– నాకు టెక్స్‌టైల్స్, ఆయిల్, ఫ్యూయల్, మిల్క్ ఇండస్ట్రీలు ఉన్నాయి. గతంలో నేను మిల్క్ ఇండస్ట్రీ (తిరుమల

డెయిరీ)పెడితే, చంద్రబాబునాయుడు నన్ను ఎంతో వెంటాడాడు. నన్ను ఎంత వెంటాడినా లెక్కచేయకుండా, కష్టాన్ని నమ్ముకుని ముందుకుపోయాం. ఆ తరువాత తిరుమల డెయిరీ, హెరిటేజ్‌ని క్రాస్ చేసి ముందుకు వెళ్ళింది. అప్పుడు కూడా నన్ను తొక్కేయ్యాలని ప్రయత్నం చేశాడు, అయినా సాధ్యపడలేదు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి ఎవరూ చెయ్యలేని పనులు వారు చేస్తున్నారంటే.... ఇక్కడ మనం ఒక్కటి ఆలోచించాలి. అదేమిటంటే, 100 సంవత్సరాల క్రితం పొలాల్ని బ్రిటీష్‌వారు సర్వే చేస్తే, Resurvey Settlement Register(RSR) ను ఏర్పాటు చేస్తే, ఆ వంద సంవత్సరాల చరిత్రను ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు తిప్పి వ్రాస్తూ రీ-సర్వేను పెట్టారు. అనేక గొడవలు, ఇబ్బందులతో ఉన్న పొలాలకు, ఈ రీ-సర్వే ద్వారా ఒక క్లారిటీని ఇవ్వడం జరుగుతోందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. మరొక విషయం అధ్యక్షా, కొండప్రోలు గ్రామంలో అగ్రహారిక భూములనూ, ఉత్తర మఠాధిపతులు చూపించిన 17,250 ఎకరాల భూములను కూడా ఈ రోజు ఇనామ్ భూములుగా ప్రకటించారు.

మ.1.50

ఈ రోజు రీసర్వేను పూర్తి స్థాయిలో త్వరితగతిన చేసి ఆ ఇనామ్ భూములపై రైతులకు హక్కు కల్పిస్తూ వారికి ఫారం-8 ఇవ్వాలని కోరుతున్నాను. మాకు ఉన్న రీసర్వేలో కొండప్రోలు, శివాపురం, అంగలూరు, అప్పాపురం, తిమ్మాయపాలానికి ఫారం-8 ఇవ్వాలని, ఈ 17,250 ఎకరాలకు రీ సర్వేలో ఆ ప్రాంతానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. మా ప్రాంతం కష్టాన్ని నమ్ముకున్న ప్రాంతం. ఆ ప్రాంతంలో..........

ప్యానల్ స్పీకర్ (PANEL SPEAKER): సబ్జెక్ట్‌లోకి రండి..

శ్రీ బొల్లా బ్రహ్మానాయుడు (SRI BOLLA BRAHMA NAIDU) : నేను మాట్లాడే సబ్జెక్ట్ పూర్తిగా వినుకొండ నియోజకవర్గానికి సంబంధించినది. ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా ఇక్కడికి పంపించింది ఆ ప్రజల కష్టాలను సభలో ప్రస్తావిస్తానని. అధ్యక్షా, 17,250 ఎకరాలు మొదటి నుంచి ఇప్పటి వరకు అక్కడ ఉన్న రైతులే పంటలు పండించుకుంటున్నారు. వాళ్లదే భూమి, వాళ్లే అనుభవిస్తున్నారు. కానీ వారికి ఏ ప్రభుత్వం వచ్చినా హక్కు కల్పించలేదు. మన ప్రభుత్వం ఆ హక్కు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మా నియోజకవర్గంలో పరిశ్రమలన్నీ మునిగిపోయే పరిస్థితి ఉండేది. నాకు కూడా స్పిన్నింగ్ మిల్ ఉంది. చంద్రబాబునాయుడు గారే పారిశ్రామికవేత్తలకు స్పిన్నింగ్ మిల్లుల నిర్వహణ పెట్టుకోండి, కరెంట్ సబ్సిడీ ఇస్తానని చెప్పారు. మేం ఆత్మహత్యలు చేసుకుంటాం, ఈ స్పిన్నింగ్ మిల్లులు

మా వల్ల అయ్యే పని కాదని పారిశ్రామికవేత్తలందరూ చంద్రబాబునాయుడు గారి దగ్గరకు వెళ్లి వాపోతే, ఆయన "నా వల్ల కాదు" అని చెప్పారు. ఈలోపు ఎన్నికలు వచ్చాయి. తరవాత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే స్పిన్నింగ్ మిల్లులకు రూ.700కోట్లు సబ్సిడీ ఇచ్చారు. అలా ఇవ్వడం చిన్న విషయమా?

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ రోజు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి వల్ల బాగుపడుతోంది. ఆయన దృష్టిలో ప్రతి ఒక్క అంశం ఉంది. అందులో అగ్రహార భూములు ఒకటి. అగ్రహార భూములకు సంబంధించి 17,250 ఎకరాలు ఆన్‌లైన్‌లో ఎక్కించడానికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు, ఆయన చేస్తారు. అందువల్ల ఆయనకు మా వినుకొండ నియోజకవర్గ ప్రజల తరఫున నమస్కారాలు తెలియజేస్తూ మా అగ్రహార భూములపై రైతులకు హక్కు కల్పించాలని ఆయన్ని కోరుకుంటూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అమర్‌నాథ్ గుడివాడ (SRI AMARNATH GUDIVADA) (MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT AND COMMERCE, INFORMATION TECHNOLOGY): అధ్యక్షా, ఈ రోజు పరిశ్రమల మీద, పారిశ్రామిక రంగం పురోగతి మీద శాసనసభ సాక్షిగా జరుగుతున్న చర్చ, ఆ చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు, వారు చెప్పిన అనేక అంశాలు గడిచిన మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధి గురించి, జరుగుతున్న పరిణామాల గురించి, వస్తున్న పరిశ్రమల గురించి వివరంగా పెద్దలు పార్థసారథి గారు, అబ్బయ్య చౌదరిగారు, హఫీజ్ ఖాన్ గారు, ప్రకాశ్ రెడ్డి గారు, బ్రహ్మనాయుడు గారు అందరూ చెప్పారు. పారిశ్రామిక రంగానికి సంబంధించి అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి గారు మూడు, నాలుగు మాసాలుగా అనేక పరిశ్రమల ప్రారంభోత్సవ సభలలో చాలా క్లియర్‌గా చెప్పారు. ఏయే గ్రూపులు ఈ రాష్ట్రానికి వస్తున్నాయి. ఏ రకంగా వారికి ఈ రాష్ట్రం సహకరిస్తోంది అని వారికి సంబంధించిన ప్రతీ రూపాయి పెట్టుబడిలో ప్రభుత్వం నుంచి ఏ రకంగా సహకారం అందిస్తున్నారనే విషయాలను అనేక సందర్భాలలో చెప్పారు. వారికి ఏదైనా ఇబ్బంది, అవసరం వచ్చినా సరే ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి గారు మేము కేవలం ఒక ఫోన్ కాల్ దూరంలో మాత్రమే ఈ ప్రభుత్వం మీకు ఉంది. మీకు ఏ అవసరం ఉన్నా, ఆటంకం కలిగినా ప్రభుత్వం నుంచి సహకారాన్ని అందిస్తాం. త్వరితగతిన ఆ సమస్యకు పరిష్కారం చూసిస్తాం. ఈ రాష్ట్రంలో మీరు పెట్టే ప్రతీ రూపాయికి విలువను

తీసుకువస్తాం. ఒక ప్రశాంతమైన వాతావరణంలో మీరు పరిశ్రమలు నడుపుకునేందుకు సహకరిస్తామనే మాట చెప్పడం జరిగింది.

అధ్యక్షా, గడిచిన రెండు సంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. గడిచిన ప్రభుత్వంలో కూడా ఒకసారి వచ్చింది, దానికి సంబంధించిన విషయాన్ని కూడా సభ్యులు చెప్పారు. గత ప్రభుత్వంలో వచ్చిన ర్యాంకింగ్స్, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికను బేస్ చేసుకుని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి తీసుకున్న రిపోర్టులను బేస్ చేసుకుని, ఆ వచ్చిన రిపోర్టుల ఆధారంగా వాటికి సంబంధించిన ర్యాకింగ్స్ వచ్చాయి. కానీ ఈ సంవత్సరం వచ్చిన Ease of Doing Business (EoDB) ర్యాంకింగ్స్‌లో పూర్తిగా వంద శాతం perception survey అంటే, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు సంబంధించి ర్యాండమ్‌గా 301అంశాలకు సంబంధించి థర్డ్ పార్టీతో సర్వే చేసి ఏ రకమైన సహకారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతోంది, రాష్ట్రంలో పరిశ్రమలు నడుపుకోవడానికి ఏ రకమైన ఎన్విరాన్‌మెంట్ ఉంది, వీటన్నింటినీ ప్రాతిపదికగా తీసుకుని ఇచ్చిన ర్యాంకింగ్స్‌లో భారతదేశంలో ఉన్న రాష్ట్రాలలో మొట్టమొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని చెప్పడానికి ఈ రోజు గర్వపడుతున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

97.89శాతంతో వచ్చిన ర్యాంకింగ్స్ ఈ రోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఏ రకమైన సహకారాన్ని అందిస్తున్నామనే దానికి ఇది ఒక తార్కాణంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దానితోపాటు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు సంబంధించి అనేక అంశాలతోపాటు ఈ రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నం-1లో ఉంటే చంద్రబాబునాయుడు గారు పద్నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలు, రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఐదు సంవత్సరాలు మొత్తం పద్నాలుగు సంవత్సరాలలో ఆయన చేసిన ఘనత, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం ముందుంటే, ఆయన ఈజ్ ఆఫ్ సెల్లింగ్ ఇండస్ట్రీస్‌లో ముందున్నారు. ఆయన ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలు ఉన్న కాలంలో Implementation Secretariatకు సంబంధించిన పుస్తకం ఇది. ఆ పుస్తకంలో achievements from 1999 to till March 2004 అనే ఒక పేజ్ ఇది. ఇందులో enterprises privatised, enterprises closed అని ఫేజ్-1, ఫేజ్-2లో, 1999-2004మధ్యలో దేశవ్యాప్తంగా దాదాపుగా 160 ఇండస్ట్రీస్ మూతపడిపోతే పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీస్ కానీ లేదా కో-ఆపరేటివ్ సెక్టార్స్‌కు సంబంధించినవి మూతపడిపోతే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 60

ఇండస్ట్రీస్‌ను మూసివేసిన ఘనత చంద్రబాబునాయుడు గారికి దక్కుతుంది. అందులో ఎంత గొప్పగా రాసుకున్నారంటే అచీవ్‌మెంట్స్ అట. Achievements from 1999 to till March 2004 అని అచీవ్‌మెంట్స్ కింద పెట్టి ఉదాహరణకు A.P.Small Scale Industries Development Corporation క్లోజ్ చేసేశాం. A.P.Textile Development Corporation, Allwyn Watches, Nellore Co-operative Spinning Mill, Chirala Co-operative Spinning Mill, Chilakaluripeta Co-operative Spinning Mill, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అంశాలు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రివర్స్‌లో అచీవ్‌మెంట్స్ అంటారు.

శ్రీ అమర్‌నాథ్ గుడివాడ (SRI AMARNATH GUDIVADA) (MINISTER FOR INDUSTRIES, INFRASTRUCTURE, INVESTMENT AND COMMERCE, INFORMATION TECHNOLOGY) :ఇది వారు రిలీజ్ చేసిన పుస్తకం. ఇందులో వారి ముఖారవిందం కూడా అప్పుడున్న ఆర్థిక శాఖామంత్రి గారు పెట్టారు. Implementation Secretariat అనే దాంట్లో ఇవన్నీ పెట్టడం జరిగింది.

మ.2.00

అధ్యక్షా, వాస్తవానికి మేము అధికారంలోకి వచ్చిన రోజు నుంచి తరవాత జరిగిన రాజకీయ పరిణామాల్లో రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారని, ఏ పరిశ్రమ ఈ రాష్ట్రానికి రావడం లేదని ఏ పరిశ్రమ ఇక్కడ పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడం లేదు, ఉన్న పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి అని వారి (తెలుగుదేశం పార్టీ)తాలూకు పత్రికలు, వారి తాలూకు ఛానల్స్ ద్వారా మాటలు చెప్పే కార్యక్రమం చేశారు. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనా విధానం, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి మంచి చేయాలని, ఆ పేదవాడి తాలూకు బ్రతుకుదెరువు మార్చాలని, వారిని అప్‌లిఫ్ట్ చేయాలన్న ఉద్దేశంతో నవరత్నాల ద్వారా అనేక పథకాలను గడచిన మూడున్నర సంవత్సరాలుగా అమలు చేస్తున్నాం. అది మా ఫోకస్. సహజంగా పేదవాడిని మార్కెట్ చేయాలన్న ఆలోచన, పేదవాడి మీద ఇన్వెస్ట్ చేయాలన్న ఆలోచన ఈ రోజు ముఖ్యమంత్రి గారిది. అందుకనే రూ.1,65,000 కోట్లు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఈ రోజు పేదవాడికి అందించే కార్యక్రమం ముఖ్యమంత్రి గారు చేశారు. ఈ ఫోకస్‌లో భాగంగా ఇన్వెస్ట్‌మెంట్స్, ఇండస్ట్రీస్ యాక్టివిటీ, బహుశా పబ్లిసిటీ కాకపోయి ఉండవచ్చు గానీ గడచిన ప్రభుత్వాల కన్నా, ఈ రోజు రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరుగుతోంది. Inspite of covid, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తరువాత కూడా ఇండస్ట్రియలైజేషన్ ఏ రకమైన పరిస్థితుల్లో ఉందో ప్రపంచ వ్యాప్తంగా మనం చూశాం. దాదాపుగా 99 భారీ పరిశ్రమలు, దాదాపు రూ.46,000 కోట్ల పెట్టుబడితో గడచిన మూడు సంవత్సరాల్లో ఇన్వెస్ట్‌మెంట్స్ గ్రౌండ్ అయి, ప్రొడక్షన్ అయి రన్

అవుతున్న లార్జ్ అండ్ మెగా ఇండస్ట్రీస్‌కు సంబంధించి రూ.46,000 కోట్లు ఇన్వెస్ట్ చేశాం. 35,000 ఎంఎస్ఎంఈలకు సంబంధించి రూ.10,000 కోట్ల పెట్టుబడితో దాదాపు 2,11,374 మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. ఇన్ని కార్యక్రమాలు జరుగుతున్న క్రమంలో మేము మార్కెటింగ్, పబ్లిసిటీ చేసుకోకపోయి ఉండవచ్చు, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఇండస్ట్రీ రావాలని ఎందుకు కోరుకుంటుందంటే ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తాయని, తద్వారా ఈ రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందనే ఒకే ఒక ఆలోచనతో ముందుకు వెళుతున్నది.

అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారిని ఏమన్నా అంటే ఆయనే హైదరాబాద్ కట్టాను అని అంటారు. ఇటీవల అమరావతికి సంబంధించిన ఒక పుస్తక ఆవిష్కరణ సభలో దాదాపు అరగంట సేపు మాట్లాడితే 25 నిమిషాలు హైదరాబాద్ గురించే మాట్లాడారు. హైదరాబాద్ చరిత్ర ఎవరికీ చెప్పాల్సిన పని లేదు. దాదాపు 420 సంవత్సరాల చరిత్ర హైదరాబాద్‌కు ఉంది. అందులో ఆయన పని చేసింది 9 సంవత్సరాలు. 1591వ సంవత్సరంలో ప్రారంభమైన హైదరాబాద్ నగరం కులీకుతుబ్‌షా నుంచి ప్రారంభమైన యుగం. చంద్రబాబు నాయుడు గారు గత జన్మలో కులీకుతుబ్‌షా లా భావిస్తుంటారు. 1600 శతాబ్దంలో మొఘల్ సామ్రాజ్యంలో ఉన్న వ్యక్తిలా, తరవాత నిజాం నవాబులకు సంబంధించి ఆ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిలా 420 సంవత్సరాలు చరిత్ర కలిగిన హైదరాబాద్‌ని ఆయనే కట్టానంటాడు. మొన్న మా ఉత్తరాంధ్ర ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక సభలో మాట్లాడుతూ తమ్ముళ్లు మీ సెల్‌ఫోన్లన్నీ బయటకు తీయండి అన్నాడు. అందరూ సెల్‌ఫోన్ తీస్తే నేను కనిపెట్టిన సెల్‌ఫోన్‌ని ఎంత బాగా వాడుతున్నారు తమ్ముళ్లూ అంటాడు. సెల్‌ఫోన్ ఆయనే కనిపెట్టానంటాడు. కంప్యూటర్ ఆయనే కనిపెట్టానంటాడు. Father of Information Technology ఆయనే అంటాడు. ఈ రకంగా గొప్పలు చెప్పుకోవడం, ఈ రకమైన ప్రచారాలు చేసుకోవడం, లేని దానిని ఉన్నదిగా ఊహించుకుంటున్నారు.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చేసిన మంచిని పక్క రాష్ట్రాల వాళ్లు మాట్లాడుకుంటూ ఆదర్శంగా తీసుకుంటున్నారు. నాడు-నేడు అనే పథకాన్ని చూసి ప్రధాన మంత్రి గారు దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఆలోచన చేస్తున్నారు. మనం ఏదైనా కార్యక్రమం చేస్తే దాని గురించి పక్కన వాళ్లు మాట్లాడుకోవాలి, పక్కన వాళ్లు ఆదర్శంగా తీసుకోవాలి తప్ప మనకు మనమే డప్పు కొట్టుకోవడమనేది ఎక్కడా చూడలేదు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ పేర్లు చెప్పి దాదాపు రూ.130 కోట్లు ఖర్చు పెట్టి రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులని చెప్పి, 40 లక్షల మందికి ఉద్యోగావకాశాలని చెప్పి మోసం చేసి, తీరా చూస్తే వారు తెచ్చిన ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.34,000 కోట్లు మాత్రమే. రూ.16 లక్షల కోట్లు ఎక్కడ, రూ.34,000 కోట్లు ఎక్కడ? ఆ రోజు విశాఖపట్టణంలో ఏంటి ఇంత మంది సూట్ వేసుకున్న వాళ్లు తిరుగుతున్నారు అని

అనుకున్నాం. MoU ల కొరకు రోజుకి 300 మంది, 400 మంది వచ్చారు. తిరుపతి దర్శనానికి వెళుతున్నప్పుడు క్యూలైన్‌లో నిలబడి తోసుకుంటున్నట్లుగా ఒకరినొకరు తోసుకున్నారు. వెనకాల సూట్లు అద్దెకు ఇచ్చిన వ్యక్తి ఉన్నాడు. సూట్ వేసుకోవడం, ఫొటోలు తీసుకోవడం ఎవర్ని మోసం చేయడానికి ఇవన్నీ? ఆయన తీసుకొస్తారని నమ్మకం లేదు. ఎందుకు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజల్ని మోసం చేయాలనే తాపత్రయం? ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేసిన విషయాలన్నీ తెలుసు. నిన్న సభలోకి తెలుగుదేశం పార్టీ సభ్యులు వచ్చి జాబ్స్ గురించి గొడవ చేశారు. అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 75 సంవత్సరాల చరిత్రలో నాకు తెలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 4లక్షలు ఉంటే, ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 6 లక్షలకు తీసుకెళ్లిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికే దక్కుతుందనే విషయాన్ని తెలియచేస్తున్నాను. వాలంటీర్లు కాకుండా, 1,30,000 మంది సచివాలయ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారు. ఆర్టీసీ నుంచి దాదాపుగా 50,000 మందిని ప్రభుత్వంలోకి విలీనం చేసుకోవడం జరిగింది. వైద్య రంగానికి సంబంధించి రాష్ట్రంలో ప్రతీ ప్రాంతంలో ఉన్న చిన్న స్థాయి పీహెచ్‌సీల దగ్గరి నుంచి పెద్ద ఆసుపత్రుల వరకూ దాదాపు 45 వేల మందిని రిక్రూట్ చేసుకుంటే అందులో 20 వేల మందిని నేరుగా ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకున్నారు. 2 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు క్రియేట్ చేసిన ఘనత ఈ 75 సంవత్సరాల్లో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్న విషయాన్ని వారు మరచిపోయి మాట్లాడితే ఎలా? ఎంఎస్ఎంఈల ద్వారా 2,11,000 మందికి, large and mega Industries ద్వారా మరో 60, 70 వేల మందికి ఇంకా రానున్న ఇన్వెస్ట్‌మెంట్స్.... ముఖ్యమంత్రి గారు వారి ప్రసంగంలో ఇంకా వివరంగా చెబుతారు. నేను మొదటిసారి ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో మాట్లాడుతున్న సందర్భంలో పరిశ్రమల శాఖా మంత్రిగా ఇండస్ట్రీస్‌కు సంబంధించిన అంశాలు గానీ, లేదా రానున్న కాలంలో మన ప్రాంతంలో ఉన్న సముద్ర తీరంలో ఉన్న పోర్ట్స్, ఫిషింగ్ హార్బర్స్ డెవలప్‌మెంటు గురించి..... ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 974 కిలోమీటర్ల సముద్ర తీరం ప్రకృతి ఇచ్చిన వరం. అనేక మంది ముఖ్యమంత్రులు, అనేక రాజకీయ పార్టీలు స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి ఈ రాష్ట్రాన్ని పాలించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ సముద్ర తీరం మనకు ఉంది. కానీ 4 పోర్టులు నూతనంగా నిర్మాణం చేపట్టాలని గానీ, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాలని గానీ ఏ ఒక్కరికైనా ఆలోచన వచ్చిందా చెప్పమని కోరుతున్నాను. దాదాపుగా రూ.19 వేల కోట్లు కేవలం మారిటైమ్ బోర్డు ద్వారా ఫిషింగ్ హార్బర్స్, పోర్టుల నిర్మాణం చేస్తే తద్వారా పోర్ట్‌ల్యాండ్ ఇండస్ట్రీ అనేది డెవలప్ అవుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు తీసుకున్న గొప్ప ఆలోచన ఇది అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఇందాక సోదరులు మాట్లాడుతూ అనేక పాలసీ ఇనీషియేటివ్స్ తీసుకున్నామని చెప్పారు. వైఎస్ఆర్ నవోదయం, వైఎస్ఆర్ బడుగు వికాసం ఇతరత్రా అనేక కార్యక్రమాలు తీసుకున్నాం. గడచిన మూడు సంవత్సరాల్లో ఐటీ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా గానీ, లేదా చాలా కంపెనీలు వర్క్‌ఫోర్స్‌ను కొవిడ్ కారణంగా తగ్గించిన సందర్భం చూస్తున్నాం. ఈ క్రమంలో మనం అధికారంలోకి వచ్చిన తరవాత దాదాపు 19,983 మందికి ఐటీ ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానిదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇప్పటికే కేబినెట్‌లో నిర్ణయాలు తీసుకున్నవి గానీ లేదా అమలు చేస్తామని ముందుకు వచ్చిన వారు గానీ దాదాపు రూ.1,57,000 కోట్ల పెట్టుబడులు ఈ రాష్ట్రానికి రాబోతున్నాయనే విషయాన్ని గర్వంగా తెలియచేస్తున్నాను. మరో 1,25,000 మందికి ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.2.10

దానితో పాటు మరో 1 లక్ష 85 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అది కూడా పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీస్ కాకుండా అని తెలియజేస్తున్నాను. దానితో పాటు మరో నాలుగు పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీస్ కూడా మన రాష్ట్రంలో దాదాపు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. తద్వారా రాష్ట్రంలోని 80 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే కార్యక్రమం కూడా ప్రభుత్వపరంగా జరుగబోతోంది. MSME (Micro, Small and Medium Enterprises) కు సంబంధించి ప్రభుత్వం చేయూతనిస్తోంది. ఏ రకంగా ప్రభుత్వం వాటికి సహకారం అందించిందో చూడండి. దాదాపు రూ.1,324.00 కోట్లు గడచిన రెండు సంవత్సరాల్లో MSMEలను కాపాడటానికి, కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో MSME లకు మరింత మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. గత ప్రభుత్వాలు విడిచిపెట్టిన బకాయిలను కూడా ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత చెల్లించడం జరిగింది. MSME లను పటిష్టంగా నిలబెట్టాలని ప్రభుత్వం కంకణం కట్టుకుని, ఎటువంటి పరిస్థితుల్లోనైనా సరే వాటికి అండగా, తోడుగా ఉండాలని భావించి ఆయా సంస్థలకు సహకరించిన సందర్భాలను కూడా సభ ద్వారా ప్రజానీకానికి గుర్తు చేస్తున్నాను. దానితో పాటు ఈ రోజు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు Bulk Drug Park ఏర్పాటు. ఈ రోజు కాకినాడ ప్రాంతంలో, KSEZ (Kakinada Special Economic Zone) ప్రాంతంలో Bulk Drug Park గురించి దేశంలోని 17 రాష్ట్రాలు ఆ పార్క్ ఏర్పాటు నిమిత్తం పోటీ పడితే దక్షిణ భారతదేశంలో Bulk Drug Parkను సాధించిన ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమనే విషయాన్ని ఈ సందర్భంగా చెప్పడానికి గర్వపడుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

తీరా Bulk Drug Park రాష్ట్రానికి వస్తే వాళ్లేమి చేశారు? వచ్చిన మరుసటి రోజే ప్రతిపక్షం కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసింది. Bulk Drug Park ఏర్పాటు చేయడానికి వీలు లేదు, రాష్ట్రానికి రావడానికి వీలులేదు, Bulk Drug Park ఏర్పాటైతే మాకు ఇక్కడ కడుపు నొప్పి, తల నొప్పి వస్తుంది అనే నైజంతో కేంద్రానికి లేఖ వ్రాశారు. ప్రతిపక్షనాయకుల తాలూకు కడుపుమంట తగ్గడానికి అవసరమైన మందులు ఏమైనా అక్కడ Bulk Drug Park వస్తే తయారుచేస్తాం. వాళ్లకు సప్లై చేయడానికి సరిపడిన డ్రగ్స్ అన్నీ అక్కడ తయారు చేస్తాం. ఈర్ష్యతో Bulk Drug Park ఏర్పాటును అడ్డుకునే ప్రయత్నం ప్రతిపక్ష నాయకులు చేశారు. ఆ ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తి (శ్రీ యనమల రామకృష్ణుడు గారు). అనేక ప్రభుత్వాలు గతంలో అధికారంలో ఉన్నప్పుడు అనేక సందర్భాల్లో రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఆ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి, చివరకు ఆ ప్రాంతంలోని ప్రజలకు మేలు జరుగుతుంటే, స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపడుతున్న తరుణంలో అడ్డుకునే ప్రయత్నం చేయడం ఎంత వరకు సబబు? Bulk Drug Park ప్రత్యక్షంగా దాదాపు 15 వేల మందితో పాటు, పరోక్షంగా మరో 20 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంది. దాదాపు రూ.30-40 వేల కోట్ల మేరకు పెట్టుబడులు వచ్చే పరిస్థితి కనబడుతుంది. Bulk Drug Park మన రాష్ట్రంలో ఏర్పాటైన కారణంగా ప్రక్కనున్న రాష్ట్రాలు ఈర్ష్య పడుతున్నాయి. అటువంటి ఘనతను మన ప్రభుత్వం సాధించింది. కాకినాడ ప్రాంతానికి మంచి చేయాలనే దృక్పథంతో Bulk Drug Park ఏర్పాటును సాధించుకుని రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి దక్కింది. దాని పైన కూడా ప్రతిపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు వ్రాస్తారు. మన రాష్ట్రానికేమో పరిశ్రమలు రావడంలేదని వాళ్లే గగ్గోలు పెడతారు.

మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారితో కలిసి సమ్మిట్‌కు హాజరయ్యే నిమిత్తం నాకు మంత్రి హోదాలో దావోస్‌కు వెళ్లే అవకాశం లభించింది. వారి డెలిగేషన్‌లో దావోస్‌కు వెళ్లినప్పుడు అక్కడ అనేక రకాలుగా చర్చలు జరిగాయి. రాష్ట్రం తాలూకు బ్రాండ్ ఇమేజ్‌ను ఏ రకంగా దెబ్బతీయాలనే ఆలోచన ఈ రోజు ప్రతిపక్షాలు చేస్తున్నాయని చెప్పడానికి ఒక ఉదాహరణ చెబుతాను. నేను ఇండస్ట్రీ పేరు చెప్పను కానీ అక్కడ ఉన్న ఒక ఐ.టి. ఇండస్ట్రీకి సంబంధించిన వ్యక్తిని మేం కలవడానికి వెళ్లినప్పుడు ఒక మాట వారితో చెప్పాను. విశాఖపట్టణం కేంద్రంగా ఐ.టి. ఆపరేషన్స్ స్పీడ్ అందుకుంటున్నాయి, మీ తాలూకు ఇండస్ట్రీ, మీ తాలూకు కంపెనీని కూడా విశాఖపట్టణం కేంద్రంగా పెడితే బాగుంటుందని నేను వారితో అంటే "వరదలొస్తే విశాఖపట్టణం మునిగిపోతుందంట కదా అని వారన్నారు. విశాఖపట్టణంలో సైక్లోన్స్ వస్తాయి కానీ వరదలు వచ్చిన సందర్భాలు ఏమీ లేవు, సైక్లోన్స్ వచ్చినా సరే వాటర్ ఫ్లో ఎప్పుడూ

నగరంలో నిలబడిన సందర్భాలు లేవు. Main sea level పైనే ఉంటుందని నేను చెప్పినప్పటికీ, వారు లేదు పత్రికల్లో చూశాను, చదివాను" అని చెప్పారు. ఆయన తెలుగువారే. ఈ పరిసర ప్రాంతానికి చెందిన వ్యక్తే వారు. మీరు ఏ పత్రికలో చదివారో నాకు అర్థమైందండి అని వారితో చెప్పాను. దాదాపు సంవత్సరంన్నర, రెండు సంవత్సరాల క్రితం ఆంధ్రజ్యోతి దినపత్రికలో మరో ముప్పై సంవత్సరాల్లో విశాఖపట్టణం అనే నగరమే ఉండదు, నగరం అంతరించిపోతుంది, సముద్రం నగరాన్ని మింగేస్తుందని దినపత్రికలో రాశారు. అంటే ఎప్పుడు వారు రాశారు? జగన్మోహన్ రెడ్డి గారు విశాఖపట్టణాన్ని పరిపాలన రాజధాని చేయాలని నిర్ణయం తీసుకున్నప్పుడు, విశాఖపట్టణంలో పరిపాలన రాజధాని పెట్టి ఆ ప్రాంతానికి మంచి చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి కొత్త స్కీమ్‌కు ప్రతిపక్ష నాయకులు మీడియాను, దినపత్రికలను అడ్డం పెట్టుకుని ఆడిన నాటకంలో భాగమేనని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సముద్రం వచ్చి విశాఖపట్టణాన్ని మింగి వేయడమేమిటి? వాళ్లు మింగాల్సిందంతా మింగేసి, దొరికినదంతా మింగేసి ప్రభుత్వం పైన బురదజల్లే కార్యక్రమాన్ని చేస్తున్నారు. నిన్న కూడా సభలో డిబేట్ జరిగింది. విశాఖపట్టణానికి గానీ, ఉత్తరాంధ్ర ప్రాంతానికి గానీ వారి హయాంలో ఏదేని ఒక్క పరిశ్రమను తీసుకొచ్చారు చెప్పమనండి? ఒక పెద్ద పరిశ్రమను వారి హయాంలో ఆ ప్రాంతానికి తీసుకువచ్చానని చంద్రబాబు నాయుడు గారిని చెప్పమనండి? వారు తీసుకువచ్చిన పరిశ్రమ పేరును చెప్పమనండి?

అధ్యక్షా, గతంలో రాజశేఖరరెడ్డి గారి హయాంలో విశాఖపట్టణానికి SEZ (Special Economic Zone) వచ్చింది. వారి హయాంలో విశాఖపట్టణం పరిధిలో అచ్యుతాపురం సెజ్‌ను ఏర్పాటు చేసిన కారణంగా అక్కడ ఈ రోజు బ్రాండిక్స్ లాంటి కంపెనీలు వచ్చాయి. బ్రాండిక్స్ కంపెనీలో నేడు 22 వేల మంది పనిచేస్తున్నారు. ఒకే ఒక ఇండస్ట్రీలో అంత పెద్ద మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ కల్పించబడింది. ఒక కంపెనీ ఏర్పాటైతే తద్వారా నలుగురికి ఉపాధి కల్పించాలనే ఆలోచన ఎవరికైనా ఉంటుంది. కంపెనీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మహిళలకు ఉపాధి కల్పించే ఇండస్ట్రీస్ నేడు విశాఖపట్టణంలో ఉన్నాయి. ఆ విధంగా వివిధ కంపెనీల్లో దాదాపు 60-70 వేల మంది పనిచేస్తున్నారు. విశాఖపట్టణంలో ఫార్మా సిటీ వచ్చింది. అందులో కూడా దాదాపు 30-35 వేల మంది వరకు పనిచేస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరవాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐ.టి. రంగం అనేది నడుస్తుందంటే ఆ రోజు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌కు ధీటుగా విశాఖపట్టణాన్ని కూడా అభివృద్ధి చేస్తే బాగుంటుందని తద్వారా మంచి వాతావరణం అక్కడ ఉంటుందని ఐ.టి. రంగాన్ని అభివృద్ధి చేశారు. ఆనాడు వారు ఐ.టి. రంగాన్ని ప్రమోట్ చేసిన కారణంగా ఈ రోజు ముఖ్యమంత్రి గారు కొత్తగా (బీచ్ ఐటీ కాన్సెప్ట్) Beach IT destination గా విశాఖపట్టణాన్ని

ప్రమోట్ చేయమని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఈ రోజు ప్రమోట్ చేస్తుంటే వాళ్లకు అసూయ కల్గుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఇన్ఫోసిస్ లాంటి ఐ.టి. దిగ్గజ సంస్థలు విశాఖపట్టణం నుంచి వారి తాలూకు ఆపరేషన్స్ మొదలుపెడుతున్నాయనే విషయాన్ని ఈ రోజు మేము గర్వంగా చెప్పగల్గుతున్నాం. అటువంటి పెద్ద పెద్ద ఐ.టి. కంపెనీలు ఈరోజు విశాఖపట్టణం కేంద్రంగా ఆపరేషన్స్ మొదలుపెడితే మిగిలిన కంపెనీలు కూడా వస్తాయనే భావన ప్రభుత్వానికి ఉంది. అదే కోవలో Tier 2 Cities కంపెనీ. దేశంలో Tier 2 Cities గా ఉన్న కంపెనీ విశాఖపట్టణం లాంటి నగరంలో ఆపరేషన్స్ తీసుకొస్తే తద్వారా ఇతర MSMEs కూడా నగరానికి రావడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతుంది. అటువంటి కార్యక్రమాలన్నీ ప్రభుత్వం చేస్తోంది.

అధ్యక్షా, వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ క్రింద కడప జిల్లాలో ఉన్న కొప్పర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అదే విధంగా తిరుపతి నగరంలో ఉండే ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్స్‌తో పాటు విశాఖపట్టణం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ వాటన్నంటిపైన దాదాపు 48 వేల ఎకరాల పారిశ్రామిక భూములు ఈ రోజు విశాఖపట్టణం కేంద్రంగా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోంది. ఇలాంటి అనేక కార్యక్రమాలను పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు చేస్తున్న క్రమంలో, రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధిని చూసి ఓర్వలేక కడుపుమంటతో ఉన్న ప్రతిపక్షం ఇప్పటికైనా సరే రాష్ట్రానికి మంచి చేయకపోగా, ప్రభుత్వానికి సహకరించకపోగా రాష్ట్రానికున్న బ్రాండ్ ఇమేజ్‌ను దయచేసి దెబ్బతీయకండని ఈ సందర్భంగా మీద్వారా ప్రతిపక్ష నాయకులను కోరుకుంటూ రాష్ట్రానికి సంబంధించిన పారిశ్రామికాభివృద్ధిని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో మరింతగా ముందుకు తీసుకువెళ్తాం, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక రంగాన్ని, రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు మరింత ఉపాధి కల్పించే కార్యక్రమానికి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సీఎమ్ గారూ.......

మ.2.20

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S. JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఈ రోజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను సభ్యులకు మాత్రమే కాక సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తున్నాను. వీకెండ్

కారణంగా చాలామంది సభ్యులు చాలా దూరం ప్రయాణించవలసి ఉంది కాబట్టి మీ అనుమతితో పారిశ్రామిక రంగానికి సంబంధించి సోమవారం నాడు నా ప్రసంగాన్ని కొనసాగిస్తాను.

అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక ఆరోగ్యానికి ఎక్కడా ఢోకా లేదు. ఏవైనా ఆరోగ్య సమస్యలుంటే చంద్రబాబు నాయుడు గారికి ఉండాలి. మన రాష్ట్రానికి ఎటువంటి ఢోకా లేదు. మన రాష్ట్రం బాగానే ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుండకపోతే తనకు బాగుంటుందని భావించే ఎల్లో మీడియాకు, చంద్రబాబు నాయుడు గారికి ఇది చేదువార్త. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందంటే అసలు వారు జీర్ణించుకోలేరు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఏదో విధంగా నిధులు రాకుండా ఆగిపోవాలని కేంద్ర ప్రభుత్వానికి, దేశంలోని బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలకు తప్పుడు ఉత్తరాలు వ్రాయడం మాత్రమే కాకుండా కోర్టుల్లో కూడా తప్పుడు కేసులు వేయడం ద్వారా ఇక్కడున్న పేదలకు మనం అమలుచేస్తోన్న మంచి పథకాలను ఆపివేయాలనే దుర్బుద్ధితో రేయింబవళ్లు కష్టపడుతున్న శక్తులను మనం నేడు చూస్తూనే ఉన్నాము.

అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక నిర్వహణ ఎంత పెద్ద సవాలుగా మారినా, కొవిడ్ వంటి మహమ్మారి వచ్చి ఎంత పెద్ద సవాలు విసిరినా గత ప్రభుత్వం కంటే మెరుగ్గా, దేశంలో అనేక రాష్ట్రాల కంటే మెరుగ్గా మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని సగర్వంగా చెప్పగలుగుతున్నాను. 5.3కోట్ల రాష్ట్ర ప్రజల కోసం ఇంటింటికీ సంక్షేమం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ మేనిఫెస్టోలో చెప్పిన 98.4శాతం హామీల అమలు చేస్తోన్న ప్రభుత్వంగా ఈ రాష్ట్ర శాసనసభ వేదికగా మన రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కొన్ని విషయాలను నేడు చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రం అన్ని రకాలుగా బాగున్నా కూడా అన్ని రకాలుగా మన రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయిందని చంద్రబాబు నాయుడు మరియు ఆయనతో ఉన్న బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడితో కలిసి దోచుకో–పంచుకో–తినుకో అనే ఒక దొంగల ముఠా ఉంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5తోపాటు దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ కూడా వారికి తోడుగా ఉంటాడు. వీళ్లంతా కలిసి ఒక బ్యాచ్. రాష్ట్రం బాగున్నా కూడా బాగోలేదని, రాష్ట్రం శ్రీలంక మాదిరిగా మారిపోతోందని, రకరకాల ఊహాజనితమైన వార్తలను ప్రచారం చేస్తూ ప్రజల మనసుల్లో లేని సందేహాలను కలుగజేయడం కోసం వాళ్లంతా చాలా ప్రయత్నిస్తున్నారు. దురదృష్టవశాత్తూ వారి చేతుల్లోనే పత్రికలు, టెలివిజన్ ఛానళ్లు ఉండడం వల్ల వారు ఏది కావాలనుకుంటే అది ప్రచారం చేస్తారు. ఆ అంశాల మీదనే డిబేట్లు పెడతారు. గోబెల్స్ ప్రచారంలో భాగంగా ఒక అబద్ధాన్ని నిజం చేయడం కోసం వారి వద్ద ఉన్న టెలివిజన్ ఛానెల్స్, దినపత్రికలను ఉపయోగించుకుంటున్నారు.

రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితి గురించి కొన్ని slides ద్వారా సభ దృష్టికి తీసుకొస్తాను. దేశంలోని ఇతర రాష్ట్రాలతో మరియు చంద్రబాబు నాయుడు గారి పాలనతో కూడా మన రాష్ట్రాన్ని compare చేసి చూపిస్తాము. దీనివల్ల రాష్ట్ర ప్రజలందరికీ కూడా పూర్తి అవగాహన కలుగుతుంది. సభలో ఎందుకు ఈ విషయాలన్నీ చెబుతున్నానంటే, ఒక పద్ధతి ప్రకారం ఒక అజెండా పెట్టుకుని దుష్ప్రచారం చేసే కార్యక్రమాన్ని వారు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఈ రోజు మన ప్రభుత్వం దేవుడి దయతో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. గతంలో వారు ఈ విధంగా చేయలేకపోయారు కాబట్టి వారు దీనిని జీర్ణించుకోలేకపోతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ప్రధాన సూచికైన జి.డి.పి. ఏవిధంగా ఉందో ఒకసారి చూద్దాము.

(జి.డి.పి.కి సంబంధించిన slideను పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా సభలో ప్రదర్శించారు.)

అధ్యక్షా, GDP అంటే Gross Domestic Product. వాస్తవానికి మన రాష్ట్ర ప్రస్తుత GDP గతంలో కంటే చాలా బాగుంది. ఇంతటి కొవిడ్ మహమ్మారిని కూడా మనం తట్టుకుని నిలబడగలిగాము. 2018-19 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో 5.36శాతంగా ఉన్న జిడిపి గ్రోత్ రేటు మన హయాంలో దేవుడి దయతో 2019-20 ఆర్థిక సంవత్సరంలో 6.89శాతానికి పెరిగినట్లుగా సూచికలు కనిపిస్తున్నాయి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 6.89 శాతంతో దేశంలో మనం 6వ స్థానంలో నిలిచాము. గత ప్రభుత్వ హయాంలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో జిడిపి పరంగా చూస్తే 21వ స్థానంలో ఉన్నాము. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 21వ స్థానం నుంచి 6వ స్థానానికి మనం పెరగడం జరిగింది. గత 3 సంవత్సరాల్లో జిడిపి గ్రోత్ రేటు విషయంలో దేశంలోనే టాప్ 3 లేదా 4 రాష్ట్రాల్లో మనం ఎప్పుడూ కనిపిస్తూ ఉన్నాము. 2021-22 ఆర్థిక సంవత్సరంలో చూస్తే కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 11.43శాతం జిడిపి వృద్ధి రేటుతో ఇప్పటివరకూ ప్రకటించిన రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి రాష్ట్రంగా కూడా మనం నిలిచాము.

అధ్యక్షా, దేశ జిడిపిలో మన రాష్ట్ర జిడిపి వాటాను పోల్చి చూస్తే 2014-2019 సంవత్సరాల మధ్య అంటే గత ప్రభుత్వ హయాంలో 4.45శాతం ఉంటే, మన ప్రభుత్వ హయాంలో 2019-2022 సంవత్సరాల మధ్య గత మూడు సంవత్సరాల్లోనే 5శాతానికి పెరిగింది. గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వంలో జిఎస్‌డిపి ప్రకారం మనం మెరుగైన పనితీరును కనపరుస్తున్నాము.

అధ్యక్షా, గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల జిడిపిలో ప్రపంచ స్థూల ఉత్పత్తి తగ్గిపోవడం కూడా మనం చూస్తూ ఉన్నాము. రాష్ట్రంలో ఎప్పుడైతే జిఎస్‌డిపి బాగుంటుందో ఆటోమేటిక్‌గా తలసరి జిడిపి కూడా మెరుగ్గా ఉంటుంది.

మ.2.30

కరోనా, లాక్‌డౌన్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో జిడిపి స్థూల ఉత్పత్తి తగ్గిపోవడాన్ని మనమంతా గమనించాం. అందుకు భిన్నంగా దేశంలో కేవలం నాలుగు రాష్ట్రాల్లో మాత్రం జిడిపి పెరుగుదల నమోదు కనిపించింది. కొవిడ్ సమయంలో (2020–2021) ప్రపంచమంతా, దేశమంతా నెగెటివ్ గ్రోత్ రేట్ ఉంటే జిడిపి పెరుగుదల ఉన్న నాలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకటిగా ఉంది, అందుకు నేను గర్వపడుతున్నాను. మణిపూర్, పశ్చిమ బంగా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తప్ప మిగిలిన రాష్ట్రాలన్నీ నెగెటివ్ గ్రోత్ రేట్స్ కనిపించాయి.

అందుకు గల ముఖ్యకారణం ఏమిటన్నది అందరం ఆలోచన చేయాలి. ప్రభుత్వ పనితీరు వలనే మెరుగైన ఫలితాలు కనిపిస్తున్నాయి. కారణమేమిటంటే ప్రజల కొనుగోలు శక్తి పడిపోకుండా, వస్తువులకు డిమాండ్ పడిపోకుండా కాపాడేలా మన ప్రభుత్వం పేద ప్రజలకు చేయూత, అమ్మ ఒడి, ఆసరా, సామాజిక పింఛన్లు, రైతు భరోసా వంటివి నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి జమచేసింది. సరైన సమయంలో పేద వర్గాలను ఆదుకోవడంతో మెరుగైన ఫలితాలు వచ్చాయి, జీడీపీ పెరిగింది. Capital investment, capital expenditure ను పెంచడం, నాడు–నేడు, హౌసింగ్ వంటి పనుల వలన combination of all these aspects, ప్రపంచం అంతటా నెగెటివ్ గ్రోత్ రేట్ వస్తే మన రాష్ట్రం మాత్రం పాజిటివ్ గ్రోత్ రేట్ నమోదు చేసుకుంది.

ప్రజల కనీస అవసరాలకు చేసే ఖర్చుకు తోడుగా మనం నిలబడగలిగాం కాబట్టి bottom most end of the pyramid ను మనం కాపాడగలిగాం కాబట్టే ఈ పాజిటివ్ గ్రోత్‌రేట్ పెరిగింది. రాష్ట్ర అప్పుల గురించి చూస్తే ప్రభుత్వం ఇంతకు మునుపెన్నడూ లేని విధంగా అప్పులు చేస్తోందనీ, అప్పుల్లో కూరుకుపోతుందంటూ విపక్షాలు, చంద్రబాబు నాయుడు, పసుపు మీడియా ఈ మధ్య కాలంలో ప్రతి రోజూ మాట్లాడుతున్నారు. ఇందులో ఎంత నిజం ఉందన్న విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి సంబంధించిన గణాంకాలతో కూడిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చూసి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందులో ముందుగా ఏ ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో రుణాలు ఏ విధంగా పెరిగాయన్నది కూడా గమనించాలి. 2014 రాష్ట్ర విభజన నాటికి మనకున్న అప్పు రూ.1,20,556 కోట్లు. 2019 మే లో గమనించినట్లైతే గత ప్రభుత్వం దిగిపోయే నాటికి ప్రభుత్వానికి ఉన్న అప్పు

రూ.2,69,462 కోట్లు గా కనిపిస్తోంది. ఇవన్నీ కాగ్ నివేదిక ప్రకారం ఉన్నవి. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర రుణం 123.52 శాతం పెరిగినట్లు కనిపిస్తోంది. అదే compounded annual growth rate ఐదు సంవత్సరాలలో మన రాష్ట్ర రుణం పెరుగుదల సాలీనా 17.45 శాతం కనిపిస్తోంది.

2019 మే నెలలో మన ప్రభుత్వం పదవీ బాధ్యతలు చేపట్టిన తరవాత పరిస్థితి ఏమిటని ఒకసారి గమనిస్తే గత ప్రభుత్వం చేసిన అప్పులు రూ.2,69,462 కోట్లు అయితే, ఈ సంవత్సరం మార్చి నాటికి గత మూడు సంవత్సరాల కాలంగా ఈ ప్రభుత్వ రుణం రూ.3,82,165కోట్లకు చేరుకుంది. అంటే దాని అర్థమేమంటే, ఈ మూడు సంవత్సరాల కాలంలో పెరిగిన రుణం 41.83 శాతం.

ఈ మూడు సంవత్సరాల కాలంలో సాలీనా పెరిగిన compounded growth rate చూస్తే పెరిగిన రాష్ట్ర అప్పులు 12.73 శాతం. ఇంతగా ఆక్రందనలు చేసే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 ఈ విషయాన్ని కూడా తెలుసుకోవాలి.

చంద్రబాబు నాయుడు గారి హయాంలో చేసిన అప్పుల పెరుగుదల ఎంత? మన హయాంలో చేసిన అప్పుల పెరుగుదల గురించి వారు ఎందుకు చూపించరూ, రాయరు అని కూడా అందరూ ఆలోచన చేయాలి. అంటే గత పాలనలో ఏకంగా 17.45 శాతం compounded growth rate పెరుగుదల కనిపిస్తున్నా మన హయాంలో అప్పులు కేవలం 12.73 శాతం మాత్రమే పెరుగుదల కనిపిస్తున్నా మనమేదో తప్పు చేస్తున్నాము, చంద్రబాబు నాయుడు గారి కాలంలో బాగా జరిగిందంటూ అని చెడు ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమో రాష్ట్ర ప్రజలంతా ఆలోచన చేయమని కోరుతున్నాను.

ప్రభుత్వ గ్యారంటీతో చేసిన రుణాలు కూడా ఒకసారి కలుపుకుంటే గత ప్రభుత్వం లోనే ఎక్కువ. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ గ్యారంటీలతో వారు చేసిన రుణాలు ఎంత అనే విషయాన్ని ఒకసారి గమనించినట్లైతే 2014లో రాష్ట్ర విభజన నాటికి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ గ్యారంటీతో చేసిన రుణాలు రూ.14,028కోట్లు, అంటే అప్పటి వరకు ఉన్న రుణాలు. చంద్రబాబునాయుడు గారు దిగిపోయే నాటికి ప్రభుత్వ గ్యారంటీతో చేసిన రుణాలు ఎగబాకి రూ.59,257కోట్లకు చేరాయి. దీనితో గత ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న మొత్తం రుణాలు ఇంతకు ముందు చూపించిన రూ.2,69,462 కోట్లు ప్లస్ రూ.59,257 కోట్లు కలుపుకుంటే రూ.3,28,719కోట్లు కనిపిస్తోంది. అంటే ఐదు సంవత్సరాలలో పెరిగిన రుణాలు ఏకంగా 144 శాతంగా కనిపిస్తున్నాయి. compounded growth rate చూస్తే రాష్ట్ర రుణాల పెరుగుదల సాలీనా 19.55 శాతం పెరిగినట్లు కనిపిస్తుంది. 2019 మే నెలలో మన

ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటికి ప్రభుత్వ గ్యారంటీతో చేసిన రుణాలు రూ.59,257 కోట్ల రూపాయలు ఉంటే ఈ సంవత్సరం మార్చి నాటికి ప్రభుత్వ గ్యారంటీతో చేసిన రుణాల పెరుగుదల రూ.1,17,730 కోట్లకు చేరింది. అంటే ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రుణాలన్నీ చూస్తే రూ.4,99,895 కోట్లకు చేరినట్లు కనిపిస్తోంది.

మ.2.40

(పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కొనసాగింపు)

ఇందులో, ఇంతకుముందు నేను చెప్పినట్లుగా గత ప్రభుత్వం దిగిపోయే నాటికి మనకున్న అప్పు రూ.3,28,719కోట్లతో కలుపుకొని ఈ రూ.4,99,895కోట్లు. ఇందులో ప్రభుత్వ గ్యారంటీతో ఇచ్చిన అప్పులు కూడా కలిపి ఉన్నాయి. అంటే, ఈ మూడు సంవత్సరాల్లో పెరిగిన రాష్ట్ర రుణం 52.07శాతం. (Compounded Annual Growth Rate)సాలీనా పెరిగిన రుణం ఎంత అని చూస్తే 15.46శాతం.

గత ప్రభుత్వ హయాంలో 144శాతం పెరిగితే, మన ప్రభుత్వ హయాంలో 52శాతం పెరుగుదల ఉంది. గత ప్రభుత్వ హయాంలో సాలీనా పెరుగుదల 19.55శాతం ఉంటే, మన ప్రభుత్వ హయాంలో సాలీనా పెరుగుదల 15.46శాతం మాత్రమే అని కాగ్ నివేదికల ఆధారంగా స్పష్టంగా కనిపిస్తూ ఉంటే, ఇవేమీ పట్టవు అన్నట్టుగా చంద్రబాబునాయుడిగారి హయాంలో బాగా జరిగింది, మన హయాంలో బాగా జరగడం లేదని ఇంత దారుణంగా చెప్పడం, పేపర్లలో రాయడం ఎంతమటుకు ధర్మం అని ఒకసారి ప్రజలంతా ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, మరికొన్ని ముఖ్యమైన ఇండికేటర్లను కూడా చూద్దాము. ఇదే సమయంలో స్థూల దేశీయ ఉత్పత్తితో పోలిస్తే, కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులు కూడా ఎలా ఉన్నాయో చూద్దాము. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి ఏమిటనేది కూడా ఒకసారి గమనించినట్లయితే, స్థూల దేశీయ ఉత్పత్తితో పోలిస్తే, కేంద్రం చేసిన అప్పులు కూడా మీరు గమనించినట్లయితే కొవిడ్ సమయంలో దాని ఇంపాక్ట్ ఏ రకంగా పడిందనేది కూడా స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులను పోల్చి చూస్తే, 2014-15సంవత్సరంలో జీడీపి రూ.124లక్షల కోట్లు అయితే, ఆ సంవత్సరం కేంద్రానికి ఉన్న మొత్తం అప్పులు రూ.62,42,220కోట్లుగా కనిపిస్తోంది. ఈ చూపించే అప్పుల్లో, కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చి, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులను పరిగణలోకి తీసుకోకుండా చెప్పుతోన్న అంకెలు ఇవి. 2014-15లో Debt to GDP 50.07 per cent ఉంటే, అదే కొవిడ్ ఇయర్ 2020-21కు వచ్చేసరికి జీడీపి ఏకంగా రూ.198లక్షల కోట్లు అయితే, ఆ సంవత్సరం కేంద్రం చేసిన అప్పులు రూ.120లక్షల

కోట్లకు చేరుకున్న పరిస్థితులు. అంటే, Debt to GDP ఏకంగా 61శాతానికి పెరిగినట్లుగా స్పష్టంగా లెక్కలు కనిపిస్తున్నాయి. దేశానికే ఈ రకంగా తల్లడిల్లిపోయే పరిస్థితి వచ్చింది. ఏకంగా 11శాతం Debt to GDP పెరిగిందనే దానికి కూడా నిదర్శనాలు. 2021-22 సంవత్సరం తరవాత ఎకానమీ పెరుగుదలతో 57.42శాతం మళ్లీ తగ్గడం కూడా కనిపిస్తోంది.

ఇవన్నీ కూడా Ministry of Statistics and Programme Implementation (MoSPI) నివేదికలో స్పష్టంగా ఉన్న డేటానే. ఇప్పుడు కేంద్రం అప్పులు, రాష్ట్రం అప్పులు ఎలా పెరుగుతున్నాయో ఒక్కసారి గమనించినట్లయితే, రాష్ట్ర విభజనకు ముందు నుంచీ కూడా కేంద్రంతో పోలిస్తే, రాష్ట్ర రుణాల పెరుగుదల తక్కువగానే ఉంది. రాష్ట్ర విభజనకు ముందు అంటే, 2014వ సంవత్సరం మే నెల 31 తేదీ నాటికి కేంద్రానికి ఉన్న రుణాలు రూ.59,09,965కోట్లు అయితే, 2019వ సంవత్సరం, మే నెల 31వ తేదీ నాటికి ఆ రుణం రూ.94,49,372కోట్లకు చేరినట్లుగా కనిపిస్తోంది. అంటే, ఆ ఐదు సంవత్సరాల్లో కేంద్రం అప్పులు 59.88శాతం పెరిగింది. ఆ ఐదు సంవత్సరాల్లో సాలీనా అప్పు పెరుగుదల 9.84శాతంగా కనిపిస్తోంది.

మన బుద్ధిమంతుడు చంద్రబాబునాయుడుగారి పరిపాలనలో ఏమి జరిగిందో కూడా ఒకసారి గమనిద్దాం. ఈనాడు వాళ్లు చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. వాళ్ల పరిపాలనలో కూడా ఏమి జరిగిందో ఒకసారి చూద్దాము. కేంద్రంలో ఆ రకంగా పెరుగుదల ఉంటే, రాష్ట్రం విడిపోయే నాటికి మన రాష్ట్ర పరిస్థితి చూస్తే, రాష్ట్ర రుణం రూ.1,20,000కోట్లు ఉంటే, గత ఐదు సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడుగారు అధికారం నుంచి దిగిపోయే నాటికి, 2019వ సంవత్సరం, మే నెల 31వ తేదీ నాటికి రాష్ట్ర రుణం మొత్తం రూ.2,69,462కోట్లకు పెరిగినట్లుగా కనిపిస్తోంది. అంటే, ఆ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అప్పులు 123.52శాతం పెరిగినట్లుగా కనిపిస్తోంది. ఆ ఐదు సంవత్సరాలు సాలీనా పెరుగుదల రేటు ప్రకారం చూస్తే రాష్ట్ర రుణం 17.45శాతం పెరిగినట్లుగా కనిపిస్తోంది. అంటే, ఒకవైపున కేంద్రంలో 59శాతం పెరుగుదల ఉంటే, అప్పుడు మన పెద్దమనిషి చంద్రబాబునాయుడిగారి హయాంలో 123శాతం పెరిగింది. సాలీనా అప్పుల పెరుగుదల కేంద్రంలో 9.84శాతం ఉంటే, మన బుద్ధిమంతుడి హయాంలో అది 17.45శాతం పెరిగినట్లుగా కనిపిస్తోంది. అంటే, కేంద్రం కంటే ఎంత ఎక్కువగా పెరిగిందో ఒక్కసారి గమనించమని కోరుతున్నాను.

ఆ తరవాత, మన పరిపాలనను కూడా ఒకసారి గమనిద్దాము. ఈ మూడు సంవత్సరాల మన పరిపాలనలో 2019వ సంవత్సరం, మే నెల 31వ తేదీ నాటికి కేంద్రానికి ఉన్న అప్పులు

రూ.94,49,372కోట్లు అయితే, ఈ మూడు సంవత్సరాల్లో 2022వ సంవత్సరం, మార్చి నెల 31వ తేదీ నాటికి కేంద్రం రుణాలు ఏకంగా రూ.135లక్షల కోట్లకు పెరిగినట్లు చూస్తున్నాము. అంటే, ఈ మూడు సంవత్సరాల్లో కేంద్రం అప్పులు 43.8శాతం పెరిగాయన్నది స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్రం చేసిన అప్పులు సాలీనా పెరుగుదల ఎంత అని చూస్తే 13.68శాతంగా కనిపిస్తోంది. మరి అదే సమయంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5 వీళ్లంతా కలిసికట్టుగా మనమీద దుష్ప్రచారం చేస్తున్నారు.

మన ప్రభుత్వంలో ఏమి జరిగిందనేది కూడా ఒకసారి గమనిద్దాము. అదే సమయంలో 2019వ సంవత్సరం, మే నెల 31వ తేదీ నాటికి అంటే మనం అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రూ.2,69,462కోట్లు. అదే ఈ మూడు సంవత్సరాల్లో, అంటే ఈ సంవత్సరం మార్చి నెల 31వ తేదీ నాటికి రాష్ట్రానికి ఉన్న రుణం రూ.3,82,165కోట్లకు పెరిగింది. అంటే, ఈ మూడు సంవత్సరాల్లో రాష్ట్ర అప్పుల్లో 41.83శాతం పెరుగుదల కనిపిస్తే, సాలీనా పెరుగుదల రేటు ప్రకారం చూస్తే రాష్ట్ర రుణం 12.73శాతంగా ఉందని గమనించమని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం అప్పుల పెరుగుదలతో చూస్తే రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం కన్నా తగ్గింది అని మన లెక్కలు చూపిస్తూ ఉంటే,

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

చంద్రబాబునాయుడుగారి ఐదు సంవత్సరాల్లో అప్పటి కేంద్ర ప్రభుత్వం లెక్కలతో ఒకసారి పోల్చినట్లయితే, కేంద్ర ప్రభుత్వం కన్నా రాష్ట్ర ప్రభుత్వం అప్పులు ఏ రకంగా ఎక్కువ చేసిందన్నది స్పష్టంగా కనిపిస్తోంది.

అధ్యక్షా, ఇవన్నీ రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎవరు మెరుగైన పరిస్థితిలో నడుపుతున్నారు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పి దోచుకో, పంచుకో, తినుకో అని రాష్ట్రాన్ని దోచేసిన పరిస్థితి ఎవరి హయాంలో జరిగిందన్నది ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉంది.

మ.2.50

అధ్యక్షా, మరో విషయం కూడా మనం గుర్తుచేసుకోవల్సిన అవసరం ఉంది. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ఆర్థికంగా ప్రభావితం చేసిన కరోనా మహమ్మారి వంటి సమస్యలేవీ అప్పుడు లేవు. దురదృష్టవశాత్తు, మనం అధికారంలోకి వచ్చిన తరవాతే కరోనా వంటి ప్రత్యేక పరిస్థితి మనం చూశాము. అయినప్పటికీ కూడా ఈ మూడేళ్ళల్లో మన ప్రభుత్వం తీసుకున్న రుణాల కంటే కూడా

బాబు ప్రభుత్వం చాలా ఎక్కువ అప్పులు చేసింది. ఇవన్నీ ప్రస్ఫుటంగా కనిపిస్తున్నా కూడా, ఎల్లో మీడియా, చంద్రబాబు ఒక పద్ధతి ప్రకారం పనికట్టుకుని దుష్ప్రచారం చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. చేసిన అప్పులు తిరిగి చెల్లించే విషయంలో మన పరిస్థితి ఏమిటో కూడా ఒకసారి చూద్దాం. "రాష్ట్రం చేస్తున్న భారీ అప్పుల వల్ల రుణాలు తిరిగి చెల్లించడం చాలా కష్టమైపోతుంది, ఇది ప్రభుత్వం మీద మోయలేని భారం వేస్తుంది" అని చంద్రబాబునాయుడు, అనుకూల మీడియా పదే, పదే ఇవన్నీ వక్రీకరించి వ్రాస్తున్నాయి. "పన్నుల ఆదాయంలో అధిక భాగం రుణాల చెల్లింపులకే సరిపోతుంది" అంటూ అంతా ఒకటై ప్రభుత్వం మీద రోజూ ఇటువంటి వార్తలే వ్రాస్తున్నాయి. అసలు ప్రభుత్వ ఆదాయమంటే, State Shown Revenueలో అప్పులకు సంబంధించిన చెల్లింపులు ఎంత అని ఒకసారి గమనించినట్లైతే, 2018-19లో అంటే చంద్రబాబునాయుడు గారి హయాంలో గత ప్రభుత్వం రుణాల చెల్లింపుల కోసం వడ్డీల క్రింద రూ. 15 వేల 342 కోట్లు, అసలు క్రింద 13 వేల 545 కోట్ల రూపాయలు చెల్లించినట్లుగా లెక్కలు కనిపిస్తున్నాయి. అంటే ఆ ఏడాదికి గత ప్రభుత్వం 28 వేల 888 కోట్ల రూపాయలు రుణాల క్రింద చెల్లించింది. అదే మన ప్రభుత్వం వచ్చేసరికి 2021-22లో వడ్డీల క్రింద 21 వేల కోట్ల రూపాయలు, అసలు క్రింద 14 వేల 500 కోట్ల రూపాయలు, అంతా కలిపితే 36 వేల కోట్లు మనం రుణాల క్రింద చెల్లించినట్లు కనిపిస్తోంది. ఇక రాష్ట్రం సొంత ఆదాయం ఎలా ఉంది అని చూసినట్లైతే, 2018-19లో 62 వేల 426 కోట్ల రూపాయలైతే, అందులో 28 వేల 886 కోట్ల రూపాయలు వీళ్ళ అప్పులు చెల్లించడం కోసం చేసిన ఖర్చులు తీసేస్తే, రాష్ట్ర సొంత ఆదాయంలో 46.3% వాళ్ళ అప్పుల కోసం ఖర్చు పెట్టాల్సి వచ్చింది. మన హయాంలో రాష్ట్ర సొంత ఆదాయం చూస్తే 2021-22లో 75 వేల 696 కోట్ల రూపాయలైతే అందులో అదే శాతం అంటే అప్పుడు 46.3%, ఇప్పుడు 47.6% శాతం మాత్రమే రాష్ట్ర సొంత ఆదాయం నుంచి అప్పుల కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక్కడ గమనించాల్సిన అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఇదే కొవిడ్ సమయంలో మనకు రావల్సిన ఆదాయం, అందరికీ గుర్తు ఉండే ఉంటుంది. 2020-21, 2021-22 ఏప్రిల్, మే లో పూర్తిగా లాక్‌డౌన్ అయిపోయి, ఆదాయం పూర్తిగా రాష్ట్రానికి గండి పడిన పరిస్థితి. ఒకవేళ ఆ రెండు నెలల ఆదాయం కూడా కలుపుకుంటే, మనది 47.6% కాదు కదా 45 శాతానికే తగ్గిపోయే పరిస్థితి కూడా కనిపించి ఉండేది. కొవిడ్ లాంటి అనుకోని సంఘటనలు ఏర్పడినా కూడా ఇవీ పరిస్థితులు. దేవుడి దయతో ఇవాళ ఎకానమీ చాలా బాగుంది, గ్రోత్ రేట్ పరుగులు తీస్తోంది. ఈ గ్రోత్ రేట్ ఆధారంగా State Shown Revenueలో బాగా పెరుగుదల నమోదు అవుతోంది. ఇవన్నీ కూడా రాష్ట్రానికి మంచి చేసే పరిణామాలు అవుతాయి. ఈ ఐదేళ్ళు ముగిసే సరికి, గత ప్రభుత్వం చూపించిన దాని కన్నా, మన ప్రభుత్వం ఇంకా మెరుగైన పనితీరును చూపిస్తుందని కచ్చితంగా తెలియచేస్తున్నాను.

(అధికారపార్టీ శాసనసభ్యుల కరతాళ ధ్వనులు)

అధ్యక్షా, మరో ముఖ్య విషయం. ఈ చంద్రబాబునాయుడు, ఈ ఎల్లో మీడియా వాళ్ళంతా విమర్శిస్తూ ఉంటారు. కాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ అంటే మూలధన వ్యయం మన హయాంలో సరిగ్గా జరగడం లేదు, అస్సలు జరగడమే లేదు అని. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తులు, సంపద సృష్టికోసం కాకుండా, ఎంతసేపు ప్రజాకర్షణ పథకాలు, కార్యక్రమాల కోసమే నిధులు వెచ్చిస్తోందనే ప్రచారం కూడా రోజూ ఈ ఎల్లో మీడియాలో కనిపిస్తూ ఉంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 ఇవన్నీ డిబేట్లు పెట్టి మరీ ప్రచారం చేస్తున్నారు. నిజానికి ఇది పూర్తిగా అవాస్తవం. గత ప్రభుత్వ కాలంలో కంటే కూడా, మన హయాంలో ఈ ప్రభుత్వం, ఈ మూడేళ్ళ కాలంలో చాలా ఎక్కువ మొత్తాన్ని మూలధన వ్యయం క్రింద ఖర్చు చేయడం జరిగింది. ఒకసారి గమనించినట్లైతే, మన ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయరంగంలో పెట్టే కాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌పై అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, మనందరి ప్రభుత్వం వీటి కోసం ఖర్చు చేస్తూ ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మన ప్రభుత్వం అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. స్కూల్స్‌ను పూర్తిగా, సమగ్రంగా మార్చేసే కార్యక్రమం చేస్తోంది. అదే విధంగా, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వైద్య రంగంలో కూడా విపరీతమైన మార్పులు తీసుకొస్తున్నాము. ఇవన్నీ కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రజల మంచి కోసం ఇవన్నీ ఖర్చు చేస్తున్నాము. ఈ మూలధన వ్యయం గురించి ఒకసారి గమనించినట్లేతే, గత ప్రభుత్వం ఎంత ఖర్చుచేసింది, మన ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది అని లెక్కలు చూస్తే, గత ప్రభుత్వం 2014-15లో రూ.7,265కోట్లు, 2015-16లో రూ.15,042కోట్లు, 2016-17లో రూ.15,707కోట్లు, 2017-18లో రూ.16,280కోట్లు, 2018-19లో రూ.21,845కోట్లు ఖర్చు చేసింది. ఐదు ఏళ్ళలో వాళ్ళు ఖర్చు చేసింది రూ.76,135కోట్లు. గత ప్రభుత్వ హయాంలో సాలీనా ఎంత ఖర్చు చేశారని చూస్తే, రూ.15,228 కోట్లుగా తేలుతోంది. అధ్యక్షా. ఇక మనందరి ప్రభుత్వం వచ్చాక, మూలధన వ్యయం క్రింద చేసిన ఖర్చు 2019-20లో రూ.17,601 కోట్లు, 2020-21లో రూ.20,690కోట్లు, 2021-22లో రూ.16,795కోట్ల చొప్పున, ఈ మూడు సంవత్సరాలలో రూ.55,086కోట్లు ఖర్చు చేశాము. అంటే సాలీనా రూ.18,362 కోట్లు ఖర్చు చేసినట్లుగా క్లియర్‌కట్‌గా లెక్కలు కనిపిస్తున్నాయి. మరి మనం మూలధన వ్యయం తక్కువ చేస్తున్నామని, ఇంకోటి, ఇంకోటి అని వాళ్ళు ఏరకంగా బండలు వేస్తున్నారు, ఏ రకంగా బురద జల్లుతున్నారు, ఇది ధర్మమేనా అని రాష్ట్ర ప్రజలందరూ ఆలోచన చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రజలందరికీ తెలియాల్సిన ఇంకొక సబ్జక్ట్ కూడా ఉంది. అదేమిటంటే, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా ఎంత అనేది కూడా ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే కేంద్రం రకరకాల పన్నులు వసూలు చేస్తుంది, అందులో రాష్ట్రాలకు కొంత కేటాయింపులు చేయాలి.

మ.3.00

కేంద్రం వసూళ్లలో రాష్ట్రాలకు వచ్చే వాటా, అందులో మన రాష్ట్రానికి వచ్చే వాటా గత మూడు సంవత్సరాలుగా చూస్తే, తగ్గుతూ వస్తోంది. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేంద్రం వసూలు చేసే పన్నులలో 2015-2020 వరకు సెస్, సర్‌చార్జ్ మినహాయించి 42శాతం మొత్తాన్ని రాష్ట్రానికి ఇవ్వవలసి ఉంది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఆ పన్నులలో అంటే 2025 వరకు 41 శాతం వాటా రాష్ట్రాలకు కేంద్రం ఇవ్వాల్సి ఉంది. కానీ కేంద్రం ఏనాడూ పన్ను మొత్తంలో రాష్ట్రాలకు తమ వాటా ఆదాయాన్ని పంచలేదు. ఇంకా చెప్పాలంటే 2019 నుంచి మన రాష్ట్రానికి ఆ ఆదాయం తగ్గింది. ఒకసారి గమనిస్తే 2015-2016 సంవత్సరంలో కేంద్రానికి పన్నుల రూపేణా వచ్చిన ఆదాయం రూ.14,49,958కోట్లు కాగా రాష్ట్రాలకు ఇచ్చింది కేవలం రూ.5,06,193కోట్లు. అంటే 42శాతం ఇవ్వాల్సిన చోట 34.91శాతం మాత్రమే రాష్ట్రాలకు ఇచ్చింది. ఆ రకంగా ఆ ఐదు సంవత్సరాల కాలంలో సగటున 34-35శాతం కనిపిస్తోంది. కనీసం ఆ 35శాతం అయినా ఇస్తున్నారు. అందులో మన రాష్ట్రానికి 4.30శాతం తగ్గి వస్తోంది. మూడు సంవత్సరాలకు వచ్చేసరికి సగటున ఆ 35శాతం కూడా మనకు రావడం లేదు. మొదటి సంవత్సరం 2015-16లో 34.91శాతం, 2016-17లో 35.57శాతం, 2017-18లో 35.13శాతం , 2018-19లో 36.63శాతం వచ్చింది. మన ఖర్మ మన ప్రభుత్వం వచ్చిన తరువాత అది కూడా తగ్గి 2019-20లో 32.41శాతం, 2020-21లో 29.35శాతం, 2021-22లో 32.56శాతం అంటే కేంద్రం ఇవ్వాల్సిన డబ్బులను కూడా తగ్గించి రాష్ట్రాలకు ఇస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనివల్ల రాష్ట్రాలకు రావల్సిన ఆదాయ శాతం కూడా తగ్గుతూ వస్తోంది. అయినప్పటికీ దేవుడి దయతో గవర్నెన్స్‌లో తీసుకొచ్చిన మార్పుల వల్ల, డిబిటి పద్ధతి, ట్రాన్స్‌పరెంట్‌గా డెలివరీ మెకానిజం క్రియేట్ చెయ్యడం, లంచాలకు ఏ మాత్రం తావు లేకుండా డెలివరీ సిస్టం ఇంప్రూవ్ చేయడం, మెరుగైన పరిపాలన తీసుకురావడం వల్ల మెరుగైన ఫైనాన్షియల్ డిసిప్లేన్ తీసుకురాగలిగాం అని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులందరూ బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే, కాస్తో-కూస్తో ఇది బోరింగ్ సబ్జెక్ట్. వాస్తవంగా చెప్పాలంటే ఈ సబ్జెక్ట్ చెప్పడానికి నాకు ఎటువంటి ఉత్సాహం లేదు. ఈ సబ్జెక్ట్ చెప్పేటప్పుడు ఒక టీచర్ చెప్పినట్టుగా చెప్పాల్సిన పరిస్థితి. గణాంకాలన్నీ ఉన్నాయి కాబట్టి చాలా జాగ్రత్తగా వింటే తప్ప, దీనిమీద ఆసక్తి ఉంటే తప్ప ఎవరికి అర్థం కాదు. సరిగ్గా ఆసక్తి లేని సబ్జెక్ట్. నాకే చెప్పడానికి ఇబ్బందికరంగా ఉన్న సబ్జెక్ట్. ఇటువంటి సబ్జెక్ట్ అయినా కూడా ప్రజలకు తెలియాలి. ఎందుకంటే ఒక విష ప్రచారం

చేస్తున్నారు. వాళ్లకు సంబంధించిన మనిషి ముఖ్యమంత్రి స్థానంలో లేడు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రభుత్వం బాగా చెయ్యడం లేదనే బురద చల్లాలి అనే ఒక మైండ్ సెట్‌తో కావాలనే దురుద్దేశంతో చేస్తున్నారు. ఈ లెక్కలన్నింటినీ మీరు, సభలోని సభ్యులు, రాష్ట్ర ప్రజలందరూ చూశారు. వీరందరినీ ఒకటే ఆలోచన చెయ్యమని అడుగుతున్నాను. అప్పట్లో చేసిన అప్పుల కన్నా మన హయాంలో తక్కువ అప్పులు చేశామని క్లియర్‌గా లెక్కలే కనిపిస్తున్నాయి. చంద్రబాబునాయుడు గారు వెళ్లేటప్పుడు 2018-19లో ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉంటూ ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.2,28,000కోట్లు. ఈ రోజు మూడు సంవత్సరాల తరువాత మనం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇంచుమించు రూ.2,50,000కోట్లు. అదే బడ్జెట్. చంద్రబాబునాయుడి గారి కన్నా మనం తక్కువ అప్పులు చేశాం అని లెక్కలు క్లియర్‌గా కనిపిస్తున్నాయి. చంద్రబాబునాయుడి గారి హయాంలో అమ్మ ఒడి , చేయూత, ఆసరా వంటి పథకాలు ఎందుకు లేవు? కేవలం అప్పుడు పింఛను ఏదో ముష్టి వేసినట్టుగా రూ.1000లు. ఈ రోజు రూ.2500ల పింఛను. గతంలో రైతుభరోసా ఎందుకు లేదు? నేను ఇలా చెప్పుకుంటూ పోతే సుమారుగా అన్ని స్కీమ్‌లు చదవగలుగుతాను.

ఇవన్నీ కాక కేపిటల్ ఎక్స్‌పెండీచర్ గురించి ఇంతకుముందు చెప్పాను. కేపిటల్ ఎక్స్‌పెండీచర్‌లో కూడా వాళ్ల కన్నా మన ప్రభుత్వమే ఎక్కువ చేసింది. ఇవన్నీ అప్పుడు ఎందుకు జరగలేదు? మన ప్రభుత్వ హయాంలోనే ఎందుకు జరుగుతున్నాయి. వీటన్నింటిపై రాష్ట్ర ప్రజలు ఆలోచన చెయ్యాల్సిన అవసరం ఉంది. అందుకు కారణం ఒకటే. అప్పట్లో దోచుకో, పంచుకో, తినుకో. చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5, దత్తపుత్రుడు ఎవరెవరికి ఎంతెంత వాటాలు రావాలో అంతంత వాటాలు. ఎవడు రాయడు, చూపడు, మాట్లాడడు. అప్పుడప్పుడు చంద్రబాబునాయుడు గారి గురించి 'మా బాబు మంచివాడు' అని రాతలు రాస్తారు. ప్రతి రోజూ ఇదే. ఈ రోజు ఎందుకు మన ప్రభుత్వ హయాంలో జరుగుతున్నాయి? ఈ రోజు బటన్ నొక్కుతున్నాం. నేరుగా అక్క-చెల్లెమ్మల ఖాతాలలోకి వెళ్తున్నాయి. మధ్యలో ఎవ్వరూ లేరు. లంచాలు, వివక్ష లేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): జన్మభూమి కమిటీలు అసలే లేవు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY) : అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరూ ఆలోచన చెయ్యాలి. ఈ రోజు గవర్నెన్స్ బెటర్‌గా, ట్రాన్స్‌పరెంట్‌గా ఉంది. గవర్నెన్స్‌లో విశ్వసనీయత ఉంది. ఇవి ఆ రోజు లేవు. ఈ రోజు ఉన్నాయి కాబట్టి ఇవన్నీ జరుగుతున్నాయని రాష్ట్ర ప్రజలందరికీ ఈ సభ ద్వారా విన్నవిస్తున్నాను. తప్పుడు మాటలు, అబద్ధాలు ప్రచారం చేసే ప్రతిపక్షాన్ని

నమ్మవద్దని, ప్రభుత్వం చేసే మంచిని చూడాలని సవినయంగా వేడుకుంటూ ఇక ఇండస్ట్రీస్‌కు సంబంధించి Monday, I will continue.

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00AM on Monday.

(The House then adjourned at 3.08PM to meet again at 9.00AM on Monday, the 19th September, 2022)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”